తమిళనాడులో ఘోర ప్రమాదం

- బస్సు, ట్రాక్టర్ ఢీకొని ఐదుగురు మృతి
- మరో ఏడుగురికి తీవ్ర గాయాలు
- కృష్ణగిరి సమీపంలో ఘటన

లోపలి పేజీలో..

PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 203 | విజయవాడ, శుక్రవారం 24 ఫిబ్రవరి 2023 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 24 February 2023 | Rs

సిటీ◆



హర్మన్, రోడ్రిగ్స్ పోరాటం వృథా

- సెమీస్‌లో ఐదు పరుగుల తేడాతో టీమిండియా ఓటమి
- ఫైనల్‌కు ఆస్ట్రేలియా

లోపలి పేజీలో..

పిఎస్‌పిలతో జలగండం?



ఎర్రవరం వద్ద పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు ప్రతిపాదించిన స్థలం (ఫైల్)

- తగ్గనున్న తాండవ ఆయకట్టు
- రైవాడ జలాశయంపైనా ప్రతికూల ప్రభావం
- అదానీ, షిరిడీసాయి ప్రాజెక్టులపై నీటిపారుదల శాఖ నివేదిక

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలోని పాడేరు ఏజెన్సీలో ఏర్పాటు చేయతలపెట్టిన పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్రాజెక్టు (పిఎస్‌పి)లు స్థానిక నీటివనరులపై తీవ్ర ప్రభావం చూపుతాయని నీటిపారుదల శాఖ పేర్కొన్నట్లు తెలిసింది. ఈ మేరకు రూపొందించిన సమగ్ర నివేదికను ఆ శాఖ అధికారులు ప్రభుత్వానికి అందచేసినట్లు సమాచారం. అదానీతో పాటు, షిరిడిసాయి సంస్థలు స్థానికంగా పిఎస్‌పిలను ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టులకు సంబంధించి భూ కేటాయింపు ప్రతిపాదనలు కూడా దాదాపు సిద్ధమయ్యాయి. పాడేరు ఏజెన్సీలో ఐదో షెడ్యూల్ పరిధిలో ఉన్న చింతపల్లి మండలం ఎర్రవరం వద్ద పంప్డ్ స్టోరేజ్ హైడల్ పవర్ ప్రాజెక్టును శ్రీ షిరిడీసాయి ఎలక్ట్రికల్స్ లిమిటెడ్‌కు, అనంతగిరి మండలం పెదకోట, రైవాడ జలాశయం పైభాగంలో అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ (ఇజిఇఎల్)కు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. తమ జీవనోపాధిని ఈ ప్రాజెక్టులు దెబ్బతీస్తాయని స్థానిక గిరిజనులు ఇప్పటికే ఆందోళన చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నీటిపారుదల శాఖ అధికారులు రూపొందించిన నివేదిక కీలకంగా మారింది. ఎర్రవరం వద్ద పిఎస్‌పి ఏర్పాటుచేస్తే ఆ ప్రాంతం నుంచి తాండవ జలాశయంలోకి రావాల్సిన నీటివనరులు గణనీయంగా తగ్గుతాయని నివేదికలో పేర్కొన్నట్లు తెలిసింది. దీని ప్రభావం ఆయకట్టుపై పడుతుందని, భవిష్యత్తులో సాగు విస్తీర్ణం తగ్గే అవకాశం ఉందని వివరించినట్లు తెలిసింది. దీనికి సంబంధించి ప్రస్తుతం ఎన్ని ఎకరాలు ఈ జలాశయం కింద సాగవుతున్నాయి, ప్రాజెక్టు నిర్మాణం జరిగితే ఎంతకు పరిమితం కానుంది తదితర వివరాలను కూడా నివేదికలో ప్రస్తావించినట్లు తెలిసింది. అనంతగిరి మండలం పెదకోట వద్ద ప్రతిపాదించిన అదానీ ఆయకట్టు వల్ల రైవాడ జలాశయ పరిధిలో కూడా ఇదే పరిస్థితులు ఏర్పడుతాయని పేర్కొన్నట్లు తెలిసింది.

జలాశయానికి నీటిని చేర్చే వనరులు దెబ్బతింటాయని, ఫలితంగా భవిష్యత్తులో పూర్తిస్థాయిలో నీరు చేరే పరిస్థితి ఉండదని వివరించినట్లు తెలిసింది. ఫలితంగా సాగు, తాగునీటికి ఇబ్బందులు ఏర్పడుతాయని నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం.

అధికారులపై ఒత్తిళ్లు...?

నివేదికలో పేర్కొన్న అంశాలు ప్రాజెక్టులకు వ్యతిరేకంగా ఉండటంతో వాటిని మార్చి కొత్త నివేదికను రూపొందించి ఇవ్వాలని నీటిపారుదల శాఖ అధికారులపై ఒత్తిడి వస్తున్నట్లు తెలిసింది. జలగండం తప్పదంటూ రూపొందించిన నివేదికను అధికారులు సుమారు నెలరోజుల కిందటే ప్రభుత్వానికి పంపినట్లు సమాచారం. నివేదికలోని కీలక అంశాలు వ్యతిరేకంగా ఉండటంతో వాటిని మార్చి తీరాలని ఆదేశిస్తున్నట్లు తెలిసింది. ఈ విషయమై నీటిపారుదల శాఖ అధికారుల్లో కొద్దిరోజులుగా మల్లగుల్లాలు సాగుతున్నాయి. ఈ సమయంలోనే అదానీ అక్రమాలు వెలుగులోకి రావడం, దేశ వ్యాప్తంగా కలకలం రేగడంతో ఒత్తిడి కొంత మేరకు తగ్గిందని చెబుతున్నారు. నిజానికి ప్రస్తుత నివేదిక రూపొందడం వెనుక కూడా పైనుండి వచ్చిన ఒత్తిడి కారణమేనని సమాచారం. ఈ ప్రాంతంలో పిఎస్‌పిలు ఏర్పాటు చేస్తామని చెప్పినప్పటికీ కచ్చితంగా ఎక్కడ ఏర్పాటు చేస్తారు? ఎంత సామర్థ్యంతో ఏర్పాటు చేస్తారన్న వివరాలు నీటిపారుదల శాఖ అధికారులకు అందలేదు, ఆ వివరాలు లేకుండా నివేదిక తయారు చేయడం సాధ్యం కాదని అధికారులు ప్రభుత్వానికి తెలియచేశారు. అయితే, సాధ్యమైనంత త్వరగా వీటి పనులను ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తుండటంతో నివేదికకోసం పై నుండి ఒత్తిడి వచినట్లు తెలిసింది. దీంతో అందుబాటులో ఉన్న సమాచారం మేరకు తమ అభిప్రాయాలతో నివేదికను రూపొందించి ప్రభుత్వానికి అందచేశారు. ఇదే విషయమై ఒక ఉన్నతాధికారి ప్రజాశక్తితో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పిఎస్‌పిల ఫీజిబులిటీ సర్టిఫికెట్‌ను రూపొందించి, సమర్పించినట్లు చెప్పారు.

కేజ్రీవాల్‌కు మద్యం సెగ

- పిఎను విచారించిన ఇడి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ మద్యం కుంభకోణం సెగ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను తాకింది. ఈ కేసులో ఆయన వ్యక్తిగత సహాయకుడు (పిఎ) విభవకుమార్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) గురువారం నాడు పిలిపించుకొని విచారణ చేపట్టింది. ఇప్పటి వరకు ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా ఈ కేసులో దర్యాప్తు ఎదుర్కొంటుండగా.. తాజాగా ఈ సెగ ముఖ్యమంత్రిని తాకడం విశేషం. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసును ఇడి, సిబిఐ వేర్వేరుగా దర్యాప్తు చేస్తున్న సంగతి విదితమే. తాజాగా మరోసారి సిసోడియాకు కూడా ఇడి సమన్లు జారీ చేసింది. వచ్చే ఆదివారం అధికారుల ఎదుట విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. ఇప్పుడు ఈ కేసులో కేజ్రీవాల్ పిఎను ఈడి ప్రశ్నించింది. విభవకుమార్‌ను న్యూఢిల్లీలోని ఫెడరల్ ప్రోబ్ ఏజెన్సీ ముందు ప్రశ్నించారు. మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) నిబంధనల ప్రకారం దర్యాప్తు అధికారులు అతని వాంగ్మూలాన్ని నమోదు చేశారని అధికారులు తెలిపారు. సిసోడియా, విభవకుమార్‌తో సహా కనీసం 36 మంది నిందితులు 170 ఫోన్లను ధ్వంసం చేశారని ఛార్జ్ షీట్‌లో ఇడి పేర్కొంది. విలువైన 'కిక్‌బ్యాక్' సాక్ష్యాలను దాచిపెట్టారని కోర్టు ముందు ఇడి చేసిన ఆరోపణలకు సంబంధించి ఆయనను ప్రధానంగా ప్రశ్నించినట్లు తెలిసింది. ఇడి ఇప్పటి వరకు ఈ కేసులో రెండు ఛార్జ్ షీట్లు, ప్రాసిక్యూషన్ ఫిర్యాదులను దాఖలు చేసింది. మొత్తం తొమ్మిది మందిని అరెస్టు చేసింది. బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కె కవిత వద్ద చార్టర్డ్ అకౌంటెంట్‌గా పని చేసిన గోరంట్ల బుచ్చిబాబును సిబిఐ ఇటీవల ఇదే కేసులో అరెస్ట్ చేసింది. విజయ్ నాయర్, అభిషేక్ బోయినపల్లి, సమీర్ మహేంద్రు, శరత్ చంద్రా రెడ్డి, వినయ్‌బాబును ఇడి అరెస్ట్ చేసి విచారణ చేస్తున్న సంగతి విదితమే.

ఎన్‌ఇపికి ప్రత్యామ్నాయ విధానం

- ఎస్‌ఎఫ్‌ఐ రూపకల్పన
- ప్రజాభిప్రాయం కోసం ముసాయిదా విడుదల
- మార్చి 31 వరకు ఎవరైనా సవరణను సూచించవచ్చు



ఎన్‌ఇపికి ప్రత్యామ్నాయ ముసాయిదాను విడుదల చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కోవిడ్ సంక్షోభ సమయంలో కేంద్ర ప్రభుత్వం ఎవ్వరినీ సంప్రదించకుండా విడుదల చేసిన జాతీయ విద్యా విధానానికి (ఎన్‌ఇపి) ప్రత్యామ్నాయంగా భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) అన్ని సామాజిక తరగతుల విద్యార్థులకు సానుకూలమైన విద్యా విధానాన్ని రూపొందించింది. న్యూఢిల్లీలోని ఎస్‌ఎఫ్‌ఐ కేంద్ర కార్యాలయంలో గురువారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ఈ ప్రత్యామ్నాయ విధానానికి సంబంధించిన ముసాయిదాను విడుదల చేశారు. మార్చి 31 వరకు ఈ విధానానికి ఎవరైనా సవరణలు, చేర్పులు సూచించవచ్చని ఎస్‌ఎఫ్‌ఐ ప్రధాన కార్యదర్శి మయూఖ్ బిస్వాస్ పేర్కొన్నారు.

అజ్ఞానం స్థానంలో..విజ్ఞాన బోధన

అజ్ఞానాన్ని వ్యాప్తి చేయడానికి బదులుగా, విజ్ఞాన భోధన విధానాన్ని ఎస్‌ఎఫ్‌ఐ సమర్ధిస్తుందన్నారు. ఆరు నుండి 18 ఏళ్ల వరకు ఉచిత, నిర్బంధ పాఠశాల విద్యను అమలు చేయడం, మాతృభాషలో పాఠశాల విద్య, పిల్లల అభిరుచులను ముందుగానే గుర్తించడం ఈ విధానంలో భాగమని అన్నారు. వికలాంగ విద్యార్థులు, దళితులు, ఆదివాసీలు, మైనారిటీ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన విషయాన్ని తమ ప్రత్యామ్నాయ విధానంలో నొక్కి చెప్పినట్లు మయూఖ్ తెలిపారు. సర్వశిక్షా అభియాన్, ట్యూషన్ ఫీజులు, స్టైఫండ్‌ల సార్వత్రికీకరణ, డిజిటల్ విద్య అసమానతలను తొలగించడం, లింగ సమానత్వం, ఉన్నత విద్య డ్రాపౌట్‌లను తగ్గించడం, ప్లేస్‌మెంట్ సెల్‌ల ఏర్పాటు మొదలైన వాటిని సాధికారపరచడం, చివరి విద్యార్థి వరకు విద్యను అందించాలనే సలక్ష్యాలతో ఈ ప్రత్యామ్నాయ విధానం రూపొందించినట్లు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా అమలు చేస్తున్న విధానానికి వ్యతిరేకంగా అన్ని అంశాల్లో ఎస్‌ఎఫ్‌ఐ ప్రజాభిప్రాయ సేకరణను కూడా నిర్వహించనుందని పేర్కొన్నారు. భగత్ సింగ్ బలిదానం రోజున 'నఫ్రత్ కో హరయేంగే, ఇంక్విలాబ్ లయేంగే' అంటూ నినాదాలు చేస్తూ ఆర్‌ఎస్‌ఎస్ కుట్రను బట్టబయలు చేసేలా ప్రచారం జరుగుతోందని తెలిపారు. అన్ని క్యాంపస్‌లలో విద్యార్థి సంఘాల ఎన్నికలు, విద్యార్థులకు రాయితీలు కల్పించాలనే డిమాండ్లతో ఆందోళనలు కూడా ప్రారంభిస్తామన్నారు. ఉత్తరాఖండ్ జోషిమఠ్ నిర్వాసితులకు సేకరించిన వస్తువులను త్వరలో అందజేస్తామని తెలియజేశారు. మయూఖ్ బిస్వాస్‌తోపాటు జెఎన్‌యు విద్యార్థి సంఘం అధ్యక్షులు ఐషీఘోష్, ఎస్‌ఎఫ్‌ఐ ఉపాధ్యక్షులు నితీష్ నారాయణన్, సహాయ కార్యదర్శులు ఆదర్శ్ ఎం సాజి, దినిత్ దండే సమావేశంలో పాల్గొన్నారు.

కర్ణాటకలో సమ్మె సైరన్

- 1 నుంచి ఉద్యోగుల పోరుబాట
- ఒపిఎస్ పునరుద్ధరణ కోసం ఉద్యమం



బెంగళూరు : కర్ణాటకలోని ప్రభుత్వ ఉద్యోగులు పోరు సైరన్ మోగించారు. పాత పెన్షన్ పథకాన్ని (ఒపిఎస్) పునరుద్ధరించాలని, ఏడో వేతన కమిషన్ నివేదికను అమల్జేయాలన్న ప్రధాన డిమాండ్లతో ప్రభుత్వానికి ఇప్పటికే అనేక పర్యాయాలు విన్నవించుకున్నా ఫలితం లేకపోయిందని ఉద్యోగులు వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వానిక మరో వారం రోజుల పాటు గడువు నిర్దేశిస్తున్నామని, ఈ లోపు సానుకూల స్పందన రాకపోతే వచ్చే మార్చి నెల ఒకటో తేదీ నుంచి విధులు బహిష్కరించి నిరవధిక సమ్మె చేపట్టక తప్పదని కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (కెఎస్‌జిఇఎ) ప్రకటించింది. అత్యవసరంగా సమావేశమైన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ప్రభుత్వానికి ఈ గడువు ఇస్తున్నట్లు కెఎస్‌జిఇఎ తెలిపింది.

ఒకవైపు ఉద్యోగులంతా వేతన పెంపు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తుంటే పుండుపై కారం చల్లినట్టు బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తోందని కెఎస్‌జిఇఎ విమర్శించింది. వేతనాల పెరుగుదలకు సంబంధించి బడ్జెట్‌లో నిధుల కేటాయింపు చేయకపోవడం ఉద్యోగుల ఆగ్రహానికి దారితీసిందని పేర్కొంది. అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమల్లోకి రాకముందే 7వ వేతన కమిషన్ స్కేల్‌ను అమల్లోకి తీసుకురావాలని, కనీసం 40 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించాలని ఉద్యోగ సంఘాలు డిమండ్ చేస్తున్నాయి. అయితే బడ్జెట్ ప్రసంగంలో ముఖ్యమంత్రి ఎస్ఆర్ బొమ్మై ఎలాంటి ప్రకటన చేయలేదు. దీంతో ఉద్యోగుల్లో ఆగ్రహం పెరిగిపోయింది. తమ డిమాండ్లను నెరవేరుస్తామని సిఎం హామీ ఇస్తేనే.. సమ్మెను విరమిస్తామని ప్రకటించారు. ప్రభుత్వం నుంచి ఏడు రోజుల్లోగా వేతన పెంపుదలకు సంబంధించి ప్రకటన రాకపోతే.. నిరవధిక సమ్మె తప్ప మరో మార్గం లేదని ఉద్యోగ సంఘాలు ప్రకటించాయి.

25, 26 తేదీల్లో పాలిటెక్నిక్ జాబ్‌మేళా

- సాంకేతిక విద్య కమిషనరు నాగరాణి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని సాంకేతిక విద్య కమిషనరు సిహెచ్ నాగరాణి తెలిపారు. ఈ నెల 25, 26 తేదీల్లో విజయవాడలోని ఐలాపురం కన్వెన్షన్ సెంటర్‌లో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇసిఇ, ఇఇఇ, ఇన్‌స్ట్రుమెంటేషన్ బ్రాంచ్‌లలో 2022లో ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులని తెలిపారు. నేరుగా వాక్‌ఇన్ ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చన్నారు. రైలు రవాణా సేవలను అందించే మేధా సర్వోడ్రైవ్స్‌లో రూ.3 లక్షల ప్యాకేజీతో వంద మంది ఇంజినీరింగ్ ట్రైనీలను తీసుకోనున్నారని వివరించారు. ఆసక్తిగల అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం 9346207421, 6309953362 నెంబర్లను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.



టిడిపిలో కన్నా చేరిక

- కండువా కప్పి ఆహ్వానించిన చంద్రబాబు
- అబ్బాయి కిల్డ్ బాబాయి : బాబు వ్యాఖ్య

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ టిడిపిలో చేరారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు కన్నాకు పార్టీ కండువా కప్పి, ఆహ్వానించారు. ఎన్‌టిఆర్ భవన్‌లో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో కన్నాతోపాటు పలువురు అనుచరులు చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ లక్ష్మీనారాయణతో రాజకీయంగానే విభేదించానని, వ్యక్తిగతంగా ఎప్పుడూ విమర్శించుకోలేదని అన్నారు. రాజకీయాల్లో హుందాతనంతో కన్నా వ్యవహరించారని తెలిపారు. బాబాయిను ఎవరు చంపారు? (హూ కిల్డ్ బాబాయి) రాష్ట్రంలో ప్రధాన చర్చగా ఉందని, అబ్బాయే బాబాయిని చంపారని అంతా చెబుతున్నారని తెలిపారు. వివేకా హత్య కేసు నిందితులు హత్య జరిగిన రోజు అవినాష్ రెడ్డి ఇంట్లోనే ఉన్నారని, తనపై తప్పుడు మిగతా 2లో

విద్యార్థుల పోరాటంతో హోమం రద్దు

- ఎస్‌కెయు విసి ప్రకటన

ప్రజాశక్తి - అనంతపురం ప్రతినిధి

మూఢనమ్మకాలను పెంచేలా మృత్యుంజయ హోమాన్ని యూనివర్సిటీలో నిర్వహించరాదని విద్యార్థి, ప్రజా సంఘాలు చేపట్టిన నిరసనలతో శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలరు రామకృష్ణారెడ్డి వెనక్కు తగ్గారు. హోమాన్ని రద్దు చేస్తున్నట్టు గురువారం సర్క్యులర్ జారీ చేశారు. విశ్వవిద్యాలయ సిబ్బంది చనిపోతున్న నేపథ్యంలో ఈ నెల 24న యూనివర్సిటీలో హోమం నిర్వహించనున్నట్లు మూడు రోజుల క్రితం విసి సర్క్యులర్ జారీ చేశారు. ఈ నిర్ణయంపై విద్యార్థులు, ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమయింది. పూజలు, మతపరమైన కార్యక్రమాలు వ్యక్తిగతంగా చేసుకోవచ్చుగాని, విశ్వవిద్యాలయంలో నిర్వహించడాన్ని తప్పుబడుతూ నిరసనలు కొనసాగాయి. ఆ సమయంలోనూ హోమం విషయంలో వెనక్కు తగ్గేదిలేదని విసి ప్రకటించారు. విమర్శలు వెల్లువెత్తడంతో హోమాన్ని విరమించుకుంటున్నట్టు విసి ప్రకటన విడుదల చేశారు.

శ్రీవారి భక్తులకు ముఖ గుర్తింపు

- సర్వత్రా వ్యతిరేకత
- 1నుంచి ప్రయోగాత్మకంగా అమలు




ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

శ్రీవారిని దర్శించుకునే ప్రతి భక్తునికీ ముఖ గుర్తింపు చేసేలా మార్చి ఒకటి నుంచి ప్రయోగాత్మకంగా అమలు చేయాలని టిటిడి ఇఒ మూడురోజుల క్రితం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఒక నెలలో ఒక భక్తుడు ఒకసారి మాత్రమే శ్రీవారిని దర్శించుకోవాలని, మరోమారు రావొద్దని ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. గతంలో ప్రతిసేవకూ, శ్రీవారి దర్శనానికి, లడ్డూ ప్రసాదాల కొనుగోలుకు, గదులను బుక్ చేసుకునేందుకు 'ఆధార్'ను అనుసంధానం చేశారు. దీన్నిబట్టే ఒక భక్తుడు ఎన్ని లడ్డులు కొనుగోలు చేస్తున్నాడు, ఎన్నిసార్లు తిరుమలకొండకు వస్తున్నారు, ఎన్నిసార్లు గదులు తీసుకుంటున్నారనేది ప్రస్తుతం ఉన్న సాఫ్ట్‌వేర్‌లో నిర్ధారణ అవుతుంది. అయితే కొత్తగా ముఖ ఆధారిత గుర్తింపును సామాన్య భక్తులకూ అమలు చేయడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉదాహరణకు గతంలో కుటుంబంలో ఆరుగురు ఉంటే ఒక వ్యక్తి ఆధార్ కార్డును తీసుకెళ్లి వేలిముద్ర, ముఖ గుర్తింపుతో గదులను, లడ్డూలను పొందేవారు. అయితే ప్రస్తుతం టిటిడి తీసుకొస్తున్న ముఖ ఆధారిత గుర్తింపు విధానం వల్ల కుటుంబంలోని ఆరుగురూ గదుల వద్ద వేలిముద్ర, ముఖ గుర్తింపు పొందాలి. అలాగే శ్రీవారి సర్వదర్శనానికి వెళ్లాలంటే ఆరుగురూ ముఖ గుర్తింపుతో పాటు వేలిముద్ర వేయాలి. లడ్డూ కౌంటర్ల వద్దకూ ఆరుగురూ వెళ్లి కొనుగోలు చేయాల్సి ఉంటుంది. దీనివల్ల ప్రస్తుతం ఉన్న లడ్డూ కౌంటర్లు, గదుల కేటాయింపు క్యూలైన్లలో భక్తులు కిక్కిరిసిపోయే అవకాశం ఉంది. చంటిబిడ్డలు, వృద్ధులు ఉంటే మరింత ఇబ్బంది పడాల్సి వస్తుంది. ముఖ ఆధారిత గుర్తింపు సాధ్యాసాధ్యాలపై గతంలో టిటిడి కార్యనిర్వహణాధికారిగా పనిచేసిన అధికారిని సంప్రదించగా 'నాలుగైదు పెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఉంటే తప్ప 70-80 వేల మంది భక్తుల ముఖ ఆధారితాన్ని గుర్తించలేం' అని చెప్పారు. పైగా ప్రస్తుతం అమల్లో ఉన్న 'ఆధార్' అనుసంధానంలోనూ అన్ని వివరాలు తెలుసుకోవచ్చని వ్యాఖ్యానించడం గమనార్హం. తాము పట్టుకున్న కుందేలుకు మూడేకాళ్లు అన్న చందంగా ముఖ గుర్తింపు వ్యవస్థను టిటిడిలో కొంతమంది ఉన్నతాధికారులు బలవంతంగా రుద్దేందుకే ప్రయత్నాలు జరుగతుండటం గమనార్హం. వివిఐపిలు పొందే ఆర్జిత సేవా టికెట్లు, గదులకు గత పదేళ్లుగా ముఖ ఆధారిత గుర్తింపు, వేలిముద్ర అమలవుతూనే ఉంది. అయితే ఒక వివిఐపి నెలలో నాలుగైదుసార్లు శ్రీవారి దర్శనం చేసుకున్నట్లుగా ఆధారాలు ఉన్నా టిటిడి మిన్నకుండటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వివిఐపి భక్తులకు రెడ్‌కార్పెట్ పరుస్తూ సామాన్య భక్తులకు 'నరకం' చూపించేలా టిటిడిలో సంస్కరణలు అమలవుతున్నాయి.

అన్నాడిఎంకె పళనిస్వామిదే : సుప్రీం

చెన్నై : అన్నా డిఎంకె నాయకత్వ వివాదంపై సుప్రీంకోర్టు గురువారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆ పార్టీ తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి పళనిస్వామి (ఇపిఎస్) కొనసాగుతారంటూ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సర్వోన్నత న్యాయస్థానం సమర్థించింది. దీంతో అన్నాడిఎంకెపై ఆధిపత్యాన్ని నిలుపుకోవడానికి మరో మాజీ సిఎం పన్నీర్ సెల్వం (ఒపిఎస్) చేసిన ప్రయత్నాలకు బ్రేక్ పడింది. గత ఏడాది జులై 11న అన్నాడిఎంకె జనరల్ కమిటీ సమావేశంలో పళనిస్వామిని పార్టీ తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక చెల్లదంటూ పన్నీర్‌సెల్వం, జనరల్ కమిటీ సభ్యులు వైరముత్తు మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసును విచారించిన హైకోర్టు పళని స్వామి తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతారంటూ తీర్పు ఇచ్చింది. దీన్ని సవాలు చేస్తూ పన్నీర్ సెల్వం సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్ దాఖలు చేశారు. డిసెంబర్ 2016లో ఎఐఎడిఎంకె అధ్యక్షులు, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత మరణం అనంతరం ఇపిఎస్, ఒపిఎస్ అధికార పోరు ప్రారంభమైన సంగతి తెలిసిందే.



నజీర్ దంపతులతో సిఎం దంపతుల భేటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రానికి నూతన గవర్నర్‌గా నియమితులైన అబ్దుల్ నజీర్‌ను సిఎం వైఎస్ జగన్ దంపతులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఎంను గవర్నరు ఆలింగనం చేసుకోవడంతోపాటు శాలువాతో సత్కరించారు. గవర్నర్ సతీమణిని సిఎం సతీమణి భారతీ మర్యాద పూర్వకంగా శాలువాతో సత్కరించడంతో పాటు మొక్కను బహూకరించారు. బుధవారం విజయవాడ చేరుకున్న గవర్నరుకు ఎయిర్‌పోర్టులో సిఎం ఘనస్వాగతం పలికారు.

రాష్ట్ర గవర్నర్‌గా నజీర్ రాజ్‌భవన్‌లో శుక్రవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. నూతన గవర్నరును కలవడం మర్యాద పూర్వకమేనని, ఎటువంటి చర్చలూ జరగలేదని సిఎం కార్యాలయ వర్గాలు తెలిపాయి.

విషమంగానే వైద్య విద్యార్థిని ఆరోగ్యం

- డిఎంఇ రమేశ్ రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వరంగల్‌లోని కాకతీయ మెడికల్ కళాశాల (కెఎంసి)లో ఆత్మహత్యయత్నానికి పాల్పడిన పిజి విద్యార్థిని ప్రీతి ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమంగానే ఉందని తెలంగాణ వైద్య విద్య డైరెక్టర్ (డిఎంఇ) రమేశ్‌రెడ్డి తెలిపారు. వెంటిలేటర్‌పై ఆమెకు చికిత్స కొనసాగుతోందని చెప్పారు. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రికి వచ్చిన ఆయన.. ఆమెకు కొనసాగుతున్న చికిత్సపై గురువారం ఆరా తీశారు. వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. కెఎంసిలో ఎటువంటి ర్యాగింగ్ జరగలేదని స్పష్టంచేశారు. విద్యార్థిని, సీనియర్ మధ్య మనస్పర్థలు మాత్రమే ఉన్నాయని చెప్పారు. దీనిపై ఇద్దరికీ కౌన్సెలింగ్ ఇచ్చారన్నారు. ఈ ఘటనపై ఇప్పటికే నలుగురు ప్రొఫెసర్లతో కమిటీని నియమించామని.. ఆ కమిటీ నివేదిక వచ్చాక చర్యలు తీసుకుంటామన్నారు. ఇదిలాఉంటే, ప్రీతికి సరైన వైద్యం అందటంలేదని తండ్రి నరేందర్ ఆరోపించారు. మంచి ట్రీట్‌మెంట్ ఇచ్చి తన బిడ్డను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. తన కుమార్తె ఆత్మహత్యకు కారణమైన హెచ్‌ఒడి, సీనియర్లను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తన కుమార్తెకు ఉద్యోగం లేకపోయినా ఫర్వాలేదు.. బిచ్చమెత్తుకొని బతికించుకుంటా అంటూ కన్నీటిపర్యంతమయ్యారు.

చేనేత కార్మికుడు ఆత్మహత్య

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్


రాము(ఫైల్ ఫోటో)

అప్పుల బాధ తాళలేక చేనేత కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో గురువారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు... ధర్మవరం పట్టణంలోని గుట్టకిందపల్లికి చెందిన పూజారి రాము(32) కూలిమగ్గం నేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు.కరోనా సమయంలో చేనేత రంగం కుదేలవ్వడంతో కుటుంబ పోషణ నిమిత్తం రూ.ఐదు లక్షలు అప్పులు చేశారు. వడ్డీలు అధికమవ్వడం, అప్పులు తీరే దారిలేక ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు.మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుని కుటుంబ సభ్యులను చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు పోలా రామాంజినేయులు, రాష్ట్ర ప్రధానకార్యదర్శి జింకాచలపతి, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు జంగాలపల్లి పెద్దన్న, సిఐటియు జిల్లానాయకుడు ఎస్‌హెచ్.బాషా, ఎల్.ఆదినారాయణ పరామర్శించారు.

రాష్ట్ర ప్రభుత్వంపై కుట్రలు

- ఎమ్మెల్యే కొడాలి నాని

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వంపై టిడిపి నిరంతరం కుట్రలకు పాల్పడుతోందని ఎమ్మెల్యే కొడాలి నాని విమర్శించారు. పట్టాభిని చంద్రబాబు గన్నవరానికి ఎందుకు పంపించారో చెప్పాలని డిమాండ్ చేశారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇటీవల ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో బిసి, ఎస్‌సి, ఎస్‌టిలకు సిఎం జగన్ ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిన అంశాన్ని పక్కదారి పట్టించేందుకే టిడిపి గన్నవరంలో అల్లర్లను సృష్టించి పోలీసులపై దాడులకు పురమాయించిందని అన్నారు. గన్నవరంలో పట్టాభి రెచ్చగొట్టేలా మాట్లాడి, డ్రామా చేయడంతోపాటు కర్రలు, రాళ్లతో దాడి చేసి సిఐ తల పగులగొట్టారని అన్నారు. తీవ్రగాయాలతో ఐసియులో ఉన్నా.. కేసులు పెట్టకూడదా? అని ప్రశ్నించారు.

ఎమ్మెల్యే కోటంరెడ్డికి లభించని ఊరట

ప్రజాశక్తి-అమరావతి

నెల్లూరు జిల్లా, వేదాయపాళెం పిఎస్‌లో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిపై హత్యాయత్నం, ఎస్‌సి, ఎస్‌టి యాక్ట్ కింద నమోదైన కేసులు ప్రాథమిక దశలో ఉన్నందున వాటి దర్యాప్తును నిలుపుదల ఉత్తర్వుల జారీకి హైకోర్టు నిరాకరించింది. ఆ కేసుల ఫిర్యాదుదారుల వాదనలు కూడా విన్న తర్వాతే తగిన ఉత్తర్వులు జారీ చేయగలమని స్పష్టం చేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఉన్నాయని తెలిపింది. ఎస్‌సి, ఎస్‌టి యాక్ట్ కింద ఫిర్యాదు చేసిన మాతంగి వెంకటకృష్ణకు నోటీసులిచ్చింది. కౌంటర్ దాఖలు చేయాలని జస్టిస్ కె శ్రీనివాసరెడ్డి గురువారం ఆదేశాలు జారీ చేశారు. తనపై నమోదు చేసిన కేసును కొట్టేయాలంటూ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను హైకోర్టు 2 వారాలకు వాయిదా వేసింది. పిటిషనర్ న్యాయవాది టి నాగార్జునరెడ్డి వాదిస్తూ, రాజకీయ కక్షతోనే కేసు నమోదు చేశారన్నారు. 2022 అక్టోబర్‌లో కేసు నమోదు చేసినా ఇప్పుడు నిందితుడిగా చేర్చారన్నారు. వైసిపికి వ్యతిరేకంగా మాట్లాడిన తర్వాతే కేసు నమోదైందన్నారు.

రఘురామకు 41ఎ నోటీసు ఇవ్వాలి

పశ్చిమ గోదావరి జిల్లాలోని కాళ్ల, పెనుమంట్ర పిఎస్‌లలో నమోదైన కేసుల్లో ఎంపి కె రఘురామ కృష్ణరాజును అరెస్టు చేయాల్సి వస్తే సుప్రీం కోర్టు మార్గదర్శకాలను అమలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. అర్నేష్ కుమార్ కేసులో సుప్రీంకోర్టు ఉత్తర్వుల్ని విధిగా అమలు చేయాలంది. ఆ ఉత్తర్వుల ప్రకారం 41ఎ నోటీసు జారీ తర్వాతే అరెస్టు చేయాల్సి ఉంటుందని పోలీసులకు ఆదేశాలిచ్చింది. ఆ రెండు కేసుల్ని కొట్టేయాలని, ఈలోగా ఆ కేసుల్లో అరెస్టు చేయకుండా పోలీసులకు ఉత్తర్వులు ఇవ్వాలని రఘురామ దాఖలు చేసిన పిటిషన్‌ను గురువారం జస్టిస్ భానుమతి విచారించారు. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేశారు.

కండిషన్ లేని బస్సులు రోడ్లపైకి

- విలీనం చేశారు.. బాధ్యత మరిచారు
- ఇదీ ఆర్‌టిసిపై ప్రభుత్వ తీరు



ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆర్‌టిసి ప్రభుతంలో విలీనం కావడంతో మహర్దశ పడుతుందని అందరూ భావించారు. కానీ ఆచరణలో అందుకు భిన్నంగా ఉంది. కొత్తబస్సులు కొనుగోలు చేయకపోవడంతో కండిషన్ లేని బస్సులనే నడపాల్సి వస్తోంది. స్టీరింగ్‌లు ఊడిన పల్లెవెలుగు బస్సులే కాదు కనీసం లైట్లు వెలగని గరుడ బస్సులను కూడా ఆర్‌టిసి రోడ్లపైకి పంపుతోంది. బుధవారం రాత్రి జాతీయ రహదారిపై విజయవాడ నుండి మియాపూర్ వెళ్తున్న గరుడ బస్సు బోల్తా పడటం చర్చనీయాంశమైంది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం లేకున్నా 12 మందికి తీవ్రం గాయాలయ్యాయి. ప్రమాదంలో ఆదిత్య అనే యువకుడి చేయి నుజ్జునుజ్జు అవ్వడంతో డాక్టర్స్ యువకుడి చేతిని తొలగించారు. విజయవాడ నుండి బయలుదేరిన ఈ గరుడ బస్సులో ఎసిలు పనిచేయకపోవడమే కాదు హెడ్‌లైట్లు కూడా పనిచేయక పోవడమే ఈ ప్రమాదానికి కారణమని ప్రయాణికులు చెబుతున్నారు. బస్సు ముందు భాగంలో ఉన్న లైట్స్ పూర్తిగా పనిచేయకపోవడంలో రోడ్డు చీకటిగా కనిపించడం బస్ డ్రైవర్ బస్సును రోడ్డు పక్క ఆపే ప్రయత్నం చేయగా రోడ్డు మార్జన్ చీకటిలో కనిపించక బస్సు బోల్తా కొట్టినట్లు ప్రయాణికులు తెలుపుతున్నారు సాధారణంగా డిపోల నుండి బయటకు వచ్చేటప్పుడే కండిషన్‌ను పూర్తి స్థాయిలో తనిఖీ చేసే విధానం ఇటీవల కాలంలో తగ్గడంతో ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని డ్రైవర్లు ఆందోళన చెందుతున్నారు. అలాగే రాత్రిళ్లు డిపోలలోని గ్యారేజీలో పనిచేసే సిబ్బంది తగ్గిపోవడం కూడా నిర్వహణ లోపానికి ప్రధాన కారణంగా చెబుతున్నారు.

ఆర్‌టిసి ప్రభుత్వంలోకి విలీనం చేస్తే ఆర్‌టిసికి మహర్దశ వస్తుందనుకుంటే పరిస్థితి అంతా తారుమారు అయ్యిందని ఆర్‌టిసి సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. కండిషన్ లేని బస్సులను వినియోగించడంతో ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నా ఆర్‌టిసి కొత్తబస్సుల కొనుగోలుపై దృష్టి సారించకపోవడం చర్చనీయాంశం అవుతోంది. ప్రభుత్వంలో విలీనం కాకముందే ఎపిఎస్‌ఆర్‌టిసి యజమాన్యం నేరుగా బస్సులను కొనుగోలు చేసే పరిస్థితి వుండేది. ఇపుడు ప్రభుత్వంలో విలీనం అయ్యాక ప్రభుత్వమే అనుమతి ఇస్తేగాని బస్సుల కొనుగోళ్లు జరిగే పరిస్థితి లేదు. ప్రభుత్వంలో విలీనం చేశాక ఆర్‌టిసి ఒక్కటి అంటే ఒక్క బస్సును కొనుగోలు చేయని పరిస్థితి వుంది. దీంతో ఆర్‌టిసి అధికారులు కాలం చెల్లిన బస్సులతోనే కాలం గడపాల్సిన పరిస్థితిలు ఏర్పడ్డాయి. ఇప్పటికైనా ఆర్‌టిసి కేవలం హైర్‌బస్సుల మీద ఆధారపడకుండా సొంతబస్సులను కొనుగోలు చేయాలని ఆర్‌టిసి సిబ్బంది కోరుతున్నారు.

నూతన గవర్నరును కలిసిన చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు రాష్ట్ర నూతన గవర్నరుగా నియమితులైన అబ్దుల్ నజీర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. రాజ్‌భవన్‌లో గురువారం సుమారు 40 నిమిషాలపాటు గవర్నరుతో సమావేశమయ్యారు.టిడిపి నేతలు యనమల రామకృష్ణుడు, నక్కా ఆనంద్ బాబు, వర్ల రామయ్య, కొల్లు రవీంద్ర, నిమ్మకాయల చినరాజప్ప, ఏలూరి సాంబశివరావు, కొనకళ్ల నారాయణను గవర్నరుకు చంద్రబాబు పరిచయం చేశారు.

45 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలి

- విద్యుత్ ఉద్యోగుల ప్రతిపాదన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పిఆర్‌సి ఫిట్‌మెంట్ తమకు 45 శాతం ఇవ్వాలని విద్యుత్ ఉద్యోగులు కోరారు. ఎపి విద్యుత్ ఉద్యోగుల జెఎసి నాయకులతో విద్యుత్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గురువారం సచివాలయంలో సమావేశమయ్యారు. ఉద్యోగులకు సంబంధించిన పిఆర్‌సి, కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌పై ఈ సమావేశంలో చర్చించారు. 2022 ఏప్రిల్ 1 నుంచి ఉద్యోగులకు నూతన పిఆర్‌సిని అమలు చేయాల్సి ఉంది. రెండు డిఎలతో కలిపి 45 శాతం ఫిట్‌మెంట్‌తో పిఆర్‌సి ఇవ్వాలని ఉద్యోగులు కోరారు. నాలుగు వెయిటేజ్‌లు ఇవ్వాలని తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. ఇప్పటి వరకు హామీ నెరవేర్చలేదన్నారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలను నేరుగా సంస్థ నుంచే చెల్లించాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. పిఆర్‌సికి సంబంధించిన గతంలో చేసిన విధంగానే ఇన్‌హౌస్ కమిటీని ఏర్పాటు చేస్తామని మంత్రి పెద్దిరెడ్డి చెప్పారు. 2022 ఏప్రిల్ 1 నుంచి అమలు చేస్తామన్నారు. మంత్రివర్గ ఉపసంఘం నివేదిక వచ్చే వరకు కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌పై వేచి చూడాలని చెప్పారు. కమిటీ నివేదిక ఆధారంగా తదుపరి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, ట్రాన్స్‌కో జెఎండి ఐ పృథ్వీతేజ్, డిస్కమ్‌ల సిఎండిలు కె సంతోషరావు, జె పద్మజనార్ధనరెడ్డి, జెఎసి ఛైర్మన్ పి చంద్రశేఖర్, సెక్రటరీ జనరల్ పి ప్రతాప్ రెడ్డి, కన్వీనర్ బి సాయికృష్ణ, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ టి ప్రతాప్, వైస్ ఛైర్మన్ డి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

32.96 లక్షల టన్నుల ధాన్యం సేకరణ

- పౌరసరఫరాల సంస్థ ఎమ్‌డి వీరపాండియన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఇప్పటి వరకు 32,96,452 టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ మేనేజింగ్ డైరెక్టరు జి వీరపాండియన్ వెల్లడించారు. 6,00796 మంది రైతుల నుంచి రూ.6,731.40 కోట్ల విలువ గల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు గురువారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కొనుగోలు చేసిన వారంలోపు రైతుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేస్తున్నామని వివరించారు. గురువారం వరకు రూ.1,611.27 కోట్లను 1,70,203 మంది రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. మొత్తం ఇప్పటి వరకు రూ.6,483.97 కోట్లను 5,76,442 మంది రైతుల ఖాతాల్లో జమ చేశామని, 96 శాతం సొమ్ము చెల్లించామని పేర్కొన్నారు. రైతులు తమ సొంత ఖర్చులతో గొనె సంచులు, హమాలీలు, రవాణా ఏర్పాటు చేస్తే ఆ ఖర్చులు మద్దతు ధరలతో పాటు 21 రోజుల లోపు చెల్లిస్తామని వివరించారు. వీటి తాలుకు రూ.91.26 కోట్లకు రూ.79.68 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రైతు భరోసా కేంద్రాల వద్ద అందుబాటులో ఉండి వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశామని పేర్కొన్నారు. ఈ సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని గ్రామ, మండల, డివిజన్ స్థాయిల్లో అధికారులను నియమించి సూచనలు ఇచ్చామని తెలిపారు.

నేటి నుంచి పొగాకు కొనుగోళ్లు

కిలోకు గరిష్ట ధర రూ.270 ఇస్తేనే గిట్టుబాటు



ప్రజాశక్తి - ఒంగోలు బ్యూరో

ఒంగోలులో శుక్రవారం నుంచి పొగాకు కొనుగోళ్లు ప్రారంభం కానున్నాయి. తొలి విడతగా జిల్లాలోని వెల్లంపల్లి, ఒంగోలు-1, కొండపి వేలం కేంద్రాల్లో కొనుగోళు ప్రారంభం కానున్నాయి. మార్చి తొమ్మిది నుంచి ఒంగోలు-2, కందుకూరు, కనిగిరి, టంగుటూరు, నెల్లూరు జిల్లా కలిగిరి, డీసీ పల్లి కేంద్రాల్లో కొనుగోళ్లను ప్రారంభించనున్నారు.

నెల్లూరు, ప్రకాశం జిల్లాల పరిధిలోని వేలం కేంద్రాల్లో 87.11 మిలియన్ కిలోల సాగుకు బోర్డు అనుమతి ఇచ్చింది. మాండూస్ తుపాను వల్ల వేసిన పంటలను అన్నదాతలు రెండుసార్లు తొలగించడంతో ఆశించిన స్థాయిలో పంట సాగవ్వలేదు. రెండు జిల్లాల పరిధిలో 63,409 హెక్టార్లలో పొగాకును రైతులు సాగుచేశారు. వంద మిలియన్ కిలోలకు పైగా పంట దిగుబడి రావచ్చని అధికారులు అంచనా వేశారు. వాస్తవానికి దిగుబడి తగ్గుతుందని, అధికారుల లెక్కలు సరికాదని రైతుసంఘాల సమన్వయ సమితి కన్వీనర్ చుండూరి రంగారావు తెలిపారు. గతేడాది ఎకరాకు పది క్వింటాళ్లు రాగా ఈ ఏడాది ఆరు క్వింటాళ్లకు మించి రాదని అన్నారు. గతేడాది కిలో పొగాకు రూ.200 ధర పలికింది. ప్రస్తుతం కర్ణాటకలో కిలో గరిష్ట ధర రూ.270 పలుకుతుంది. ఈ ధరను మన రాష్ట్రంలో అమలు చేస్తే రైతులకు గిట్టుబాటు అవుతుంది. కర్ణాటక పొగాకు కంటే ఇక్కడ కొద్దిగా మాత్రమే నాణ్యతలో మార్పు ఉంటుంది. మాండూస్ తుపాను వల్ల ఎకరాకు రూ.40వేల నుంచి రూ.50వేల వరకు రైతుకు నష్టం వాటిల్లింది. పంటను తొలగించి తిరిగి సాగు చేయడం వల్ల అదనంగా ఎకరాకు మరో రూ.30,000 భారం పడింది. ఈ నేపథ్యంలో కిలో పొగాకు రూ.270 ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

బాలుడి మృతిపై తెలంగాణ హైకోర్టు సీరియస్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వీధి కుక్కల దాడిలో నాలుగేళ్ల బాలుడు మృతి చెందిన ఘటనపై హైకోర్టు సీరియస్‌గా స్పందించింది. వార్త పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా సుమోటోగా కేసు స్వీకరించిన న్యాయస్థానం గురువారం విచారించింది. వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తుంటే జిహెచ్‌ఎంసి ఏం చేస్తోందని కోర్టు ప్రశ్నించింది. బాలుడు మృతి చాలా బాధాకరమన్న న్యాయస్థానం.. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఏం చర్యలు తీసుకుంటున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను మార్చి 16కు వాయిదా వేసింది.



త్వరలో రోడ్లపైకి ఓలెక్ట్రా హైడ్రోజన్ బస్సులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మేఘా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అనుబంధం సంస్థ ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ పర్యావరణ రహిత ప్రజా రవాణా బస్సులను ప్రజలకు చేరువ చేసేందుకు సిద్ధమైంది. రిలయన్స్ సాంకేతిక సాయంతో ఒలెక్ట్రా హైడ్రోజన్ బస్సును రూపొందించింది. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు తాము ఈ బస్సులు తయారు చేస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ బస్సులో ఒక్కసారి హైడ్రోజన్ నింపితే 400 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. కార్బన్ రహిత హైడ్రోజన్ బస్సులు సాధించాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి ఈ బస్సులు ఎంతో సాయపడతాయని పేర్కొన్నారు.

32 నుండి 49 సీటింగు ఉండే విధంగా వేర్వేరు బస్సులను తయారు చేశామని, హైడ్రోజన్ నింపేందుకు 15 నిమిషాల సమయం మాత్రమే పడుతుందని వివరించారు. బస్సు పైభాగంలో ఏర్పాటు చేసే హైడ్రోజన్ సిలిండర్లు 20 నుండి 85 డిగ్రీల సెల్సియస్‌ను కూడా తట్టుకుంటాయని వివరించారు. రానున్న కాలంలో దేశ వ్యాప్తంగా ఈ బస్సులు ప్రవేశపెడతామని ప్రతినిధులు తెలిపారు.



ధర్నా చేస్తున్న దళిత సంఘాల నేతలు

మూత్రాశయానికి బదులు నడుముకు చికిత్స

- వైద్యుని నిర్వాకంతో మహిళకు శాశ్వత వైకల్యం
- ఆస్పత్రి ఎదుట దళిత సంఘాల ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మూత్రాశయానికి చికిత్స కోసం ఆస్పత్రికి వెళితే నడుము నొప్పికి శస్త్ర చికిత్స చేసిన సంఘటన గుంటూరులో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వైద్యుడు చేసిన తప్పిదానికి ఓ మహిళ శాశ్వత వికలాంగురాలిగా మారింది. ఈ వ్యవహారంలో తనకు న్యాయం చేయాలని, ఆస్పత్రిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గుంటూరు పట్టాభిపురంలోని హైమా ఆస్పత్రి ఎదుట బాధితురాలితోపాటు దళిత సంఘాల నాయకులు గురువారం ధర్నా చేశారు. ధర్నా అనంతరం బాధితురాలు కొలకలూరి ధనమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వైద్యుడు ఎ.హనుమంతరావుపై పట్టాభిపురం పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితురాలి కథనం ప్రకారం.. ప్రకాశం జిల్లా ఉప్పుగొండూరు గ్రామానికి చెందిన కొలకలూరి ధనమ్మ మూత్రాశయ చికిత్స కోసం 2012 మార్చి 8న గుంటూరులోని హైమా ఆసుపత్రికి వచ్చింది. అదే రోజు వైద్యుని అభ్యర్థన మేరకు చికిత్స కోసం రూ.50 వేలు చెల్లించారు. డాక్టర్ హనుమంతరావు యూరినరీ బ్లాడర్‌కు బదులు నడుముకు శస్త్ర చికిత్స చేశారు. ఇలా ఎందుకు చేశారని ధనమ్మ కుటుంబ సభ్యులు హనుమంతరావును ప్రశ్నించగా రోగి కేస్ షీట్ మారిందని, అందువల్ల పొరపాటు జరిగిందని డాక్టర్ బదులిచ్చారు. గొడవ చేయొద్దని, ధనమ్మ కోలుకునే వరకు చికిత్స చేయిస్తానని నమ్మబలికారు. మెరుగైన వైద్యం పేరుతో ధనమ్మను గుంటూరులోని సివిఆర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి పంపారు. ఎన్ని సార్లు చికిత్స చేసినా మార్పు రాలేదు. ఆమెకు శాశ్వత అంగవైకల్యం వచ్చింది. ఈ అంశంపై వైద్యుడిని నిలదీయగా ఆయన నిర్లక్ష్యంగా తమను కులం పేరుతో దూషిండంతోపాటు ఆస్పత్రి సిబ్బందితో బయటకు నెట్టించారని తెలిపారు. ఈ ఘటనపై ఎస్‌సి కమిషన్‌కు ఫిర్యాదు చేయగా వైద్యునిపై ఎఫ్‌ఐఆర్ చేయాలని ఆదేశించినట్లు చెప్పారు. వైద్యునిపై ఇంత వరకు చర్యలు తీసుకోకపోవడంతో ఆందోళన చేసినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్టు సిఐ హైమారావు తెలిపారు.


దీక్షల్లో కూర్చున్న ఉక్కు కార్మికులు

'ఉక్కు' ప్రయివేటీకరణతో ఉత్తరాంధ్రకు తీవ్ర నష్టం

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఛైర్మన్ డి.ఆదినారాయణ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణతో ఉత్తరాంధ్రకు తీవ్ర నష్టం చేకూరనుందని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఛైర్మన్ డి.ఆదినారాయణ అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారానికి 742వ రోజుకు చేరాయి. దీక్షల్లో స్టీల్ ఎస్ఎంఎస్ - 2 విభాగానికి చెందిన కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ బాధ్యత ఉక్కు కార్మికులది మాత్రమే కాదని, యావత్తు రాష్ట్ర ప్రజలందరిదని తెలిపారు. పూర్తిస్థాయిలో నిర్వాసితులకు నేటికీ ఉద్యోగాలు కల్పించకుండానే ప్లాంట్ ప్రయివేటీకరణ ఆలోచన చేయడం దుర్మార్గమన్నారు. కేంద్రం కుట్రల్లో భాగంగానే స్థానిక ప్లాంట్ యాజమాన్యం ఉత్పత్తిని తగ్గించి ప్లాంటును నష్టాల వైపునకు నెడుతోందన్నారు. దీక్షల్లో నాయకులు జె.రామకృష్ణ, చిత్రాడ సన్యాసిరావు, గుమ్మడి నరేంద్ర, డి.శ్రీనివాస్, బాలభాస్కరరావు, కె.వరప్రసాద్, బి.జగదీష్, సాయి, ఆర్.మాణిక్యాలరావు, మరిడయ్య, సతీష్ పాల్గొన్నారు.

సబ్‌ప్లాన్ అమలుకు ప్రత్యేక యంత్రాంగం

- కెవిపిఎస్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో దళితులు, గిరిజనులు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఉన్న ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్‌ను పక్కదారి పట్టకుండా చట్టప్రకారం అమలు చేసేందుకు క్షేత్రస్థాయిలో ఒక ప్రత్యేక అధికార యంత్రాంగం ఉండేలా చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ డిమాండ్ చేసింది. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మల్యాద్రి, ఉపాధ్యక్షులు జి నటరాజు, జి క్రాంతికుమార్, నాయకులు నల్లపు కిశోర్, ఎఆర్ దేవి రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ సంచాలకులు కె హర్షవర్ధన్‌ను కలిసి గురువారం వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో 2023తో ముగియనున్న ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్‌కు మరో పదేళ్ల కాలపరిమితిని రాష్ట్ర ప్రభుత్వం పెంచడం అభినందనీయమని అన్నారు. ఇందిరా గాంధీ హయాంలో దళిత ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలనే సిఫార్సుల మేరకు రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ చట్టం 2013 నుంచి అమలవుతోందని వివరించారు. సబ్‌ప్లాన్ చట్టం ఉన్నా.. ప్రభుత్వాలు సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. కేవలం దళితులు, గిరిజనుల కోసం ఖర్చు చేయాల్సిన నిధులను పక్కదారి పట్టిస్తున్నారని వివరించారు. చంద్రబాబు హయాంలో పసుపు - కుంకుమ పథకానికి దారిమళ్లిస్తే.. ఇప్పుడు జగన్ ప్రభుత్వం నవరత్నాలకు మళ్లిస్తోందని అన్నారు. సబ్‌ప్లాన్ నిధులను కేవలం దళితులు, గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసమే ఖర్చుపెట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఐటీ అధికారుల పేరుతో టోకరా

- రూ.50 లక్షల నగదు, 50 సవర్ల బంగారం స్వాహా
- గుంటూరు ప్రగతినగర్‌లో ఘటన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఆదాయపు పన్ను శాఖ అధికారులమని గుంటూరు ప్రగతి నగర్‌లోని ఓ ఇంట్లో మహిళలను బెదిరించి రూ.50 లక్షల నగదు, 50 సవర్ల బంగారం దోపిడీ చేసిన ఘటన గురువారం సాయంత్రం వెలుగుచూసింది. పోలీసుల కథనం ప్రకారం.. ప్రగతి నగర్‌లో నివాసం ఉంటున్న యర్రంశెట్టి కల్యాణి ఇంటికి కారులో ముగ్గురు వ్యక్తులు వచ్చారు. తాము ఐటీ అధికారులమని చెప్పి ఇంట్లోకి వచ్చి సోదాలు చేశారు. ఆదాయపన్ను చెల్లించకుండా భారీగా బకాయి ఉన్నారంటూ ఆస్తి పత్రాలు, బంగారం, నగదు స్వాధీనం చేసుకున్నారు. గుర్తింపు కార్డులు చూపించాలని కల్యాణి నిలదీయడంతో ఆమెను తుపాకీతో బెదిరించి డబ్బు, బంగారం, ఆస్తి పత్రాలు తీసుకుని ముగ్గురు వ్యక్తులు కారులో పరారయ్యారు. వెంటనే బాధితురాలు పాతగుంటూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తెలిసిన వ్యక్తులే ఈ దోపిడీకి పాల్పడ్డారని పోలీసులు అనుమానిస్తున్నారు. పేదలు నివశించే ఈ కాలనీలో ఇంత పెద్ద మొత్తంలో నగలు, నగదు ఉండటాన్ని పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. నిందితులను పట్టుకునేందుకు క్లూస్ టీమ్‌ను రంగంలోకి దించారు. మూడు పోలీసు బృందాలను ఏర్పాటు చేసినట్టు డిఎస్‌పి సీతారామయ్య తెలిపారు.

ఇన్‌ఛార్జి వైఖరిపై బిజెపి నేతల అసంతృప్తి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్ర బిజెపి ఇన్‌ఛార్జి, కేంద్ర మంత్రి మురళీధరన్‌పై సొంత పార్టీ నేతలే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇటీవల బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షులు కన్నా లక్ష్మీనారాయణ ఆ పార్టీకి రాజీనామా చేయడంతో రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజుపై సొంత పార్టీలోనే అసంతృప్తులు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో సోమువీర్రాజు వైఖరిపై అధిష్టానానికి ఫిర్యాదు చేసేందుకు దాదాపు 30 మంది బిజెపి నేతలు గురువారం ఢిల్లీ వచ్చారు. వారంతా రాష్ట్ర ఇన్‌ఛార్జి, కేంద్ర మంత్రి మురళీధరన్‌ను కలిశారు. సోము వీర్రాజుపై ఫిర్యాదు చేశారు. అయితే రాష్ట్ర ఇన్‌ఛార్జి ఫిర్యాదు వినకుండా ఆయన్ను కలిసిన నేతలకు క్లాస్ పీకారు. ఇంతమంది ఢిల్లీ ఎందుకు వచ్చారని ప్రశ్నించారు. పార్టీలో సమస్యలపై తాను రాష్ట్రానికి వచ్చినప్పుడు మాట్లాడవచ్చుకదా, ఎందుకు ఢిల్లీ వచ్చారని అడిగారు. దీంతో మురళీధరన్ వైఖరిపై నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు.

రెండు రోజుల్లో రాజమండ్రికి వస్తానని, అన్ని సమస్యలూ అక్కడ చర్చిద్దామని నేతలకు మురళీధరన్ తెలిపినట్లు బిజెపి నేతలు తుమ్మల అంజిబాబు, బాలకోటేశ్వరరావు మీడియాకు తెలిపారు. ఇకపై నెలలో రెండు రోజులు రాష్ట్రంలో పర్యటిస్తానని, రాష్ట్ర అధ్యక్షులు మార్పుపై అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని చెప్పినట్లు పేర్కొన్నారు. సోము వీర్రాజు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని, జిల్లా అధ్యక్షులకు సమాచారం ఇవ్వకుండా తొలగించారని, సీనియర్లను పట్టించుకోవడం లేదని చెప్పామన్నారు. మురళీధరన్‌ను కలిసిన బిజెపి నేతల్లో జమ్ముల శ్యామ్ కిషోర్, చిగురుపాటి కుమారస్వామి, ధారా సాంబయ్య, ఉప్పలపాటి శ్రీనివాసరాజు, శ్రీమన్నారాయణ, సుబ్బయ్య, హనుమంతు ఉదయ భాస్కర్ సహా 30 మంది నేతలు ఉన్నారు.

టిడిపిలో కన్నా చేరిక

మొదటి పేజీ తరువాయి

ప్రచారం చేశారని పేర్కొన్నారు. ప్రజావేదికతో జగన్ మొదలు పెట్టిన విధ్వంసం నేడు అన్ని వ్యవస్థలకు పాకిందన్నారు. రాష్ట్రంలో సంపదంతా తన వద్దే ఉండాలనుకునే ఆర్థిక ఉగ్రవాది జగన్ అని, మెడపై కత్తిపెట్టి ప్రజల ఆస్తులు రాయించుకుంటున్నారని అన్నారు. నాణ్యత లేని మద్యం అమ్మి ప్రజల జీవితాలు నాశనం చేశారని పేర్కొన్నారు. గంజాయి విక్రయం పెరిగిందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు దారుణంగా పడిపోయాయని పేర్కొన్నారు. ఐపిసి చట్టం కాకుండా వైసిపి చట్టం అమలవుతోందని విమర్శించారు. తాను సిఎంగా ఉన్నప్పుడు జగన్ పాదయాత్ర చేయలేదా అని నిలదీశారు. తన అనపర్తి సభకు అడ్డంకులు సృష్టించారని, పవన్ కళ్యాణ్‌ను కూడా ఇలాగే ఇబ్బంది పెట్టారని తెలిపారు. ఇప్పటంలో సమావేశానికి స్థలం ఇచ్చారని ఇళ్లు కూల్చివేశారని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత తాడేపల్లిలో జగన్ ఇంటిమీదగా రోడ్డు వెయ్యేలేనా అని ప్రశ్నించారు. తాను ప్రజాచైతన్యం కోసం ప్రయత్నం చేస్తున్నాని, కన్నా స్ఫూర్తితో అందరూ కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మంత్రులు నక్కా ఆనంద్‌బాబు, నిమ్మకాయల చినరాజప్ప, పత్తిపాటి పుల్లారావు, నేతలు వర్ల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి కోసమే బిజెపి నుంచి బయటకు : కన్నా

రాష్ట్ర అభివృద్ధి, రాజధాని అమరావతి అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని బిజెపి నుంచి బయటకు వచ్చానని కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సంక్షేమం అంటే చాక్లెట్ ఇచ్చి నక్లెస్ ఎత్తుకెళ్లడం కాదన్నారు. అన్ని విధాలా అభివృద్ధి చెందిన విశాఖను దోచుకునేందుకే జగన్ రాజధాని అంటున్నారని చెప్పారు.

20 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ప్రజాశక్తి - కడప అర్బన్

ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడుతున్న స్మగ్లర్లపై ఉక్కు పాదం మోపామని అందులో భాగంగా స్మగ్లర్ ఇరగం రెడ్డి దస్తగిరి రెడ్డి (32)ని అరెస్టు చేసినట్లు ఎస్‌పి అన్బురాజన్ పేర్కొన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్మగ్లర్ నుంచి 20 ఎర్రచందనం దుంగలు, 2 కార్లు, రెండు సెల్ ఫోన్స్, వైఫై రూటర్, ఏటీఎం కార్డు, రూ. 2,500 నగదు, రెండు గొడ్డళ్లు స్వాధీనం చేసుకున్నారు. రాయలసీమ జిల్లాల్లో దస్తగిరిరెడ్డిపై సుమారు 36 దొంగతనం, 86 ఎర్రచందనం స్మగ్లింగ్ కేసులు, 2 పీడీ యాక్టులున్నాయని తెలిపారు.

కన్నాకు విలువల్లేవ్

- మంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాజకీయాల్లో కన్నా లక్ష్మీనారాయణకు రాజకీయ విలువలు లేనందునే వరుసగా పార్టీలు మారుతున్నారని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్‌లో పదేళ్లపాటు మంత్రిగా పనిచేసిన కన్నా లక్ష్మీనారాయణ ఆ పార్టీని వీడి బిజెపిలో చేరారని అన్నారు. బిజెపిలో ఉంటూ వైసిపిలో చేరేందుకు ప్రయత్నాలు చేశారని తెలిపారు. బిజెపి అధ్యక్షులుగా ఉన్న కన్నాను ఆ పార్టీ ఎందుకు పక్కన పెట్టిందో ఆయనే సమాధానం చెప్పాలన్నారు. కన్నా చివరకు టిడిపిలో చేరి రాజకీయ భవిష్యత్తు లేకుండా చేసుకున్నారని విమర్శించారు. జనసేనలో చేరేందుకు కూడా బేరం ఆడారని, అది కుదరక టిడిపిలో చేరారని అన్నారు.

మహిళా బ్యాంకులో గోల్‌మాల్

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం మహిళా సహకార బ్యాంకులో భారీ గోల్‌మాల్ జరిగినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మహిళా గ్రూపులకు రుణాలు ఇవ్వడం వారు తిరిగి చెల్లించిన డబ్బులను జమ చేయకుండా ఆ మొత్తాన్ని కొందరు స్వాహా చేసినట్లు సమాచారం. సుమారు రూ.రెండుకోట్ల మేర అవినీతి జరిగినట్లు సమాచారం. ఉన్నతాధికారులకు ఈ విషయం తెలియడంతో సహకార సంఘం అధికారులు ఈ బ్యాంకుపై దృష్టిపెట్టారు. గోప్యంగా సాగుతున్న విచారణలో మరిన్ని వాస్తవాలు బయటకు రానున్నాయి.

అదానీ అవుట్..?



- విశాఖలో 'డేటా సెంటర్' భూ కేటాయింపులపై సర్కారు వెనకడుగు!
- మధురవాడలో 130 ఎకరాల డేటా సెంటర్‌పై సందిగ్ధం
- మార్చి 3న శంకుస్థాపన నిలిపివేత

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

గౌతమ్ అదానీ డొల్ల కంపెనీలపై హిండెన్‌బర్గ్ ఇచ్చిన రిపోర్టు నేపథ్యంలో విశాఖలో అదానీకి జరిపిన భూకేటాయింపులపై ప్రభుత్వం పునరాలోచనలో పడినట్టు తెలుస్తోంది. విశాఖలో మార్చి మూడు, నాలుగు తేదీల్లో గ్లోబల్ ఇన్విస్టిమెంట్ సమ్మిట్ జరుగనున్న దృష్ట్యా అదానీ డేటా సెంటర్‌కు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేయాల్సి ఉంది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఇది వరకే ఖరారు చేశారు. అయితే అంతర్జాతీయంగా అదానీ డొల్ల కంపెనీలపై విమర్శలు రావడంతో శంకుస్థాపనను ప్రభుత్వం రద్దు చేస్తూ నిర్ణయం తీసుకోవడం విశేషం. విశాఖ భూ ప్రాజెక్టుకూ జాతీయ బ్యాంకులో రుణం కోసం దరఖాస్తు చేసుకునే దిశగా పావులు కదుపుతున్నట్లు ఎపిఐఐసి అధికారుల ద్వారా తాజాగా తెలిసింది.

బిజెపి సర్కారు కనుసైగతో రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం పోర్టులు, ఆయిల్ కంపెనీలతో అక్రమ ఒప్పందాలు, భూముల కేటాయింపులతో అనుచిత లబ్ధిని చేకూర్చిన వైనంపై జగన్ సర్కారు తాజాగా బోనులో నిలబడింది. ఇదివరకే విశాఖలోని మధురవాడ సర్వే నెంబరు 409లో 130 ఎకరాలను 'అదానీ గ్రూప్ డేటా ఎనలటిక్స్ సెంటర్ (డిఎసి)' కోసం చేసిన అక్రమ భూ కేటాయింపుల విషయం తాజాగా ఉత్తరాంధ్ర ప్రాంతంలో మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. మధురవాడ, కాపులుప్పాడ వంటి చోట్ల గజం స్థలం రూ.లక్షకు పైగా పలుకుతున్న నేపథ్యంలో రూ.4 వేల కోట్లకు పైగా ఉన్న స్థలాన్ని కేవలం రూ.130 కోట్లుకే కారుచౌకగా అదానీ డేటా సెంటర్ కోసం జగన్ ప్రభుత్వం ఇచ్చేసింది. వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం 2012 సెప్టెంబర్ 14 నాటి జిఒ ఎంఎస్ 571 ద్వారా నోటిపై చేసిన భూ వినియోగ విధానం ప్రకారం చూస్తే ప్రజాప్రయోజనాల కోసం ప్రైవేట్ ఏజెన్సీలు, సంస్థలకు లీజుకు ఇచ్చిన భూమికి సంవత్సరానికి లీజు, అద్దె దాని మార్కెట్ విలువలో 10 శాతం కంటే తక్కువగా ఉండకూడదు. దీని ప్రకారం చూసుకున్నా సరే ఏటా రూ.400 కోట్లును డేటా సెంటర్ నుంచి రాబట్టాల్సి ఉంది. కానీ ప్రభుత్వం రూ.130 కోట్లకు 130 ఎకరాలనూ కేటాయించడం ఏ చట్టం ప్రకారం చేసింది ? సహజ వనరులను ప్రైవేట్ వ్యక్తులకు ఎలా కట్టబెట్టింది ? అన్న ప్రశ్నలకు ఇంతవరకూ రాష్ట్ర ప్రభుత్వం వద్ద సమాధానం లేదు.

ఎపిఐఐసి అధికారులు ఏమంటున్నారంటే..

ఈ నెల 3న అదానీ డేటా సెంటర్‌కు మధురవాడలో 130 ఎకరాల్లో శంకుస్థాపన చేయడానికి ఇదివరకే సన్నాహాలు మొదలయ్యాయని, ఈలోగా ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్, అదానీ వ్యవహారంపై అంతర్జాతీయంగా జరుగుతున్న చర్చ నేపథ్యంలో ఆ కార్యక్రమం విశాఖలో రద్దయిందని సంబంధిత అధికారులు చెబుతున్నారు. వాస్తవానికి ఎన్నికల కోడ్ ఇటీవల అమల్లోకి రాగా రెండు నెలల క్రితమే గ్లోబల్ సమ్మిట్ విశాఖలో నిర్వహిస్తున్న నిర్ణయం జరిగి పనులన్నీ చకచకా సాగిపోతున్నాయి. అదానీ ప్రాజెక్టు మాత్రమే అటకెక్కడం చూస్తే రాష్ట్ర ప్రభుత్వం వెనకడుగు వేసిందన్నది స్పష్టంగా తెలుస్తోంది.

ఎయు విసిపై చర్యలు తీసుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

ఎయు వైస్ ఛాన్సలర్ ప్రసాద్‌రెడ్డిపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఎయును అన్ని విధాల అభివృద్ధి చేసి, విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు ఆలోచన చేయాల్సిన విసి అధికార పార్టీ కార్యకర్త మాదిరిగా ఎమ్మెల్సీ ఓట్ల కోసం ప్రయివేటు సమావేశాలు ఏర్పాటు చేయడం తీవ్ర అభ్యంతరకరమన్నారు. విజయనగరంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విసికి రాజకీయాలపట్ల ఆసక్తి ఉంటే తన బాధ్యతలకు రాజీనామా చేసి సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విసికి వ్యతిరేకంగా ఆందోళన చేసినవారిపై అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటన్నారు. పట్టభద్రులు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదానీ కుంభకోణంపై సుప్రీం కోర్టు పర్యవేక్షణలో ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తోన్న ప్రజా, కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను విడనాడాలని, ఆహార ధాన్యాలపై జిఎస్‌టి ఎత్తేయాలని, జాతీయ ఉపాధి హామీ చట్టానికి నిధులు పెంచాలని తదితర డిమాండ్లతో తమ పార్టీ దేశవ్యాప్తంగా ఈ నెల 22 నుంచి వారం రోజులపాటు నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చిందని తెలిపారు. అందులో భాగంగా విజయనగరం, బొబ్బిలి కేంద్రాల్లో శుక్రవారం నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారయణ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రెడ్డి శంకరరావు, వి.లక్ష్మి, టివి రమణ, పి.శంకరరావు పాల్గొన్నారు.

రహదారి విషయంలో రగడ

- వేటకొడవళ్లతో దాడి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల (నంద్యాల)

రహదారి విషయంలో నెలకొన్న వివాదంలో ఓ వ్యక్తిపై వేటకొడవళ్లతో దాడికి పాల్పడిన ఘటన నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం గొర్విమానిపల్లె గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. గొర్విమానిపల్లి గ్రామం ఎస్‌సి కాలనీలో రహదారి విషయంలో ప్రసాద్‌కు, నారాయణ స్వామికి గత కొద్దిరోజులుగా వివాదం నెలకొంది. ఈ క్రమంలో ప్రసాద్ తన ఇంటి ముందు నిలువు బండలు పాతారు. రహదారిలో బండలు పాతారని ప్రసాద్‌తో నారాయణ స్వామి గొడవపడ్డాడు. ఈ వివాదం కాస్త ఘర్షణకు దారి తీసింది. నారాయణ స్వామిని అంతమొందించాలని ప్రసాద్ పథకం రచించాడు. పెన్నా సిమెంట్ ఫ్యాక్టరీలో విధులు ముగించుకుని గురువారం రాత్రి ఇంటికి వస్తున్న నారాయణస్వామిపై సుంకులమ్మ గుడి వద్ద మరో నలుగురితో కలిసి ప్రసాద్ వేటకొడవళ్లతో దాడికి పాల్పడ్డారు. రోడ్డు పక్కన పడి ఉన్న నారాయణ స్వామిని గ్రామస్తులు గమనించి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉంది. నారాయణ స్వామి భార్య సురేఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముద్దాయిలు రాముడు. ప్రసాద్, శివ రాముడు, శేఖర్, శివ మద్దిలేటిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

పోలీసులను అవమానించడం తగదు

- హోంమంత్రి తానేటి వనిత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో


పోలీసులను కించపరుస్తూ చంద్రబాబు మాట్లాడటం తగదని హోంమంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. గన్నవరం ఘటనలో గాయపడి విజయవాడలోని క్యాపిటల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సిఐ కనకారావును హోంమంత్రి గురువారం పరామర్శించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. పోలీసులపై టిడిపి దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. పోలీసుల రక్షణతోనే అందరికీ భద్రత ఉంటుందన్నారు. అనపర్తిలో సభకు అనుమతులు లేకున్నా ఉద్దేశపూర్వకంగానే పోలీసులను ఇబ్బందులు పెట్టేలా వ్యవహరించారని అన్నారు. లోకేష్ కూడా నిబంధనలు పాటించకుండా ప్రజలకు అసౌకర్యం కలిగేలా ఎక్కడపడితే అక్కడ సభలు పెడుతున్నారని పేర్కొన్నారు. టిడిపి నేత పట్టాభి తనపై థర్డ్ డిగ్రీ జరిగిందంటూ కోర్టులో అబద్ధాలు చెప్పారని అన్నారు. పోలీసులను అవమానించడాన్ని టిడిపి మానుకోవాలని సూచించారు.

పోరాట యోధురాలు కర్రి పార్వతమ్మ కన్నుమూత

- నేడు అంత్యక్రియలు, హాజరుకానున్న బివి.రాఘవులు

ప్రజాశక్తి - అచ్యుతాపురం (అనకాపల్లి)

మహిళా ఉద్యమ నేత, సిపిఎం సీనియర్ నాయకురాలు కర్రి పార్వతమ్మ (84) వయో భారంతో బుధవారం రాత్రి కన్నుమూశారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం తిమ్మరాజుపేట గ్రామంలోని తన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. ఆమెకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. శుక్రవారం స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అంతిమయాత్రలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు పాల్గొననున్నారు. పార్వతమ్మ పార్థివదేహంపై సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు. ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి, ప్రజా సంఘాల నేతలు ఎ.బాలకృష్ణ, కర్రి అప్పారావు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. పార్వతమ్మ భర్త కర్రి నర్సింగరావు కమ్యూనిస్టు నేత. ఆయన చూపిన బాటలోనే ఆమె తుదివరకూ నడిచారు. ఆమె జీవితకాలమంతా ఎర్రజెండాతోనే ఉన్నారు. తిమ్మరాజుపేటలోని తన ఇంటినే కమ్యూనిస్టు ఉద్యమ కేంద్రంగా మలిచారు. రైతు, వ్యవసాయ కూలీలు, మహిళలు, యువజనులు, విద్యార్థులకు పలుసార్లు రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. వీటికి జాతీయ, రాష్ట్ర నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య, మోటూరు హనుమంతరావు, లావు బాలగంగాధరరావు, నండూరి ప్రసాదరావు వంటి ఎందరో నాయకులు హాజరై తరగతులు బోధించారు.



కర్రి పార్వతమ్మ (ఫైల్)

సంపూర్ణ మద్య పాన నిషేధంపై దోబగుంటలో పోరాటం మొదలైందని తెలిసిన వెంటనే గ్రామంలో ఉన్న మద్యం షాపులపై తోటి మహిళలతో కలిసి ఆమె సామూహికంగా దాడి చేశారు. షాపులు మూసేంతవరకూ పోరాటం కొనసాగించారు. మద్యం సేవించిన వారితో ప్రమాణం చేయించి వారిని మద్యపాన నిషేధ పోరాటంలో భాగస్వామ్యం చేసిన ఘనత పార్వతమ్మకే దక్కుతుంది. గ్రామం నుంచి మొదలైన ఆమె పోరాటం మునగపాక, రాంబిల్లి, అచ్యుతాపురం, పరవాడ, యలమంచిలి మండలాల్లోనూ సాగింది. పార్వతమ్మ కులాంతర వివాహాలను ప్రోత్సహించారు. కట్న వేధింపులతో బాధపడుతున్న మహిళలకు అండగా నిలిచారు. రైతు ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు. మహిళా ఉద్యమ నేతలు మల్లు స్వరాజ్యం, మోటూరు ఉదయం, ఎస్.పుణ్యవతిలతో కలిసి పని చేశారు. కుటుంబం యావత్తునూ పోరాటాల్లో భాగస్వాములను చేశారు.

సిపిఎం సంతాపం

విశాఖ జిల్లా సిపిఎం సీనియర్ నాయకులు, మహిళా ఉద్యమ నేత కర్రి పార్వతమ్మ మృతి పట్ల సిపిఎం రాష్ట్ర కమిటీ సంతాపాన్ని వ్యక్తం చేసింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు గురువారం ప్రకటన విడుదల చేశారు. పార్వతమ్మ ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమం నుంచి అతివాద, మితవాద చీలికల అనంతరం సిపిఎం నాయకులుగా నిలిచారని పేర్కొన్నారు. తిమ్మరాజుపేటలోని తన ఇంటినే కమ్యూనిస్టు కేంద్రంగా మలిచి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహి ంచారని, వీటికి జాతీయ, రాష్ట్ర నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య, మోటూరు హనుమంతరావు, లావు బాలగంగాధరరావు, నండూరి ప్రసాదరావు వంటి ఎందరో నాయకులు హాజరయ్యారని వివరించారు. మహిళా జాతీయ నాయకులు మల్లు స్వరాజ్యం, పుణ్యవతి వంటి వారితో కలిసి అనేక మహిళా ఉద్యమాలకు నాయకత్వం వహించారని పేర్కొన్నారు. సారా వ్యతిరేక ఉద్యమాన్ని ఈ ప్రాంతంలో ఉవ్వెత్తున నడిపారని, తన తుదికంటా కమ్యూనిస్టు కార్యకర్తలకు మార్గనిర్దేశకులుగా నిలిచారని వివరించారు. వారి మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

వైద్యానికి భారీ నిధులు

- రూ.20,287 కోట్లతో అధికారుల ప్రతిపాదనలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

వైద్యం కోసం భారీ నిధులు కోరుతూ ఆ శాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మొత్తం బడ్జెట్‌లో దాదాపు పది శాతం వరకు కావాలని వారు ప్రతిపాదించడం గమనార్హం. అయితే ఇందులో కేంద్ర పథకాలకు వచ్చే నిధులను కూడా కలిపి బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు కనిపిస్తోంది. మొత్తమ్మీద తమకు రూ.20,287 కోట్లు కేటాయించాలని వారు కోరుతున్నారు.

తాజా ప్రతిపాదనల్లో అత్యధికంగా వైద్య విద్యకు రూ.9,906 కోట్లు కావాలని అధికారులు ప్రతిపాదించారు. ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ కమిషనరేట్‌కు రూ.4,858 కోట్లు, వైద్య విధాన పరిషత్‌కు రూ.2,477 కోట్లు ప్రతిపాదించగా, అంతంతమాత్రంగానే సాగుతున్న రూ.2,953 కోట్లు కావాలని ప్రతిపాదించడం విశేషం. ఈ మొత్తం ప్రతిపాదనల్లో చేసే వ్యయంపైనా వివరణ సమర్పించారు. మందుల సరఫరాకు రూ.715 కోట్లు వ్యయం చేయాలని భావిస్తున్నారు. ప్రస్తుతం అనేక ఆస్పత్రుల్లో సరైన మందులు లభ్యం కాని పరిస్థితుల్లో ఈ రంగానికి రూ.700 కోట్లకుపైగా కేటాయించాలని కోరడం గమనార్హం. 60-40 వాటా నిధులతో కేంద్ర సహకారంతో అమలుచేసే జాతీయ హెల్త్ మిషన్‌కు రూ.4,094 కోట్లు అవసరమవుతాయని కోరారు. పలు ఆస్పత్రుల్లో సర్జికల్ పరికరాల కొనుగోలుకు రూ.715 కోట్లు, కంటి వెలుగు కార్యక్రమానికి రూ.20 కోట్లు, నవరత్నాల్లోని నాడు-నేడు కార్యక్రమంలో సబ్ సెంటర్ నుంచి బోధనాస్పత్రుల వరకు మౌలిక సౌకర్యాలను మెరుగుపరిచేందుకు రూ.3,639 కోట్లు కావాలని ప్రతిపాదించారు. వైఎస్‌ఆర్ ఆరోగ్య ఆసరా కింద రూ.493 కోట్లు, 108, 104 వాహనాల కోసం రూ.478 కోట్లు అవసరమని ప్రతిపాదించారు.

2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ.14,088 కోట్లను ప్రతిపాదించగా 2022-23లో రూ.15,708 కోట్లను ప్రతిపాదించారు. ఇళా ప్రతియేటా కొంత శాతాన్ని పెంచుతూ ప్రతిపాదనలు పంపించడం అన్ని శాఖలకూ ఆనవాయితీగా మారగా, ఆరోగ్యశాఖ కూడా గతేడాది 13 శాతం పెంపుతో ప్రతిపాదనలు పంపించడం గమనార్హం. ఈ ఏడాది కూడా అదే కోవలో పెంచి అడగడం విశేషం. కేంద్రం నుంచి నిధుల రాక తక్కువగా ఉన్నా, రాష్ట్ర ప్రభుత్వం కూడా కేటాయింపుల కన్నా విడుదల తక్కువగా ఉన్నా.. ప్రతిపాదనలు భారీగా సమర్పించడం గమనార్హం.

ట్విట్టర్‌లో మళ్లీ ఉద్యోగాల కోత!



న్యూఢిల్లీ : ట్విట్టర్‌ను ఎలాన్‌మస్క్ కొనుగోలు చేసిన నాటి నుంచి ఉద్యోగాలు కోతపడుతూనే ఉన్నాయి. ఆ సంస్థ సిఇఒ పరాగ్ అగర్వాల్‌ను ఇంటికి పంపించేసి.. సిఇఒ బాధ్యతలు తీసుకున్న మస్క్ చాలా మంది కీలక సభ్యులపై వేటు వేశారు. కొందరు ఉద్యోగులను తొలగించడంతోపాటు మరికొందరి జీతాల్లో కోత విధించారు. నవంబరు 2022 తర్వాత ట్విట్టర్ ఉద్యోగాల్లో కోత విధించబోమంటూ చెప్పిన ఎలాన్ మస్క్.. ఇప్పటికే రెండు విడతలుగా ఉద్యోగులను తొలగించారు. అమెరికాకు చెందిన వర్జ్ న్యూస్‌వెబ్‌సైట్ వెల్లడించిన వివరాల ప్రకారం... గత వారం సేల్స్, ఇంజినీరింగ్ విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగులను తొలగించారు. దీనిపై కొందరు ఉద్యోగులు నేరుగా ఎలాన్ మస్క్‌కే ఫిర్యాదు చేశారు. తాజాగా ఉద్యోగాల్లో కోత విధించడానికి గల కారణాలేంటో మాత్రం స్పష్టంగా తెలియడం లేదు.

దెందులూరులో ఇద్దరు బాలికల అదృశ్యం

- ఒకరి ఆచూకీ లభ్యం.. మరొకరి కోసం గాలింపు

ప్రజాశక్తి - దెందులూరు (ఏలూరు జిల్లా)

ఏలూరు జిల్లా దెందులూరు మండలంలో ఇద్దరు బాలికల అదృశ్యం కలకలం సృష్టించింది. తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వారిలో ఓ బాలిక ఆచూకీ లభ్యంకాగా, మరో బాలిక కోసం గాలింపు ముమ్మరం చేశారు. దెందులూరు మండలంలోని గోపన్నపాలేనికి చెందిన ఒక బాలిక కాలేజీకి వెళ్లేందుకు ఇంటి నుంచి బయటకు వెళ్లి.. తిరిగిరాలేదు. బంధువులను, స్థానికులను విచారించినా ఆచూకీ లభ్యంకాకపోవడంతో బాలిక తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి విజయవాడ పరిసర ప్రాంతాల్లో బాలిక ఆచూకీని కనుగొన్నారు. అదే మండలంలోని రామారావుగూడెం గ్రామానికి చెందిన మరో బాలిక అదృశ్యమైంది. ఆ బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసు గాలింపు చర్యలు చేపట్టారు.

చేబ్రోలు సబ్ పోస్టాఫీసులో అగ్ని ప్రమాదం

- కంప్యూటర్లు, ఉత్తరాలు, దస్త్రాలు దగ్ధం

ప్రజాశక్తి - ఉంగుటూరు (ఏలూరు జిల్లా)

ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం చేబ్రోలులోని సబ్ పోస్టాఫీసులో గురువారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో కంప్యూటర్లు, దస్త్రాలు, ఫర్నీచర్లు, ఉత్తరాలు కాలిపోయాయి. ఈ ఘటనకు సంబంధించి పోస్టల్ సిబ్బంది తెలిపిన వివరాల మేరకు.. చేబ్రోలులోని సబ్ పోస్టాఫీసులో గురువారం ఉదయం విధులకు హాజరైన సిబ్బంది కార్యాలయం తెరచి కంప్యూటర్లు ఆన్ చేసిన కొద్ది సేపటికే అకస్మాత్తుగా మంటలు వ్యాపించి పొగలు అలుముకున్నాయి. దీంతో కార్యాలయ సిబ్బంది వెంటనే బయటకు వచ్చి అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించారు. ఈలోగా స్థానికులు, పలువురు యువకుల సాయంతో మంటలను అదుపుచేసేందుకు ప్రయత్నించారు. అగ్నిమాపక వాహనం వచ్చే సరికి అగ్ని కీలలు వ్యాపించి కార్యాలయంలోని సామగ్రి కాలిపోయింది. సుమారు రూ.2 లక్షలపైనే నష్టం వాటిల్లిందని పోస్టల్ సిబ్బంది తెలిపారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగిందని ఫైర్ సిబ్బంది ప్రాథమిక అంచనా చేశారు. సంఘటనా స్థలాన్ని ఉంగుటూరు తహశీల్దార్ ఎవి.రమణరావు, పోస్టల్ ఉన్నతాధికారులు సందర్శించి ప్రమాదంపై ఆరా తీశారు. ఇదే ఫోస్టాఫీసు కార్యాలయంలో ఓ గదిలో ఆధార్ నమోదు కేంద్రం కూడా ఉంది.

ఐదోరోజూ నష్టాలే..

ముంబాయి : దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా ఐదోరోజూ నష్టాల్లో ముగిశాయి. గురువారం ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన మార్కెట్లు కాసేపటికే నష్టాల్లోకి జారుకొని, చివరి వరకు తీవ్ర ఒడుదొడుకుల్లో చలించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని వడ్డీరేట్ల పెంపు, అధిక ద్రవ్యోల్బణం వంటి పరిణామాలు సూచీలను కలవరపెట్టాయి.

ఉదయం సెన్సెక్స్ 59,777.64 దగ్గర ఫ్లాట్‌గా ప్రారంభమైంది. ఇంట్రాడేలో 59,960.04- 59,406.31 మధ్య కదలాడింది. చివరకు 139.18 పాయింట్ల నష్టంతో 59,605.80 దగ్గర స్థిరపడింది. నిఫ్టీ 17,620.05- 17,455.40 దగ్గర ట్రేడైంది. చివరకు 43.05 పాయింట్లు నష్టపోయి 17,511.25 వద్ద ముగిసింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 82.68 వద్ద నిలిచింది.

సెన్సెక్స్ 30 సూచీలో యాక్సిస్ బ్యాంక్, ఐటిసి, టాటా మోటార్స్, ఎస్‌బిఐ, టాటా స్టీల్, సన్‌ఫార్మా, మారుతీ, టిసిఎస్, కొటాక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు లాభాల్లో ముగిశాయి. ఏషియన్ పెయింట్స్, ఎల్‌అండ్‌టి, టైటన్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, భారతీ ఎయిర్‌టెల్, పవర్‌గ్రిడ్, ఇన్ఫోసిస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి షేర్లు నష్టపోయిన జాబితాలో ఉన్నాయి.

జి ఎంటర్‌టైన్‌మెంట్ 3.46 శాతం నష్టపోయి రూ.199.20 వద్ద స్థిరపడింది. షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కీలకేతర ఆస్తుల విభజనకు కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ వ్యవహారాలశాఖ అనుమతించింది. దీంతో కంపెనీ షేరు 9.34 శాతం పెరిగి రూ.125.80 వద్ద ముగిసింది.

కొనసాగిన అదానీ గ్రూప్ నష్టాలు

అదానీ గ్రూప్ కంపెనీల షేర్ల నష్టాలు గురువారం కూడా కొనసాగాయి. అదానీ పవర్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ గ్రీన్ ఎనర్జీ ఐదు శాతం కుంగి లోయర్ సర్క్యూట్‌ను తాకాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్ 1.14 శాతం నష్టపోయి రూ.1,388.85 వద్ద స్థిరపడింది. అదానీ పోర్ట్స్ అండ్ సెజ్, అంబుజా సిమెంట్స్ మాత్రం లాభాల్లో ముగిశాయి.

సిబిఐ అఫిడవిట్‌పై జగన్ బదులేది?

- టిడిపి మాజీ ఎమ్మెల్యే బోండా ఉమా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వివేకా హత్యకేసులో సిబిఐ తాజాగా వేసిన అఫిడవిట్‌లోని అంశాలపై సిఎం జగన్ ఏం సమాధానం చెబుతారని టిడిపి మాజీ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు ప్రశ్నించారు. ఆస్కార్ బరిలో నిలిచిన నటుల్ని మించిపోయేలా మొసలికన్నీరు కారుస్తూ కట్టుకథలు చెప్పకుండా నిజాలు ప్రజల ముందు ఉంచాలని తెలిపారు. టిడిపి కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జగన్, అవినాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి ప్రమేయం, ప్రోద్భలంతోనే హత్య జరిగినట్టు తేలిపోయిందన్నారు.

గన్నవరం ఘటనపై ఎస్‌పి అబద్ధాలు : వర్ల రామయ్య

గన్నవరంలో విధ్వంసకాండపై కృష్ణా జిల్లా ఎస్‌పి జాషువా పచ్చి అబద్ధాలు చెబుతున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య విమర్శించారు. అక్కడ జరిగిన దారుణాలన్నీ రక్షకులు, వైసిపి అరాచకశక్తులు సామూహికంగా జరిపినవేనని ఆరోపించారు. ఎంపి రఘురామ కృష్ణరాజును పరీక్షించినట్లు ఆర్మీ ఆస్పత్రిలో పరీక్ష చేయిస్తే తమ పార్టీ నేత కొమ్మారెడ్డి పట్టాభిరామ్‌ను ఎంత దారుణంగా హింసించారో అందరికీ తెలిసేదన్నారు.

నిలిచిన ధాన్యం కొనుగోళ్లు: శ్రీనివాసరెడ్డి

ఖరీఫ్‌లో వరిరైతుల పండించిన ధాన్యం వారిళ్లలోనే మగ్గిపోతుంటే ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లు నిలిపివేయడం దారుణమని టిడిపి రైతు విభాగం అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ఇప్పుడిప్పుడే వరినూర్పిళ్లు మొదలయ్యాయన్నారు. రాష్ట్రంలో 80 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అయితే ప్రభుత్వం 29 లక్షల టన్నులే సేకరించి చేతులెత్తేసిందని పేర్కొన్నారు.

ఎన్ని అడ్డంకులు సృష్టించినా పాదయాత్ర ఆగదు

- అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్‌ఎంపి బోర్డు
- యువగళం పాదయాత్రలో నారా లోకేష్

ప్రజాశక్తి - రేణిగుంట (తిరుపతి జిల్లా)

యువగళం పాదయాత్రకు ఎన్ని అడ్డంకులు సృష్టించినా దూసుకుపోతామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. ప్రజల ఆశీస్సులు ఉన్నంత వరకూ పాదయాత్ర ఆగదని తెలిపారు. యువగళం పేరుతో లోకేష్ చేపట్టిన పాదయాత్ర 25వ రోజుకు చేరుకుంది. గురువారం ఉదయం తిరుపతి జిల్లా రేణిగుంట మండలంలోని జీపాలెం నుంచి ప్రారంభమయ్యింది. గాజులమాండ్యం, నల్లపాలెం, నీలసానిపేట మీదుగా తిరుపతిలోని అంకురా హాస్పటల్ వరకు చేరుకుంది. గాజులమాండ్యంలో ఎస్‌టి యువతతో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకోడానికి యువగళం పాదయాత్ర చేపట్టానని, విద్యార్థులు, ప్రజలు, నిరుద్యోగ యువత సమస్యలను తెలుసుకుంటున్నానని తెలిపారు. ప్రభుత్వం పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తోందన్నారు. ఎవరైనా పాదయాత్రను ఆపడానికి ప్రయత్నిస్తే దండయాత్రగా ముందుకు సాగుతుందన్నారు. రేణిగుంట వై కన్వెన్షన్ హాల్‌లో ఆర్‌ఎంపి సమావేశమయ్యారు. ఆర్‌ఎంపిల సేవలు తనకు తెలుసని, గ్రామాల్లో ప్రజలకు వారు అందించే సేవలు అమూల్యమైనవని తెలిపారు.



పాదయాత్రలో మాట్లాడుతున్న లోకేష్

అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్‌ఎంపి బోర్డు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం యాదవ సామాజిక తరగతులతో మాట్లాడుతూ వైసిపి పాలనలో యాదవుల సంక్షేమం కోసం ఖర్చు చేసింది శూన్యం అన్నారు. పెన్షన్లు, అమ్మఒడి కూడా యాదవుల ఖాతాల్లో రాస్తున్నారన్నారు. ఆదరణ పథకాన్ని నాశనం చేశారని విమర్శించారు. లోకేష్ పాదయాత్ర తిరుపతిలోని అంకురా హాస్పటల్ వరకు చేరుకుంది. రాత్రి అక్కడ ఏర్పాటు చేసిన విడిది కేంద్రంలో ఆయన బస చేశారు. పాదయాత్రలో ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి, మాజీ మంత్రులు అమరనాథ్‌రెడ్డి, పరసారత్నం, మాజీ ఎమ్మెల్యేలు సునీల్‌కుమార్, సుగుణమ్మ, శ్రీకాళహస్తి టిడిపి ఇన్‌ఛార్జ్ బొజ్జల సుధీర్‌రెడ్డి, టిడిపి నాయకులు రావిళ్ల మునిరాజా, చెంచయ్యనాయుడు, చంద్రారెడ్డి, మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

సంపాదకీయం


ముంచుకొస్తున్న మండేకాలం

ఈ సారి వేసవిలో ఉష్ణోగ్రతలు గతం కన్నా ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందన్న సంకేతాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇప్పటికే వివిధ వాతావరణ సంస్థలు, శాస్త్రవేత్తలు ఈ రకమైన హెచ్చరికలు చేశారు. ఫిబ్రవరి నెల పూర్తికాకముందే దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఎండలు మండుతున్నాయి. గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర, కర్ణాటకలో 35 నుండి 39 సెల్సియస్ డిగ్రీల దాకా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లో 40 డిగ్రీలకు ఉష్ణోగ్రత చేరుకోగా, అనేక చోట్ల సాధారణం కన్నా ఐదు నుండి ఆరు డిగ్రీలు ఎక్కువగా నమోదయింది. తెలుగు రాష్ట్రాల్లోనూ ఎండల తీవ్రత పెరిగింది. మార్చి నెల ప్రారంభం కాకుండానే ఈ స్థాయిలో ఎండలు మండటం ఇటీవల సంవత్సరాల్లో ఇదే ప్రథమం. ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న వాతావరణ మార్పుల నేపథ్యంలో ఈ వేసవి ప్రభావం తీవ్రంగానే ఉంటుందన్న నివేదికలు కొంత కాలంగా వస్తూనే ఉన్నాయి. అయినా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో స్పందన కానరావడం లేదు. మండే ఎండలు ముంచుకొచ్చి, చుక్కనీటికి అంగలారుస్తూ వడగాల్పులకు జనం పిట్టల్లా రాలిపోతే కానీ కదలరా? ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోరా? అన్న ప్రశ్నలు సహజంగానే ఉదయిస్తాయి.

వాతావరణ శాస్త్రవేత్తలు, పర్యావరణ నిపుణుల నుండి అందుతున్న వివిధ రకాల అంచనాలతో పాటు, ఈ వేసవికి సంబంధించి ఇప్పటికే మూడు హెచ్చరికలు మన దేశంలోని పరిశోధన సంస్థల నుండి కేంద్ర ప్రభుత్వానికి అందాయి. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చి (ఐసిఎఆర్) దాదాపు వారం రోజుల క్రితం రైతుల కోసం విడుదల చేసిన సూచనలలో ఉష్ణోగ్రతలు భారీగా పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఉష్ణోగ్రతలతో పాటే పసుపుపచ్చ పురుగు కూడా విస్తరించే అవకాశం ఉందని హెచ్చరించింది. వేసవి తీవ్రతకు సంబంధించి ఇది మొదటి హెచ్చరిక కాగా, ఆ తరువాత మూడు రోజులకే ఇండియన్ మెట్రలాజికల్ డిపార్ట్‌మెంట్ (ఐఎండి) అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఉత్తర భారత దేశంలో గోధుమ పంటతో పాటు, ఇతర పంటల ఉత్పత్తి గణనీయంగా తగ్గే అవకాశం ఉందని హెచ్చరించింది. 21న విడుదల చేసిన మరో ప్రకటనలో ఉత్తరభారత దేశంలోని అనేక ప్రాంతాల్లో సాధారణం కన్నా మూడు నుండి ఐదు డిగ్రీలు అదనపు ఉష్ణోగ్రతలు కొద్దిరోజుల పాటు నమోదయ్యే అవకాశం ఉందని, ఆ తరువాత కూడా సాధారణం కన్నా అధిక ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. గత ఏడాది ఇటువంటి పరిస్థితుల కారణంగా ఉత్తరభారత దేశంలో గోధుమల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోయింది. ఫలితంగా మార్కెట్లో గోధుమలకు కొరత ఏర్పడింది. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నయోజన కింద 11 రాష్ట్రాలకు చేయవలసిన గోధుమల సరఫరాను చేయలేక కేంద్ర ప్రభుత్వం చేతులెత్తేసింది. దాదాపుగా అవే పరిస్థితులు పునరావృతమవుతున్నా కేంద్ర ప్రభుత్వంలో ఇంతవరకు చలనం లేకపోవడం బాధ్యతారాహిత్యం కాదా?

దీనికి తోడు ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందన్న హెచ్చరికలు సైతం వెలువడుతున్నాయి. బ్రిటన్ మెట్రలాజికల్ డిపార్ట్‌మెంట్‌తో పాటు, వివిధ అంతర్జాతీయ సంస్థల అంచనాల ప్రకారం ఎల్‌నినో కారణంగా మార్చి-ఏప్రిల్ నెలల మధ్య కాలం నుంచే ఉష్ణోగ్రతలు, వడగాల్పులు తీవ్రతరం కానున్నాయి. భూ తాపం కారణంగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయిన సంవత్సరంగా 2016 ప్రపంచ చరిత్రలో నిలిచిపోయింది. ఎల్‌నినో కారణంగా మళ్ళీ అటువంటి పరిస్థితులే ఏర్పడే అవకాశం ఉందన్న ఆందోళనలు నిపుణుల్లో వ్యక్తమవుతున్నాయి. అంటే రానున్నది కేవలం ఎండాకాలం... మండేకాలం మాత్రమే కాదు! అంతకన్నా గడ్డు కాలం! ఈ నేపథ్యంలో అన్ని రంగాల్లోనూ అవసరమైన ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. తాగునీటి నుండి పశుగ్రాసం సరఫరా వరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలి. ఉపాధి హామీ పథకంలో భాగంగా పనిచేసే కూలీలపై ప్రత్యేక దృష్టి సారించాలి. రోడ్డు పక్కన బతుకులీడ్చే అభాగ్యులను ఆదుకోవడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. చేతులు కాలాక ఆకులు పట్టుకునేదానికన్నా ప్రభుత్వాలు తక్షణమే స్పందించి తగు కార్యాచరణతో ముందుకు రావాలి.

మహనీయుల మాట



కేవలం సమాచారం ఇచ్చేది విద్య కాదు. అందరితో సామరస్యంగా కలిసి జీవించేలా చేసేదే ఉన్నత విద్య.

- రవీంద్రనాథ్ టాగూర్,
విశ్వకవి.

విజ్ఞానపీఠంలో అజ్ఞాన హోమాలా?

విశ్లేషణ



వి. రాంభూపాల్



సైన్స్ రంగంలో పరిశోధనలు చేసి ఈ స్థాయికి చేరుకున్న యూనివర్శిటీ ఉన్నత అధికారులే...మానవ మరణాలకు యాగాలు విరుగుడని భావించే స్థితికి దిగజారితే ఇక సమాజానికి దిక్కెవరు? విద్యను కాషాయీకరణ చేయాలనే బిజెపి, దాని మాతృ సంస్థ ఆర్‌ఎస్‌ఎస్ భావజాల ప్రభావం ఎంత తీవ్రంగా విద్యాలయాల్లోకి చొరబడుతున్నదో అందునా విశ్వవిద్యాలయాల్లోకి ఎంత వేగంగా వస్తున్నదో ఈ ఘటన తెలియచేస్తోంది. బిజెపి బలంగా వున్నచోటే దాని భావజాల ప్రమాదం ఎక్కువగా వుంటుందనుకునే వారికి ఈ పరిణామం ఒక హెచ్చరిక.

అనంతపురం లోని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో గత రెండు నెలల్లో కొందరు ఉద్యోగులు చనిపోయారు. ఈ మరణాలతో వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ ఆవేదన చెందారట! ఈ చావులను అడ్డుకునేందుకు బోధన, బోధనేతర సిబ్బందికి అత్యవసరంగా ఒక సర్క్యులర్ జారీ చేశారు. ఈ నెల 24న యూనివర్శిటీ క్యాంపస్‌లో ధన్వంతరి మహా మృత్యుంజయ యాగం చేద్దాం, అందుకు బోధన ఉద్యోగులు రూ.500, బోధనేతర సిబ్బంది రూ.100 చెల్లించి తమ పేరిట పూజలు చేయించుకోవాలన్నారు. విద్యార్థి సంఘాలు, లౌకిక శక్తులు ప్రశ్నించడంతో రద్దు చేసుకున్నట్లు 23వ తేదీన రిజిస్ట్రార్ ప్రకటించారు. తాత్కాలికంగా యాగ ప్రయత్నాలు రద్దయినా ఈ ఆలోచన ఒక్క వి.సి, రిజిస్ట్రార్‌లకు తట్టినది కాదని, దేశంలో అనేక యూనివర్శిటీలలో జరుగుతున్న ఛాందసవాద భావజాల విస్తృతిలో భాగమని గుర్తించాలి. వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ ఇద్దరూ సైన్స్ విభాగాల్లోనే పిహెచ్‌డిలు చేశారు. వారు సైన్స్ అధ్యాపకులు కూడా. అయినా ఇలా ఎందుకు ఆలోచించారు. దీనికి మూలం దేశంలో గత కొద్ది సంవత్సరాలుగా జరుగుతున్న మతఛాందసవాదుల ప్రయత్నాలు, అధికారంలో వున్న వారి మనసును ఆకట్టుకోగలిగితే...ఎంతటి ఉన్నత పదవులైనా రాత్రికి రాత్రి వచ్చి తమను వరిస్తున్న తీరు ఇందుకు కారణాలు.

తమ వ్యక్తిగత విశ్వాసాలకు యూనివర్శిటీని కేంద్రంగా చేసుకుంటూ వి.సి, రిజిస్ట్రార్‌లు అధికారికంగా ప్రయత్నాలు చేయడం తీవ్ర అభ్యంతరకరం. విజ్ఞాన కేంద్రాలుగా వుండాల్సిన విశ్వవిద్యాలయాలను అజ్ఞాన కేంద్రాలుగా మారుస్తారా? అని విద్యార్థి సంఘాలు, మేధావులు వి.సి ని ప్రశ్నిస్తే, యాగం నిలిపివేసే ప్రసక్తి లేదని, అవసరమైతే యాగానికి అయ్యే ఖర్చంతా తానే భరిస్తానని వి.సి, యాగం నిర్వహించండి మీకు అండగా వుంటామని ఎబివిపి నాయకులు ప్రకటించారు. డబ్బు తనది కావచ్చేమో కాని (అది కూడా ప్రజలు చెల్లించే పన్నుల నుండి వస్తుందని ఆయన గమనించడంలేదు), యాగం నిర్వహించాలనుకుంటున్న స్థలం తనది కాదని, అది ఉన్నత పరిశోధనలకు, భావాలకు, కుల, మత, ప్రాంతీయ సంకుచిత పరిధులకు మించిన విశాల విశ్వవిద్యాలయమనే విషయాన్ని ఆయన మరచిపోయారు. బోధన, పరిశోధన, విస్తరణ అనే మూడు రూపాలుగా పని చేయడం విశ్వవిద్యాలయాల కర్తవ్యమని, ఈ కర్తవ్యాల అమలు, పర్యవేక్షణ బాధ్యతలను చూడాలిగాని, తన వ్యక్తిగత విశ్వాసాల ఆధారంగా యజ్ఞాలు, యాగాలు, బలులు, జాతరలు చేసుకోవడానికి కాదనే విషయాన్ని ఆయన గుర్తించాలి. సైన్స్ రంగంలో పరిశోధనలు చేసి ఈ స్థాయికి చేరుకున్న యూనివర్శిటీ ఉన్నత అధికారులే...మానవ మరణాలకు యాగాలు విరుగుడని భావించే స్థితికి దిగజారితే ఇక సమాజానికి దిక్కెవరు? విద్యను కాషాయీకరణ చేయాలనే బిజెపి, దాని మాతృ సంస్థ ఆర్‌ఎస్‌ఎస్ భావజాల ప్రభావం ఎంత తీవ్రంగా విద్యాలయాల్లోకి చొరబడుతున్నదో అందునా విశ్వవిద్యాలయాల్లోకి ఎంత వేగంగా వస్తున్నదో ఈ ఘటన తెలియచేస్తోంది. బిజెపి బలంగా వున్నచోటే దాని భావజాల ప్రమాదం ఎక్కువగా వుంటుందనుకునే వారికి ఈ పరిణామం ఒక హెచ్చరిక.

శాస్త్రీయ విద్య అందరి హక్కు

మన విద్యావ్యవస్థ ఎలా ఉండాలనేది జాతీయోద్యమంలో ప్రధాన చర్చనీయాంశం. ప్రాచీన కాలంలో విలు విద్య, గురుకుల ఆశ్రమ విద్య కేవలం కొద్దిమంది మాత్రమే పొందే అవకాశం వుండేది. కొద్దిమంది తమ ప్రయోజనాల కోసం బహుజనులను కులాలుగా విడగొట్టి, వ్యక్తిగత జ్ఞానానికి, సమాజ పురోగతికి అనేక శతాబ్దాలుగా ఆటంకంగా నిలిచారు. ఈ పరిస్థితులు కొనసాగాలన్న ఉద్దేశంతోనే బ్రిటిష్ పాలనాకాలంలో తమ పలుకుబడిని వినియోగించి చాలకాలంగా అసంఖ్యాకులను విద్యకు దూరం చేశారు. అయితే వ్యాపారంలో వచ్చే లాభం ముందు అన్ని ఆచారాలు, మూఢనమ్మకాలు పక్కకు పోయినట్లుగానే వీలైనంతమందికి ఎంతో కొంత చదువు నేర్పి తమ వ్యాపారాన్ని, పరిపాలనను విస్తరించాలనుకున్న బ్రిటీష్ పాలకులు క్రిస్టియన్ స్కూళ్ళు, కాలేజీలు ప్రారంభించారు. పురాణ సాంప్రదాయవాదులు ఎంత గగ్గోలు పెట్టినా, శాపనార్థాలు పెట్టినా విద్య కింది వర్గాలకు కొంతమేరకైనా చేరింది. విద్యాభివృద్ధి లేకుండా సమాజ పురోగతి లేదని జాతీయోద్యమ నాయకులు గుర్తించారు. ఈ నేపథ్యం నుండే అందరికి విద్య, విజ్ఞానం, శాస్త్రీయ దృక్పథం అందించాలని రాజ్యాంగంలో ప్రత్యేకంగా పెర్కొనడం జరిగింది. ఆదేశిక సూత్రాల్లో ప్రాథమిక ఉచిత విద్య గురించి, ముఖ్యంగా ఆర్టికల్ 51ఎ హెచ్ లో శాస్త్రీయ విజ్ఞానాన్ని గురించి చాలా స్పష్టంగా చెప్పారు.

1960-70 వరకు అనేక పరిమితులు వున్నప్పటికీ పాఠ్యపుస్తకాల్లో కొద్దిమేరకైనా శాస్త్రీయ సిలబస్‌లు వుండేవి. ప్రపంచవ్యాప్తంగా వున్న పురోగామి భావజాలం, దేశ స్వావలంబనకు శాస్త్రీయ పరిశోధనలు, పెద్ద పెద్ద ప్రాజెక్టుల నిర్మాణం, విద్యుత్, రవాణా, తంతి తపాలా లాంటి అనేక విజ్ఞాన కార్యకాలపాలు ప్రజలను ఉత్తేజితం చేశాయి. వీటన్నింటివల్ల తరాలుగా విశ్వసించిన అశాస్త్రీయ భావాలు ప్రజల నుండి కొద్దిమేరకైనా వెనుకపట్టు పట్టాయి. విజ్ఞానం కొద్దిమంది బుర్రల్లోనే వుండాలని, తమ పెత్తందారీ భూస్వామ్య భావజాలం ఎల్లకాలం కొనసాగాలని భావించే పరాన్నబుక్కు సాంప్రదాయవాదులు ఏదో రూపంలో తమ అజ్ఞాన భావాలను ప్రజలపై రుద్దేందుకు ప్రయత్నిస్తూనే వచ్చారు. భారత ప్రజలు రచించుకున్న రాజ్యాంగం వీరికి ఆటంకంగా నిలిచింది. అందుకే వారు ప్రతినిత్యం ఏదోరూపంలో రాజ్యాంగాన్ని విమర్శిస్తూనో, ధిక్కరిస్తూనో వచ్చారు. ఇలాంటివారికి ఆర్‌ఎస్‌ఎస్ కేంద్రంగా పనిచేసింది. తాము అధికారంలోకి వస్తే 'పాశ్చాత్య ప్రభావాల నుండి పాఠ్యపుస్తకాలను ప్రక్షాళన చేయడం, విద్యను కషాయీకరణ చేయడం' లక్ష్యంగా పెట్టుకున్నారు. తాము సృష్టించుకున్న బిజెపి గతంలో అధికారంలోకి వచ్చిన సమయంలో ఆర్‌ఎస్‌ఎస్ వీరవిధేయుడైన మురళీ మనోహర్ జోషిని మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా నియమించి ఇందుకు తెరలేపింది. 2014 తరువాత విద్యను పూర్తిగా కాషాయీకరణ చేసేందుకు వేగంగా ప్రయత్నిస్తున్నది. 2005 నాటి నేషనల్ కరిక్యులమ్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఎడ్యుకేషన్‌ను పూర్తిగా ఉల్లంఘించి హిందూ జాతీయవాదాన్ని రెచ్చగొట్టేందుకు చరిత్ర పాఠ్యాంశాలతో పాటు మొత్తం విద్యా వ్యవస్థనే మార్చేందుకు సిద్ధమయ్యారు. ఒకవైపు దేశాన్ని ప్రపంచంలోనే సూపర్ పవర్‌గా మారుస్తామనే మాటల గారడీ చేస్తూ 21వ శతాబ్దపు సైన్స్ ఫలాలను సంపూర్ణంగా అనుభవిస్తూ, 18వ శతాబ్దం నాటికి దేశాన్ని తీసుకు వెళ్లాలని బిజెపి పాలకుల ద్వారా ఆర్‌ఎస్‌ఎస్ ప్రయత్నిస్తున్నది.

ఆర్‌ఎస్‌ఎస్ ఎజెండా

మతమూఢత్వం ఎల్లప్పుడూ శాస్త్రవిజ్ఞానానికి విరోధమే. మతమౌఢ్యం విశ్వాసం ఆధారంగా అజ్ఞానాన్ని ఆశ్రయించి అందులోనే జీవించాలనుకుంటే...శాస్త్ర విజ్ఞానం పరిశోధనల ఆధారంగా తాను పురోగమించడమే గాక, అజ్ఞానులను కూడా శాస్త్రీయ మార్గంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తుంది. నేడు కేంద్రంలో అధికారంలో వున్న ప్రధాని పురణాల్లోనే ప్లాస్టిక్ సర్జరీ వుందని, అందుకు వినాయకుడు సాక్ష్యం అన్నారు. మరొక చోట టెస్ట్‌ట్యూబ్ బేబీ ప్రయోగాలకు కౌరవుల పుట్టుకను ఉదహరించారు. హోంమంత్రి రాజనాథ్ సింగ్ 'ప్రఖ్యాత శాస్త్రవేత్త వెర్నర్ హైసెన్‌బర్గ్ అనిశ్చితి సిద్ధాంతం వేదాలపై ఆధారపడింది' అని ప్రకటించారు. విమానాన్ని కనిపెట్టింది జాన్ రైట్ సోదరులు కాదు, మన పురణాల్లోనే పుష్పక విమానం వుందని మరో కేంద్రమంత్రి సెలవిచ్చారు. ఇలా ఒకరిద్దరు కాదని, మాజీ ఉపరాష్ట్రపతి మొదలు అనేకమంది బిజెపి నాయకులు ఇష్టం వచ్చినట్లు అశాస్త్రీయ నిర్ధారణలు చేసి ఇవే నిజమంటున్నారు. ఇది కాదు అన్నవారిని దేశద్రోహులు అంటున్నారు. వీరి ఆలోచనలకు ఊడిగం చేసినవారికి ఉన్నత పదవులు, రిటైర్‌మెంట్ తర్వాత రాజ్యాంగ పదవులు కట్టబెడుతున్నారు. కొన్ని విశ్వవిద్యాలయాల్లో చిలకజోస్యం, జ్యోతిష్యం, మంత్రపూజలను పి.జి కోర్సులుగా ప్రవేశపెట్టారు. బెనారస్ యూనివర్శిటీలో భూత వైద్య సర్టిఫికెట్లు ఇస్తున్నారు. యోగా గురు, ఆధ్యాత్మికవేత్త శ్రీశ్రీ రవిశంకర్‌తో ఐఐటి ఖరగ్‌పూర్ ఇన్‌స్టిట్యూట్‌లో ఒక కార్యక్రమాన్ని నిర్వహించారు. సంస్కృతాన్ని శాస్త్రీయ భాష అని, గో విజ్ఞాన (కౌ సైన్స్) పరిశోధనలు చేయాలని కేంద్ర పాలకులు చెబుతున్నారు.

మృత్యుంజయ యాగం చేయాలని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ అధికారులు ప్రయత్నించడం మొదలూ కాదు, ఆఖరూ కాదు. గతంలో మన ఉమ్మడి రాష్ట్రంలో తెలుగు విశ్వవిద్యాలయంలో ఆచార్య దోణప్ప వైస్ ఛాన్సలర్‌గా వున్న కాలంలో జ్యోతిష్యాన్ని డిగ్రీ, డిప్లమో కోర్సులుగా ప్రవేశపెట్టారు. దీనిపై పెద్ద వివాదం జరిగి చివరకు ప్రముఖ కవి సి.నారాయణరెడ్డి హయాంలో జ్యోతిష్యం నిరూపితమైన శాస్త్రం కాదని తొలగించారు. అప్పుడు కూడా మతతత్వవాదులు అల్లరి చేశారు. ట్రినిటి కాలేజికి చెందిన 'ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది స్టడీ ఆఫ్ సెక్యులరిజం ఇన్ సొసైటీ అండ్ కల్చర్', భారత దేశానికి చెందిన 'సెంటర్ ఫర్ ఎంక్వైరీ' కలిసి దీనిపై పరిశోధన చేశాయి. 130 సంస్థలకు చెందిన 1100 మంది సైంటిస్టుల మీద చేసిన సర్వేని ప్రకటించాయి. ఇందులో 24 శాతం మంది దైవాంశ సంభూతులు వున్నారని, వారు అద్భుతాలు సృష్టిస్తారని, 49 శాతం మంది ప్రార్థనల వల్ల ప్రయోజనం వుంటుందని, 16 శాతం మంది విశ్వాస స్వస్థతపై నమ్మకం వుందని, 14 శాతం మంది వాస్తుపై, మరో 14 శాతం మంది జ్యోతిష్యంపై నమ్మకం వుందన్నారని నివేదిక తెలిపింది. ఇలాంటి సర్వే నివేదికలు చూసేనేమో 'దేశంలో 90 శాతం మంది మూర్ఖులు వున్నారని' జస్టిస్ మార్కండేయ కట్జు ఆవేదన చెందారు.

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో బోధనేతర సిబ్బంది మరణాలకు కారణాలను పక్కదారి పట్టించి పాలకుల ఆశీర్వాదాలు పొందేందుకు అధికారులు మృత్యుంజయ యాగ జపం చేస్తున్నారు. కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయరు. ఏడు నెలలుగా వేతనాలు లేవు. సిబ్బందిపై పని భారం, వేధింపులు పెరిగాయి. అప్పుల ఒత్తిళ్లు, ఆరోగ్యాన్ని కొనలేని పేదరికం వారి చావులకు అసలు కారణాలు కాగా వాటిని పరిష్కరించకుండా యాగాల గురించి మాట్లాడడంలో ఆంతర్యం ఏమిటి? కార్మికుల సమస్యల గురించి ఏనాడూ మాట్లాడని బిజెపి, ఎబివిపి లాంటి సంస్థలు... 'యూనివర్శిటీలో యాగం వద్దు' అనే కనీస రాజ్యాంగ స్ఫూర్తిని సహించలేకున్నాయి. సరస్వతీ పూజలు, విగ్రహాల ఏర్పాటు, జన్మాష్టములు, తల్లిదండ్రులకు పాదాభివందనం లాంటి అనేక ముసుగులతో విద్యాలయాల్లోకి ఆర్‌ఎస్‌ఎస్ చొరబడి చిన్న వయసులోనే విషబీజాలు నాటేందుకు ప్రయత్నిస్తున్నది. విశ్వవిద్యాలయాలను తమ కంబద హస్తాల్లోకి తీసుకోవాలని యుజిసి లాంటి సంస్థల్లో తమ మనుషులను నియమించి వారి ద్వారా ఈ రకమైన యజ్ఞయాగాలు, క్రతువులు చేయిస్తున్నది. రాష్ట్ర పాలకులు ఈ ప్రమాదకరమైన పోకడలను మొగ్గలోనే అడ్డుకోకపోతే ప్రజల ఐక్యతకు, రాజ్యాంగ స్ఫూర్తికి తీరని ద్రోహం చేసినవారవుతారు.

/ వ్యాసకర్త : సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు /

★

బీమా ప్రీమియం - జిఎస్‌టి పోటు

విమర్శ



పి. సతీష్

దేశీయ బీమా రంగ ప్రయోజనాల కోసం బీమా ప్రీమియంపై జిఎస్‌టి భారాన్ని తగ్గించమని లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ (మొత్తం దేశీయ జీవిత బీమా కంపెనీల సమాఖ్య) గత కొన్నేళ్లుగా మొర పెట్టుకుంటున్నా ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఏమాత్రం కరుణించలేదు. తాజా జిఎస్‌టి కౌన్సిల్ సమావేశాల్లో పెన్సిల్ షార్ప్‌నర్లపై మాత్రం జిఎస్‌టిని 18 శాతం నుండి 12 శాతానికి తగ్గించారు. ఏడాదికి లక్షల కోట్ల రూపాయలు బీమా రంగం నుండి ప్రభుత్వానికి పెట్టుబడుల రూపంలో అందుతున్నా, బీమా రంగ విన్నపాలను కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు.

విలాస వస్తువులైన బంగారంపై 3 శాతం, నగిషీ చెక్కిన డైమండ్లపై 0.25 శాతం పన్ను విధిస్తూ, ప్రాణాధార మందులు, ప్రాణవాయువుపై 12 నుండి 18 శాతం జిఎస్‌టి భారమా!! ప్రజలకు సామాజిక భద్రత, ఆరోగ్య బీమా సేవలు అందిస్తున్న బీమా రంగంపై 18 శాతం జిఎస్‌టినా!! ప్రపంచంలో ఏ దేశంలో కూడా సామాజిక భద్రతపై 18 శాతం పన్ను లేదు. ప్రజల పొదుపుపై పన్ను, మందులు, సామాన్యులు వాడే ఆహార పదార్థాలు, వస్తువులపై అధిక జిఎస్‌టి విధించడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి!!

2021-22లో జీవిత బీమా పరిశ్రమ నుండి మొత్తం దేశ ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడులు రూ.49,52,187 కోట్లు కాగా, అందులో ఒక్క ఎల్ఐసి (రూ.36,79,475కోట్లు) వాటా 74.3 శాతం ఉంది. కేంద్ర ప్రభుత్వ సెక్యూరిటీలలో మొత్తం బీమా పరిశ్రమ రూ.18,94,074 కోట్లు పెట్టుబడులు పెట్టగా, అందులో ఎల్ఐసి వాటా రూ.15,40,381 కోట్లు. రాష్ట్ర ప్రభుత్వ సెక్యూరిటీలు, ప్రాజెక్టులలో మొత్తం బీమా పరిశ్రమ రూ.10,79,100 కోట్లు పెట్టుబడులు పెట్టగా, అందులో ఎల్ఐసి వాటా రూ.10,04,957 కోట్లు ఉంది.

ఎల్ఐసి ద్వారానే కేంద్ర ప్రభుత్వానికి ఏటా రూ. లక్షల కోట్ల పెట్టుబడులు అందుతున్నాయి. ప్రభుత్వ అంతర్గత నిధుల సమీకరణలో ఎల్ఐసి వాటా 25 శాతం పైబడి ఉంది. 31 మార్చి 2022 నాటికి ఎల్ఐసి రూ.36 లక్షల కోట్ల పెట్టుబడులను ప్రజా సంక్షేమానికి అందించింది. ఇందులో రూ.26.86 లక్షల కోట్ల పైబడి నిధులను కేంద్ర, రాష్ట్ర సెక్యూరిటీలలో, హౌసింగ్, నీటిపారుదల సౌకర్యాల కల్పన కోసం ఎల్.ఐ.సి కేటాయించింది. 12వ పంచవర్ష ప్రణాళిక కాలంలో (1 ఏప్రిల్ 2012 నుండి 31 మార్చి 2017 వరకు) రూ.14,23,055 కోట్లు కేంద్ర ప్రభుత్వానికి ఎల్.ఐ.సి సమకూర్చింది. 13వ పంచవర్ష ప్రణాళిక కాలంలో (1 ఏప్రిల్, 2017 నుండి 31 మార్చి 2022) దాదాపు రూ.28 లక్షల కోట్ల పెట్టుబడులను కేంద్ర ప్రభుత్వానికి ఎల్ఐసి అందించింది. దేశ అంతర్గత వనరుల సమీకరణలో ఎల్.ఐ.సి వాటా 25 శాతం పైమాటే. 99 శాతం పైబడి క్లెయిమ్‌లను పరిష్కరించడం ద్వారా ఎల్ఐసి ప్రపంచంలోనే మొదటి స్థానంలో నిలిచింది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో ఎల్ఐసి 2 కోట్ల పైబడి క్లెయిమ్స్ చెల్లించి ప్రపంచంలోనే క్లెయిమ్ పరిష్కారంలో అత్యుత్తమ బీమా సంస్థగా పేరొందింది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో దేశీయ జీవిత బీమా పరిశ్రమ 15.87 లక్షల డెత్ క్లయిములు పరిష్కరిస్తే, అందులో ఒక్క ఎల్ఐసి సంస్థనే 13.49 లక్షల డెత్ క్లైములను (రూ.28,408 కోట్ల మొత్తాన్ని) పరిష్కరించింది.

బీమా ప్రీమియమ్‌లపై పన్ను భారాన్ని తగ్గిస్తే ఎల్ఐసి సంస్థ పాలసీదారులకి ఇంకా మెరుగైన ఆర్థిక ప్రయోజనాలు అందించగలదు. పాలసీదారులు కూడా మరింత ఉత్సాహంతో పాలసీలు తీసుకునే అవకాశం ఉంది. 'స్విస్ రే' అనే సంస్థ అంచనాల ప్రకారం 2032 కల్లా భారత్ ప్రపంచంలో 6వ అతి పెద్ద బీమా మార్కెట్‌గా ఎదగనుంది. 2021లో కోవిడ్ మహమ్మారి దెబ్బకు మన దేశంలో 22.5 శాతం ఆరోగ్య బీమా ప్రీమియమ్‌లు పెరిగాయి. 2022లో ఆర్థిక వ్యవస్థ కోవిడ్ తదనంతర పరిస్థితుల నుంచి కోలుకున్నాక, మోటార్ ప్రీమియమ్‌లు సైతం దాదాపు 2.9 శాతం పైబడి పెరిగాయి. మరి ఆరోగ్య బీమాపై, థర్డ్ పార్టీ ప్రీమియంపై 18 శాతం పన్ను భారం మోపడం, ప్రజలు తమకు తాము కల్పించుకునే సామాజిక భద్రతపై భారం వేయడం కాదా!!



2047 కల్లా ప్రతీ పౌరునికి బీమా సౌకర్యం కల్పించాలనే నినాదాన్ని బీమా నియంత్రణ సంస్థ (ఐఆర్‌డిఏ) ఇచ్చింది. ఇది సాకారం కావాలంటే దేశంలో ఉన్న 44 కోట్ల మిల్లెన్నియల్స్ (యువ ఉద్యోగులు)ను జీవిత బీమా పరిశ్రమ ఆకర్షించాలి. మరి అలా జరగాలంటే, బీమా ద్వారా చేసే పొదుపు ఆకర్షణీయంగా ఉండాలి. బీమా పొదుపుపై ఇంతంత భారాలు మోపితే అది సంస్థకూ, పాలసీదారులకు భారం కాదా? సహేతుకమైన అంశంపై ఎవరినైనా ప్రశ్నించే సంస్కృతి మనది. దేశీయ బీమా రంగం నుంచి దేశ సర్వతోముఖాభివృద్ధి పేరుతో ఏడాదికి రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులను జుర్రుకుంటున్న ప్రభుత్వాన్ని 40 కోట్ల పాలసీదారులు నిలదీయాల్సిన అవసరం ఉందా? లేదా? ఎఐఐఇఎ, ఏజెంట్ల సంఘాలు ఇప్పటికే అనేక ఉద్యమాల, పోరాటాల ద్వారా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నాయి. బీమా ప్రీమియంపై అన్యాయంగా మోపుతోన్న జిఎస్‌టి భారం తగ్గించాలని బీమా రంగ ఉద్యోగులు, ఏజెంట్లు, పాలసీదారుల సహకారంతో సమరశీల పోరాటాలు భవిష్యత్‌లో కూడా కొనసాగించవలసి ఉంది.

/వ్యాసకర్త : ఎఐఐఇఎ ఉపాధ్యక్షులు,
సెల్: 9441797900 /

ఇవిగో ఆవులు.. మీ ఇళ్లల్లో కట్టేసుకోండి..!

వ్యాఖ్య

ఆవు చుట్టూ రాజకీయం చేస్తున్న పాలకులారా మీకు నిజంగా వాటిపై ప్రేమ ఉంటే.. 'ఇవిగో ఆవులు.. రండి కౌగిలించుకోండి.. మీ ఇళ్లల్లో కట్టేసుకోండి..' అన్న నినాదాలు.. 'మేము రైతులం.. అక్కర్లేని ఈ పశువుల వల్ల మా జీవితాలు నాశనమౌతున్నాయి. ఆస్తి నష్టపోతున్నాం.. ప్రాణాలు కోల్పోతున్నాం.. ఎన్నాళ్లీ సమస్య? ఇప్పటికైనా పరిష్కరించకపోతే మీ కార్యాలయాలన్నీ పశువులతో నిండిపోతాయి' అంటూ హెచ్చరికలు జారీచేయడం ఇప్పుడక్కడ కనిపిస్తోంది. 'ఆవును చూస్తే భయమేస్తోంది.. వాటి పోషణ అంటేనే వణుకు పుడుతోంది..' అన్న రైతులు ఇప్పుడిలా నినదిస్తున్నారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు..

ఫిబ్రవరి 14న ప్రపంచమంతా ప్రేమికుల రోజు వేడుకల్లో మునిగితేలుతోంది. ఆ రోజే హర్యానా అంబాలా జిల్లా డిప్యూటీ కమిషనర్ కార్యాలయం మునుపెన్నడూ చూడని నిరసనలతో హోరెత్తింది. ఆ రోజు.. వందలాది పశువులు ట్రాక్టర్లతో దిగాయి. 'ఈ పశువులను మీరే రక్షించుకోండి.. ప్రేమికుల రోజు సాక్షిగా ఆవులను కౌగిలించుకోండి అన్న నాయకులారా.. రండి ఇవిగో ఆవులు.. కౌగిలించుకోండి.. మీ ఇళ్లల్లో కట్టేసుకోండి. ఇవి మాకక్కర్లేదు..' అంటూ రెండు గంటలపాటు అంబాలా రైతులు బిగ్గర స్వరాలతో నినదించారు.

హర్యానా వ్యాప్తంగా చాలాచోట్ల రైతులు ముక్తకంఠంతో ఇదే మాట చెబుతున్నారు. ఎందుకంటే- అక్కడ రోడ్ల మీద తిరుగుతున్న ఆవుల వల్ల వాళ్లకు తీవ్ర పంట నష్టం వాటిల్లుతోంది. నాలుగు నెలల నుండి ఇదే పరిస్థితి.. యమునానగర్‌కు చెందిన రైతుల నుండి గతవారం ఆ జిల్లా అధికారులకు ఇటువంటి హెచ్చరికే ఎదురైంది. 'నేను నా పంటను కాపాడుకునేందుకు రాత్రుళ్లు అక్కడే నిద్రిస్తున్నాను. ఈ సమస్య ఎప్పటికీ తీరేది కాదు.. అందుకే ఇక్కడే ఓ ఇల్లు కట్టుకుని ఉండాలనుకుంటున్నాను. మా జీవితం ఇలా తయారైంది. పశువులకు భయపడే రోజులు వచ్చాయి. పాలకులు, ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. పశువులకు ఏమైనా హాని చేస్తే ఎక్కడ మమ్మల్ని చంపేస్తారోనని భయపడి చస్తున్నాం' అంటున్నాడు 50 ఏళ్ల జోగిందర్ సైన్ అనే రైతు.



నర్వానాకు చెందిన దిల్‌బాఘ్ మోర్ (55) అనే రైతు తన 14 ఎకరాల పొలంలో పశువులు పొలంలోకి జొరబడకుండా రాత్రుళ్లు నిద్ర లేకుండా అదే పనిగా కర్ర పట్టుకుని తిరుగుతున్నాడు. అయినా అతని ప్రయత్నం విఫలమైంది. మందలకొలది పశువులు అమాంతం పంటపొలంలోకి దిగాయి. వాటిని తరిమేందుకు పొరుగువారిని పిలిచినా ఫలితం లేకుండా పోయింది. చూస్తుండగానే నాలుగెకరాల పంట ధ్వంసమైంది. వందలాది రైతులందరిదీ ఇదే పరిస్థితి. అందుకే వారంతా ఫిబ్రవరి 8న సమావేశమై ఈ సమస్యను పరిష్కరించమని జిల్లా అధికారులను హెచ్చరించాలనుకున్నారు. 'వారం రోజుల వ్యవధిలో సమస్యను పరిష్కరించకపోతే ఈ పశువులన్నీ అధికారుల ఇళ్లల్లో ఉంటాయ'న్న హెచ్చరికలు జిల్లా కార్యాలయానికి చేరవేశారు. 'ఇది పాలకవర్గం వైఫల్యం. రైతులమైనందుకు మేము శిక్షించబడుతున్నాం. ఇంతటి దుర్భర పరిస్థితుల్లో జీవించలేకపోతున్నాం' అంటూ కోపంతో ఊగిపోతున్నాడు మోర్.

అంతేకాదు, గతేడాది చివర్లో గుజరాత్‌లో వీధి పశువుల సమస్యను పట్టించుకోని పాలక ప్రభుత్వంపై నిరసనతో మల్దారీ సంఘాలు ఆందోళనకు దిగాయి.

'ఓ ఆవు తల్లి.. ఆవు తల్లి..
బిజెపిని నమ్మకు..
త్వరలో దాన్ని ఇంటికి పంపిస్తాం..
బిజెపి ఆవును ప్రేమించడం లేదు..
పశుపోషకులను వ్యతిరేకిస్తుంది..' అంటూ అక్కడి గోడలపై నినాదాలు ప్రత్యక్షమయ్యాయి.

ఉత్తర భారతంలో విచ్చలవిడిగా రోడ్ల మీద తిరిగే ఆవుల బెడద రోజురోజుకూ పెరుగుతోంది. రద్దీగా ఉండే వీధులు, ప్రధాన రహదారులపై అవి బీభత్సం సృష్టిస్తున్నాయి. ట్రాఫిక్ అంతరాయం కలిగి అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. వందలాది ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. 2018 నుంచి 2022 మధ్య కాలంలో వీధుల్లో తిరిగే పశువుల వల్ల 900 మంది పౌరులు చనిపోయారని ఓ నివేదిక స్పష్టం చేస్తోంది.

హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, గుజరాత్ వంటి ఉత్తర భారత రాష్ట్రాల్లో వేలాది మంది రైతులు వందలాది ఎకరాల పంటను నష్టపోవడం అక్కడ సర్వసాధారణం. అయినా ఏనాడూ ఇంతలా ఎదురు తిరగలేదు. పంట నష్టానికి పరిహారం అందకపోయినా ఏరోజూ పశువులను భారం అనుకోని రైతన్నలు ఈ రోజు వాటిని భరించడం కష్టంగా ఉందంటున్నారు. ఆవు పేరుతో మతఘర్షణలు రెచ్చగొట్టి మారణహోమం సృష్టిస్తున్న పాలకుల విధానాలు వారిని అంతలా భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ప్రాంతాలు వేరైనా ఇప్పుడా రైతులందరికీ దేశ నలుమూలల నుంచి మద్దతు రావాలి. పశువులను రక్షించే నెపంతో సాధారణ పౌరుల హక్కులను భక్షిస్తున్న పాలకుల కుయుక్తులకు చరమగీతం పాడాలి.

/ ఫీచర్స్ అండ్ పొలిటిక్స్ /

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ) — **అయోధ్యనగర్ బ్రాంచి : విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా**

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
(RULE 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం. 54) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అయోధ్యనగర్** బ్రాంచి యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (2)కు అనుబంధమైన రూల్ 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత : శ్రీ పిల్వర్ ప్రవీణ్ కుమార్ గారు** చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 32,62,505.42/- (అక్షరాలా ముప్పై రెండు లక్షల అరవై రెండు వేల ఐదు వందల ఐదు రూపాయల నలభై రెండు పైసలు మాత్రమే)** నోటిసు అందిన తేది నుండి వడ్డీతోపాటు 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 26-10-2022న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది. 21-02-2023** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవిలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అయోధ్యనగర్ బ్రాంచి వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం ది. 28-09-2022 నాటికి **రూ. 32,62,505.42/- (అక్షరాలా ముప్పై రెండు లక్షల అరవై రెండు వేల ఐదు వందల ఐదు రూపాయల నలభై రెండు పైసలు మాత్రమే)** + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జికి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుభందమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

శ్రీ పిల్వర్ ప్రవీణ్ కుమార్, తండ్రి : లేటు శ్రీ పిల్వర్ దత్తు గారి పేరిట కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్ మండలం, నిడమానూరు గ్రామ పంచాయితీ, రామాలయం వీధి, డోర్ నెం. 5-23, ఆర్.ఎస్.నెం. 149/5 మరియు 149/9 వద్ద అవిభక్త వాటా 29.65 చ॥గ॥ల విస్తీర్ణంతో కలిపి మొత్తం 692.75 చ॥గ॥ల విస్తీర్ణంలో శ్రీ ఐశ్వర్య ఆర్కేడ్ నందు మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం. టిఎఫ్-1 కి చెందిన 2 బిహెచ్‌కె నివాస ఫ్లాట్. హద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నెం. టిఎఫ్ -2, తూర్పు : కామన్ కారిడార్, పడమర : శూన్యాకాశము, దక్షిణం : శూన్యాకాశము.

తేది : 21-02-2023
స్థలం : విజయవాడ

సం/- అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

IDBI BANK — CIN: L65190MH2004GOI148838

ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్
జోనల్ ఆఫీస్- రిటైల్ రికవరీ, చాపెల్ రోడ్
డి.నెం.5-9-89/1 & 2, పి.బి.నెం.370,
హైదరాబాద్, పిన్-500001, తెలంగాణ

ముందస్తు అమ్మకం - ప్రకటన

ఋణగ్రహీత : మెస్సర్స్ సన్‌రైజ్ టైల్స్ ఎన్ గ్రానైట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు యజమానిరాలు **శ్రీమతి ఇందిరా దేవి నాగినేని,** డి.నెం.52/1/1/1, దివిజ కాంప్లెక్స్, వెటర్నరీ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520008.
ప్రొప్రయిటర్ మరియు హామీదారు : **శ్రీమతి ఇందిరా దేవి నాగినేని,** ఫ్లాట్ నెం.202, మిలిత్ ఎన్‌క్లేవ్, కంభంపాటి వారి వీధి దగ్గర, కరెన్సీ నగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520008.
హామీదారు మరియు తనఖాదారు : **శ్రీమతి సూరపనేని శ్రీదేవి,** 17-318-12, చౌదరిపేట, 17వ వార్డు, కెటిఆర్ కాలేజీ రోడ్డు, గుడివాడ-521301, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్.
హామీదారు : **శ్రీ శ్రీనివాస నాయుడు నాగినేని,** ఫ్లాట్ నెం.202, మిలిత్ ఎన్‌క్లేవ్, కంభంపాటి వారి వీధి దగ్గర, కరెన్సీ నగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520008.

1) పైన తెలిపిన రుణగ్రహీత మరియు తనఖాదారులు మరియు/లేదా హామీదారులు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా **ఐడిబిఐ బ్యాంకు**కు తనఖా పెట్టబడిన దిగువ వివరించిన స్థిరాస్తికి సంబంధించి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్")తో చదవబడు విధంగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("చట్టము") సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ ("ఐడిబిఐ బ్యాంక్")** యొక్క అధీకృత అధికారి (ఎఓ) చర్యలు తీసుకున్నారు.
శ్రీమతి సూరపనేని శ్రీదేవి గారికి చెందిన ఆస్తి : కృష్ణా జిల్లా, గుణదల సబ్ రిజిస్ట్రీ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ, గుణదల, ఆర్.ఎస్.నెం.420 వద్ద గల 242 చ॥గ॥లు లేదా 202.312 చ॥మీ॥లు విస్తీర్ణం గల ఓపెన్ రెసిడెన్షియల్ ఫ్లాట్, భూమి మరియు భవనం యొక్క అమ్మకం దస్తావేజు నెం.1942/2005 తేది.04.05.2005 ప్రకారం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు** :వేమూరి వెంకట కృష్ణ మూర్తి యొక్క ఆస్తి, **పడమర** : 33 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం** : సుంకర పాపారావు యొక్క ఆస్తి, **ఉత్తరం** : మున్సిపల్ రోడ్డు.
పైన చెప్పబడిన ఏకవచన నిర్మాణం మరియు నిర్మాణాలతో కలదు, ప్రస్తుతం మరియు భవిష్యత్తూ రెండింటితో కలిపి
2) దిగువ సంతకముదారు పైన తెలిపిన స్థిరాస్తిని విక్రయించాలని ప్రతిపాదించినారు మరియు ఆ ప్రకారం రూల్స్ లోని రూల్స్ 8(6) నిబంధన ప్రకారం **తేది: 24.01.2023** గల అమ్మకము ప్రకటన రిజిస్టర్ పోస్టు ద్వారా రుణగ్రహీత, హామీదారు మరియు తనఖాదారులకు పంపబడింది. అయితే సదరు నోటీసు గ్రహీతలందరికి అందజేయబడలేదు. అందువలన రూల్స్ లోని 8(5)ని అనుసరిస్తూ ఈ బహిరంగ ప్రకటన జారీ చేయడమైనది.
3) రూల్స్ లోని రూల్ 8(5)లో పేర్కొన్న ఏవేని విధానాలను అనుసరించడం ద్వారా ఈ నోటీసు తేది నుండి 15 రోజుల తరువాత పైన తెలిపిన స్థిరాస్తి అమ్మబడుతుందని గమనించగలరు.
4) అయితే రుణగ్రహీత, హామీదారు మరియు తనఖాదారులకు **ఐడిబిఐ బ్యాంక్** నుంచి రుణగ్రహీతచే వినియోగించుకోబడిన రుణముల నిమిత్తం చెల్లించవలసిన బకాయి మొత్తాలు **తేది.23.01.2023 నాటికి రూ.2,43,54,080.36 పై (అక్షరాల రెండు కోట్ల నలభై మూడు లక్షల యాభై నాలుగు వేల ఎనభై రూపాయల ముప్పై ఆరు పైసలు మాత్రమే)** ఏవేని వ్యయములు ఉంటే వాటితో సహా మరియు చెల్లింపు/వసూలు తేదీ వరకు చక్రవడ్డీతో ఒప్పంద రేట్ల వంతున **తేది: 24.01.2023** నుంచి వర్తింపుతో దానిపై తదుపరి వడ్డీ చెల్లించి పైన తెలిపిన కాలవ్యవధిలోగా పైన తెలిపిన స్థిరాస్తిని తిరిగి స్వాధీనము చేసుకోవలసిందిగా కోరడమైనది.
5) ఒక వేళ రుణగ్రహీత, హామీదారు మరియు తనఖాదారులు ఈ నోటీసు తేదీ నుంచి 15 రోజులలోగా చెల్లించవలసిన బకాయి మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలమైతే, దిగువ సంతకముదారు పైన తెలిపిన స్థిరాస్తి అమ్మకముతో ముందుకుసాగె స్వేచ్ఛ కలిగి ఉంటారు.

ప్రదేశం: హైదరాబాద్, తేది: 23.02.2023 — సం/- అధీకృత అధికారి, ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్

దక్షిణమధ్య రైల్వే
మమ్మల్ని @SCRailwayindia ద్వారా అనుసరించవచ్చు, ద.మ రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చు.

ఇ-వేలం ప్రకటన నం. బిజడ్‌ఎ-14-2022-23
తేది: 22.02.2023
PUB/0193

భారత రాష్ట్రపతి తరపున, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ డివిజన్ వారు ఈ డివిజన్ పై పార్కింగ్ స్టాండ్ & ఎస్‌ఎల్‌ఆర్ లీజింగ్ కాంట్రాక్టుల కొరకు ఐఆర్ఇపిఎస్: www.ireps.gov.in యొక్క 'ఇ-వేలం లీజింగ్' మాడ్యూల్ ద్వారా ఇ-వేలం కొరకు పద్దెనిమిది సం॥లకు పైగా భారత దేశ జాతీయులు మరియు కంపెనీలు/సంస్థల నుండి కోరబడుచున్నవి.
ఇ-వేలం షెడ్యూలు వివరాలు దిగువ విధంగా ఉన్నవి. వేలంలో ఆఫర్‌చేస్తున్న ఆస్తుల వివరాలును ఐఆర్ఇపిఎస్ వెబ్‌సైట్‌లో వీక్షించవచ్చును.

కాంట్రాక్టు విధానం	వేలంలో ఆఫర్‌చేయు లాట్ల నం.లు	వేలం షెడ్యూలు తేది & తెరుచు తేది
పార్కింగ్ స్టాండ్ కాంట్రాక్టు	తాడేపల్లిగూడెం వద్ద పార్కింగ్ స్టాండ్ కాంట్రాక్టు	06/03/2023 at 14.30 hrs
	నిడుదోలు	06/03/2023 at 14.40 hrs
	రైల్వే ఆసుపత్రి, విజయవాడ	06/03/2023 at 14.50 hrs
ఎస్ఎల్ఆర్ లీజింగ్	Train No 12078 - (FSLR1)	04/03/2023 at 11.00 hrs
	Train No 12795 - (FSLR1)	
	Train No 17250 - (FSLR1), (FSLR2), (RSLR1)	
	Train No 17282 - (FSLR1), (FSLR2), (RSLR1)	
	Train No 17255- (FSLR1), (FSLR2), (RSLR1)	
	Train No 17208 - (FSLR1), (RSLR1)	
	Train No 17215- (FSLR1)	
ఎస్ఎల్ఆర్ లీజింగ్	Train No 12743 - (FSLR1)	09/03/2023 at 11.00 hrs
	Train No 12744 - (FSLR1)	
	Train No 12787 - (FSLR1), (RSLR1)	
	Train No 17206 - (FSLR1), (RSLR1)	
	Train No 22702 - (FSLR1)	
	Train No 17221- (FSLR1)	
	Train No 17211- (FSLR1)	
	Train No 12709- (FSLR1)	
	Train No 17231- (FSLR1), (RSLR1)	
ఎస్ఎల్ఆర్ లీజింగ్	Train No 12711- (FSLR2), (RSLR1)	10/03/2023 at 11.00 hrs
	Train No 12713- (FSLR1), (FSLR2), (RSLR1)	
	Train No 12718- (FSLR1), (FSLR2)	
	Train No 12749- (FSLR1), (RSLR1)	
	Train No 17225- (FSLR1), (FSLR2), (RSLR1)	
	Train No17219 - (FSLR1), (RSLR1)	
ఎస్ఎల్ఆర్ లీజింగ్	Train No 12755- (FSLR1), (FSLR2),	11/03/2023 at 11.00 hrs
	Train No 17247- (FSLR1), (FSLR2), (RSLR1)	
	Train No 17330 - (FSLR1), (RSLR1)	
	Train No 17210- (FSLR1), (FSLR2), (RSLR1)	
	Train No 17644 -(FSLR1), (FSLR2), (RSLR1)	

1. ఇ-వేలంలో పాల్గొనుట కొరకు డిజిటల్ సిగ్నేచర్ పొందాల్సిన బాధ్యత బిడ్డరుదారులదే.
2. బిడ్డరుదారు తప్పనిసరిగా ఎస్‌బిఐ లో కరెంట్ అకౌంట్ కలిగియుండవలెను మరియు అది ఐఆర్ఇపిఎస్ లో ఇ-వేలం లీజింగ్ మాడ్యూల్‌తో లింకుచేసి యుండవలెను.
3. ఇ-వేలంలో పాల్గొనుటకు వన్‌టైమ్ ఆన్‌లైన్ సెల్ఫ్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి. అందుకు భారతీయ రైల్వేలలో ఏదేని డివిజన్ యొక్క ఏదేని వేలంలో పాల్గొనుట కొరకు జాగ్రిఫికల్ నిషేధాజ్ఞలు ఉండవు.
4. పై పేర్కొన్న ఇ-వేలం తేదీల పై స్లాట్స్ సమయం ఐఆర్ఇపిఎస్ దరఖాస్తు (www.ireps.gov.in)లో ఇ-వేలం లీజింగ్ మాడ్యూల్ లో అందుబాటులో ఉంటుంది. దయచేసి గమనించండి మరియు దాని అనుసరించి వేలంలో పాల్గొనగలరు.

ఇ-వేలం కాలవ్యవధిలో ఐఆర్ఇపిఎస్ పోర్టల్‌లో ఏవేని హిండ్రెన్స్ కాస్ట్ కొరకు రైల్వే పరిపాలనా విభాగం బాధ్యులు కారు. బిడ్డరుదారులు ఇ-వేలం విధానం మరియు పాల్గొనుటను అర్థం చేసుకొనుటకు ఐఆర్ఇపిఎస్ దరఖాస్తు (www.ireps.gov.in) యొక్క హోమ్ పేజీ యొక్క లెఫ్ట్ నేవిగేషన్ బార్ లో అందుబాటులోని లెర్నింగ్ సెంటర్ ద్వారా యూజర్ మాన్యువల్ ద్వారా ముందుకు సాగవలసిందిగా ఇందుమూలంగా సలహా ఇవ్వబడుచున్నది.

A0285 — సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, విజయవాడ



అడవుల్లో అగ్గి వెనుక...!

ఉష్ణోగ్రతలా? కార్పొరేట్లే తగలబెడుతున్నారా..?

నాసా చిత్రాల్లో వెయ్యి ప్రాంతాలకు పైగా మంటల్లో అడవులు

న్యూఢిల్లీ: అడవులు బాగుంటేనే పర్యావరణానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. కానీ పెరిగిపోతున్న జనావాసాలు.. కార్పొరేట్లకు కావాల్సిన సంపద కోసం పచ్చటి అడవులు కాస్త కరిగిపోతున్నాయి. అటవీ ప్రాంతాల్లో పాలకులు, కార్పొరేట్లతో కుమ్మక్కవ్వటం వల్లే అటవీ సంపద బడా పారిశ్రామిక వేత్తల చేతుల్లోకి వెళ్లి పోతోంది. అడవుల్లో ఉండాల్సిన ఆదివాసీలు, జంతువులేమో కాంక్రీట్ జంగిల్ వైపు చూస్తున్నాయి.

ఇంతకీ నాసా రిపోర్టులో ఏమున్నది..?

భారతదేశంలో ఒక వారంలో వెయ్యికి పైగా అడవి మంటలు నమోదయ్యాయి. ఉష్ణోగ్రతలు సాధారణం కంటే పెరగడంతో, భారతదేశంలోని 12 రాష్ట్రాల్లో.. కేవలం వారం రోజుల్లోనే 1,156 అడవి మంటలు సంభవించాయి,. గాలి నాణ్యత సూచిక గణనీయంగా తగ్గిందని చెబుతున్నా.. దీనివెనుక గద్దల్లాంటి కార్పొరేట్లు ఉన్నారన్నది నిర్వివాదాంశం.గుజరాత్, మహారాష్ట్ర, జార్ఖండ్, పశ్చిమ రాజస్థాన్, గోవా, కోస్తా కర్నాటకతోపాటు మరి కొన్ని రాష్ట్రాల్లో అడవులు విస్తరించి ఉన్నాయి.అడవుల్లోకి వెళ్లాలంటే.. కొన్ని మార్గదర్శకాలు, నిబంధనలు ఉన్నాయి. మోడీ ప్రభుత్వం వచ్చాక అడవులను విధ్వంసించే కార్పొరేట్లకు అనుకూలంగా చట్టాలను చేసింది. అందుకు వీలుగా జీవోలను మార్చేస్తోంది. ఈ నేపథ్యంలో కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు ఉన్న మైనింగ్ సంపదను ఇష్టానుసారంగా తవ్వుకోవటానికి అనుమతులివ్వటమే ఇప్పుడే అడవుల దహనానికి కారణమన్న చర్చ నడుస్తోంది.

అడవుల్లో ఉండాల్సిన జంతువులు జనసావాసాల్లోకి...

అడవుల్లో ఉండాల్సిన ఏనుగులు, పులులు, సింహాలు మైనింగ్ మాఫియా దెబ్బకు జనవాసాల్లోకి వచ్చేస్తున్నాయి. జార్ఖండ్ లో 12 ఏళ్లలో సుమారు 900 మంది ఏనుగుల దాడిలో చనిపోయారంటే నమ్మశక్యం..కాని ఇది నిజం.

ఏనుగు కారిడార్ భూగోళాలు మూడు పొరుగు రాష్ట్రాలైన జార్ఖండ్, ఒడిషా , ఛత్తీస్‌గఢ్ మీదుగా వెళుతున్నాయి. వైల్డ్‌లైఫ్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యొక్క 2017 నివేదిక "రైట్ టు పాసేజ్ ఏనుగు కారిడార్ చుట్టూ పెరుగుతున్న సంఘర్షణ సమస్యను హైలైట్ చేస్తోంది.

నివేదిక ప్రకారం, దక్షిణ పశ్చిమ బెంగాల్‌తో పాటు పక్కనే ఉన్న ఈ మూడు రాష్ట్రాలను కవర్ చేసే మొత్తం 21,000 చదరపు కిలోమీటర్ల భూభాగంలో ఏనుగులు ప్రధానంగా తిరుగుతాయి. 2017 ఏనుగుల గణన ప్రకారం ఈ ప్రాంతంలో 3,128 ఏనుగులు నమోదయ్యాయి. ఇది దేశంలోని ఏనుగుల జనాభాలో కేవలం 10% మాత్రమే. అయినా ఏనుగులతో జరిగిన ఘర్షణలో 45% మానవ మరణాలు ఈ ప్రాంతం నుంచే నమోదు కావటం విశేషం.

ఉత్తర భారతదేశంలో ఏనుగులకు జార్ఖండ్ హాట్‌స్పాట్. గత దశాబ్దంలో, క్రమబద్ధీకరించని బొగ్గు అక్రమ మైనింగ్, మౌలిక సదుపాయాల అభివృద్ధి ఏనుగుల స్వేచ్ఛా సంచారానికి కొత్త సవాళ్లను విసురుతోంది.

రాంచీ యూనివర్సిటీలో పర్యావరణవేత్త , జియాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ నితీశ్ ప్రియదర్శి మాట్లాడుతూ... "హజారీబాగ్, ధన్‌బాద్ , బొకారో వంటి జిల్లాలు సెంట్రల్ జార్ఖండ్ ప్రాంతంలోకి వస్తాయి, ఇక్కడ బొగ్గు మైనింగ్ ప్రబలంగా ఉన్నది . ఇది ఏనుగులకు హాని కలిగిస్తుంది." అని వివరించారు.అవిభక్త బీహార్‌లోని రాష్ట్ర వన్యప్రాణి బోర్డు సభ్యుడిగా ఉన్న దయాశంకర్ శ్రీవాస్తవ కూడా దీన్ని ధ్రువీకరించారు. పాలమూలో ఉన్న శ్రీవాస్తవ మాట్లాడుతూ, "నియంత్రణ లేని మైనింగ్ కార్యకలాపాల కారణంగానే మా ఏనుగులు ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌కు చేరుకుంటున్నాయి." అని పేర్కొన్నారు. ఇప్పుడు అన్ని రాష్ట్రాల్లోనూ మైనింగ్‌కు పాల్పడుతుండటంతో.. జంతువుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని పర్యావరణ వేత్తలు అభిప్రాయపడుతున్నారు.

ప్రాజెక్ట్ ఎలిఫెంట్ యొక్క 15వ స్టీరింగ్ కమిటీ (నవంబర్ 22, 2018) ఒక నివేదికను తయారుచేసింది. ఏనుగుల సంరక్షణకుగాను రాష్ట్రాలు కారిడార్ ఏర్పాటు గురించి తెలియజేయాలని, పర్యావరణ (రక్షణ) చట్టం 1986 ప్రకారం పర్యావరణ సెన్సిటివ్ జోన్ హోదాను లేదా కమ్యూనిటీ రిజర్వ్‌గా ఇవ్వాలని కోరింది. 1972 వన్యప్రాణుల (రక్షణ) చట్టం ప్రకారం.. వైల్డ్ లైఫ్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా భారతదేశంలో ఇటువంటి 101 ఏనుగు కారిడార్లను మ్యాప్ చేసింది. కానీ ప్రయోజనం శూన్యమేనన్న వాదనలు వినిపిస్తున్నాయి.పచ్చటి అడవులు ఉష్ణోగ్రత కారణంగా తగలబడుతున్నవి కొన్నైతే.. ఉద్దేశపూర్వకమైన అక్రమమైనింగ్ వల్ల కార్పొరేట్ల చేతుల్లో కాలి బూడిదవుతున్నవే అనేకం ఉన్నాయి. వందలు కాదు వేల ఎకరాల్లో అడవులు కాలిపోతున్నాయని పర్యావరణవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఇదే తీరున అడవులను నరకడం, దహించడం లాంటివి కొనసాగితే..... పర్యావరణానికే కాదు మానవ మనుగడకే ప్రమాదమనే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది. చివరికి అడవులను కోల్పోతే భవిష్యత్తులో జంతువులను బోన్లలోనో.. జూలలోనే చూసుకునే పరిస్థితులు దాపురించవచ్చు..

పబ్లిక్ నోటీసు

ICICI Bank — **శాఖా కార్యాలయం:** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసూర్, మెయిన్ రోడ్డు, బెంగళూరు-560068.

దిగువ రుణగ్రహీత/లు బ్యాంక్ నుండి వారి ద్వారా రుణాల సౌకర్యాలు అసలు మరియు వడ్డీ తిరిగిచెల్లించుటలో విఫలమైనారు మరియు రుణాలు నాన్-ఫర్‌ఫార్మింగ్ అస్సెట్స్ (ఎన్‌పిఎ) గా వర్గీకరించబడినాయి. వారి చివరిగా తెలిసిన చిరునామాల మీద సెక్షన్ 13 (2) యొక్క సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 క్రింద నోటీసు జారీచేయబడింది, అయినప్పటికీ ఇది తీసుకొనబడలేదు మరియు కావునా పబ్లిక్ నోటీసు ద్వారా వారు ఇక్కడ గమనించవలసిందిగా కోరుతున్నాము.

క్ర. సం	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ హామీదారుడు/(లోను ఖాతా నంబర్) మరియు చిరునామా	సెక్యూర్డ్ అస్సెట్ ఆస్థి చిరునామా/అమలుచేయబడిన ఆస్థి	పంపబడిన నోటీసు తేది/నోటీసు తేది నాటికి బకాయిలు	ఎన్‌పిఎ తేది
1.	షేక్ షకీల/షేక్ బాజి/ఫ్లాట్ నం.జి4 కమల రెసిడెన్సీ పొన్నూరు రోడ్డు, గుంటూరు-522001- **LBGTR00005043844**	లోన్ డాక్యుమెంట్/ఆస్తి డాక్యుమెంట్‌లో వివరించిన ప్రకారం కవర్‌చేయబడిన ఆస్తి మొత్తం ఆ భాగం మరియు ముక్కలు 1012 చ.అడుగులు., ఫ్లాట్ నం.404, డో.నం.1175, 3వ అంతస్తు, చిన్ని మణికంఠ టవర్స్, గుంటూరు, జిఎమ్‌సి గుంటూరు ఉపజిల్లా, డో.నం.19-16-40 వద్ద, గుంటూరు-522001 ఉత్తరం: వర్ఫ్ బోర్డు యొక్క ఆస్తి, దక్షిణం: బాత కోటేశ్వరమ్మ యొక్క ఆస్తి, తూర్పు: రోడ్డు, పడమర: బాత శివరామకృష్ణ శ్రీను ప్రసాద్ యొక్క ఆస్తి.	13/12/2022 Rs. 12,51,258.00/-	24/09/2022
2.	గంధం రవీంద్ర వరప్రసాద్/లోకేష్ కుమార్ గంధం/గంధం ధన్యలక్ష్మి/ డో.నం.13-141, 3వ రోడ్డు, తులసి నగర్ కానూరు, విజయవాడ-520007- **LBVJW00005129243/ LBVJW00005129252**	ఆస్తి యొక్క షెడ్యూల్: కృష్ణాజిల్లా, విజయవాడ, పటమట సబ్ రిజిస్ట్రార్, పెనమలూరు మండలం, కానూరు గ్రామం డిఓ పంచాయితీ, ఆర్.ఎస్.నం.213/4, మూల్యాంకనం నం.2415, బేరింగ్ డో.నం.14-108 లో ఆర్‌సిసి భవనంతో పాటు సైట్ యొక్క విస్తీర్ణం 246-66 చ.గజాలు. (206-23 చ.మీటర్లు.) ఉన్న హద్దులు: తూర్పు: వుయ్యూరు కృష్ణప్రసాద్‌రెడ్డి యొక్క ఆస్తి, దక్షిణం: గద్దె సుబ్బారావు యొక్క ఆస్తి, పడమర: 33 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: అవిర్నేని లక్ష్మిరాజ్యం యొక్క ఆస్తి.	26/12/2022 Rs. 79,22,602.00/-	04/05/2022

నోటీసు సర్వీసు ప్రత్యమ్నాయం కొరకు ముందడగు వేయడమైనది. పై రుణగ్రహీత/లు మరియు వారి హామీదారులు (వర్తించబడతారు) ఈ నోటీసు ప్రచురించిన తేది నుండి 60 రోజులలోపట బకాయిలు చెల్లించవలసిందిగా కోరుతున్నాము లేనియెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం తదుపరిగా మందడగు వేయడంం జరుగుతుంది.

తేది: 24 ఫిబ్రవరి, 2023,
ప్రదేశం: విజయవాడ (గుంటూరు)

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

Chola Enter a better life

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం: 1వ అంతస్తు, 'డేర్ హౌజ్', నెం.2, ఎన్.ఎస్.సి బోస్ రోడ్, చెన్నై -600001.

స్వాధీనత నోటీసు [(అనుబంధం IV) రూల్ 8(1)]

ఏదైతే మెస్సర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువసంతకందారుడు, సెక్యూరిటీజైషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అధికారాలు అధ్యాయనం చేస్తూ, సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోపట దానిపిమ్మట వడ్డీ & సదరు నోటీసులో పేర్కొన్న మొత్తం తిరిగిచెల్లించుటకు రుణగ్రహీతలు (పేరులు & చిరునామా దిగువన పేర్కొనబడినాయి) పిలుస్తూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద దిగువ పేర్కొన్న తేదిన డిమాండ్ నోటీసు జారీచేయబడింది.
రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలమైనారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువుతూ చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద నా అధికారాలు అధ్యాయనం చేస్తూ ఇక్కడ దిగువ వివరించిన ఆస్థిని దిగువసంతకందారుడు స్వాధీనపరుచుకోవడమైనదని ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమైనది. ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకాన్నీ హెచ్చరించడమేమనగా సదరు ఆస్థితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారు ఇక్కడ క్రింద పేర్కొన్న మొత్తం & దానిపిమ్మట వడ్డీ మెస్సర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క చార్జ్‌కు లోబడి జరుపవచ్చును.
సెక్యూర్డ్ అస్సెట్స్ విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు, చట్టంలోని సెక్షన్13 యొక్క సబ్-సెక్షన్ 8 నిబంధనలు అహ్వానించడమైనదని రుణగ్రహీతలు శ్రద్ధ వహించగలరు.

రుణగ్రహీత/లు పేరు మరియు చిరునామా & రుణ ఖాతా నెంబర్	డిమాండ్ నోటీసు తేది	బాకీపడిన మొత్తం	స్వాధీనతా ఆస్థి వివరణ	స్వాధీనతా తేది
Loan A/c. No(s). : HL01GUT000026905 **1. యడ్లపల్లి రజని, 2. అచ్యుత ఎడ్లపల్లి, ఇరువురి నివాసం:** ఫ్లాట్ నం.403, కె. లింగారెడ్డి టవర్స్, ఇండస్ట్రియల్ ఎస్టేట్ గుడి వద్ద, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522034. ఇక్కడ కూడా: 10వ లేన్, అమరావతి రోడ్డు, కె. లింగారెడ్డి టవర్స్, వంశీ కృష్ణ రైస్ మిల్ వెనుక వైపు, గుంటూరు-522007, ఆంధ్రప్రదేశ్.	16.12.2022	**15.12.2022** నాటికి **రూ. 20,12,623/-** (ఇరవై లక్షల పన్నెండు వేల ఆరు వందల ఇరవై మూడు రూపాయలు మాత్రమే)	గుంటూరు జిల్లా, కొరిటేపాడు ఉపజిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ కొరిటేపాడు గ్రామం యొక్క బేరింగ్ డో.నం.134, ఎసి. 3.35 సెంట్లు., ఫ్లాట్ నం.లు. 1,2,3 మరియు విస్తీర్ణం 836.1/4 చ.గజాలు. బయటకు 863.97 చ.గజాలు. "కె. లింగారెడ్డి టవర్స్" ఉన్న హద్దులు: తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్డు 103'-6" చ.అడుగులు., దక్షిణం: ఫ్లాట్ నం.4 73'-3" చ.అడుగులు., పడమర: ఫ్లాట్ల యొక్క ఆస్తి 102'-0" చ.అడుగులు., ఉత్తరం: కె. చిరంజీవి రెడ్డికి చెందిన ఆస్తి 73'-3" చ.అడుగులు. ఈ సరిహద్దుల సైట్ యొక్క పరిధిలో 836.1/4 చ.గజాలు. లేదా 699.2137 చ.మీటర్లు. మరియు అన్నీ సౌలభ్య హక్కులతో పాటు దానిపై అనుబంధాలు., సైట్ యొక్క అవిభక్త మరియు పేర్కొనబడని వాటా యొక్క కొలతలు 41.8125 చ.గజాలు. లేదా 34.9606 చ.మీటర్లు. సైట్ యొక్క మొత్తం నుండి బయటకు మరియు "కె. లింగారెడ్డి టవర్స్" యొక్క 4వ అంతస్తులో ఉన్న ఒక ఫ్లాట్ బేరింగ్ నం.502తో పాటు ప్లింత్ ఏరియా 1060 చ.అడుగులు. ఆర్.సి.సి. (కామన్ ఏరియాలు మరియు ఒక కార్ పార్కింగ్ ఏరియాతో సహా) సైట్ యొక్క పైన వాటా కొరకు నిర్మాణం ఉన్న హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై కి ఆనుకొని ఉన్న 30 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: కామన్ మెట్ల కేస్ మరియు కామన్ కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై. ఈ సరిహద్దులు సదరు "కె.లింగారెడ్డి టవర్స్" యొక్క 4వ అంతస్తులో ఉన్న ఫ్లాట్ బేరింగ్ నం.502 అనగా., పైన స్టిల్ట్, గ్రౌండ్, 1వ, 2వ మరియు 3వ అంతస్తులు మరియు అన్నీ ఉపకరణాలు మరియు కామన్ తో పాటు ఉమ్మడి హక్కులు సౌలభ్య మరియు అనుబంధాలు మొదలైనవి., స్టిల్ట్ ఫ్లోర్‌లో ఒక కార్ పార్కింగ్ ఏరియా కేటాయింపుతో సహా.	22.02.2023

ప్రదేశం: గుంటూరు, ఆంధ్రప్రదేశ్,
తేది: 22.02.2023.

అధీకృత అధికారి,
చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపి - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం పూర్వపు ఆంధ్రాబ్యాంక్ / కార్పొరేషన్ బ్యాంక్ ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇప్పుడు ఈ ఖాతాలు అస్సెట్‌ని రికవరీ బ్రాంచి, విజయవాడ కు బదలాయించబడినది, ఆధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు నోటీసు ఇచ్చి తెలియజేయునదిఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన** దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన **బకాయి మొత్తము** కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ వారిచే** ఇ-వేలం అమ్మకం ద్వారా **ది. 10-03-2023న** ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. **బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది, రిజర్వు ధర, ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.**

1) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) శ్రీమతి కొర్నిపాటి మానస, భర్త : శ్రీనివాసరావు, డి.నెం. 34-524, భవానారుషి నగర్, చిలకలూరిపేట - 522616, గుంటూరు జిల్లా. **2) శ్రీ కొర్నిపాటి శ్రీనివాసరావు,** తండ్రి : నాగ కోటేశ్వరరావు, డి.నెం. 34-524, భవానారుషి నగర్, చిలకలూరిపేట - 522616, గుంటూరు జిల్లా. **3) శ్రీ కొర్నిపాటి రమేష్‌బాబు,** తండ్రి : నాగ కోటేశ్వరరావు, డి.నెం. 34-524, భవానారుషి నగర్, చిలకలూరిపేట - 522616, గుంటూరు జిల్లా.
బకాయి మొత్తం : ది. 15-02-2022 నాటికి రూ. 51,27,063/- (అక్షరాలా యాభై ఒక్క లక్ష ఇరవై ఏడు వేల అరవై మూడు రూపాయలు మాత్రమే) కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : కొర్నిపాటి మానస గారి పేరిట గుంటూరు జిల్లా, చిలకలూరిపేట మున్సిపాలిటీ, బ్లాక్ నెం. 34, పురుషోత్తమపట్నం, డి.నెం. 213/1బి, 211/ఏ వద్ద 118.30 చ॥గ॥ల విస్తీర్ణంలోని భూమి అందలి నిర్మాణంలో ఉన్న సెమి ఫినిష్ రెసిడెన్షియల్ బిల్డింగ్ దానికి చెందిన గ్రౌండ్, ఫస్ట్ మరియు సెకండ్ ఫ్లోర్స్. **హద్దులు : తూర్పు** : మున్సిపల్ బజారు, **దక్షిణం** : జొన్నాదుల భీమేశ్వరరావు, **పడమర** : కప్పగంతు ఆంజనేయశాస్త్రి & ఇతరులు, **ఉత్తరం** : గుద్దంటి రామకృష్ణ గారి స్థలము. (డీడ్ నెం. 6835/2016, తేది : 10-10-2016)

రిజర్వు ధర : రూ. 25,65,000/- ధరావత్తు : రూ. 2,56,500/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

2) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) శ్రీ కొర్నిపాటి రమేష్‌బాబు, తండ్రి : నాగ కోటేశ్వరరావు, డి.నెం. 34-524, భవానారుషి నగర్, చిలకలూరిపేట - 522616, గుంటూరు జిల్లా. **హామీదారు : శ్రీ పంచుమర్తి శ్రీనివాసరావు,** తండ్రి : నరసింహారావు, ఆర్/ఓ. డి.నెం. 34-553, భవానారుషి నగర్, చిలకలూరిపేట - 522616.
బకాయి మొత్తం : ది. 15-02-2022 నాటికి రూ. 33,92,303.81/- (అక్షరాలా ముప్పై మూడు లక్షల తొంభై రెండు వేల మూడు వందల మూడు రూపాయల ఎనభై ఒక్క పైసా మాత్రమే) కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : గుంటూరు జిల్లా, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామం & గ్రామ పంచాయితీ, మల్లినేని ఫంక్షన్ హాల్ దగ్గర, ఎస్.నెం. 491, గణపవరం బ్లాక్ నెం. 9, డి.నెం. 9-11/7 వద్ద 145 చ॥గ॥ల విస్తీర్ణంలోని నివాస భవనం. **హద్దులు : తూర్పు** : బి. పద్మావతి గారి ఆస్తి, **దక్షిణం** : ఎస్. సుబ్బారావు మరియు ఇతరుల ఆస్తి, **పడమర** : వి. రామలక్ష్మి గారి ఆస్తి, **ఉత్తరం** : పంచాయితీ బజారు. (డీడ్ నెం. 7299/2015, తేది : 26-08-2015)

రిజర్వు ధర : రూ. 20,84,000/- ధరావత్తు : రూ. 2,08,400/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

3) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : శ్రీ కొర్నిపాటి శ్రీనివాసరావు, తండ్రి : నాగ కోటేశ్వరరావు, ఆర్/ఓ. డి.నెం. 34-553, భవానారుషి నగర్, చిలకలూరిపేట మున్సిపాలిటీ, గుంటూరు జిల్లా.
బకాయి మొత్తం : ది. 31-07-2018 నాటికి రూ. 25,51,321/- (అక్షరాలా ఇరవై ఐదు లక్షల యాభై ఒక్క వేయి మూడు వందల ఇరవై ఒక్క రూపాయి మాత్రమే) కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : గుంటూరు జిల్లా, చిలకలూరిపేట, భావనారుషి నగర్, డి.నెం. 34/524, సర్వే నెం. 213/1బి వద్ద 168.41 చ॥గ॥ల విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ ప్రాపర్టీ. **హద్దులు : తూర్పు** : బి. హనుమంతరావు గారి ఆస్తి, **దక్షిణం** : మున్సిపల్ బజారు, **పడమర** : డి. వీరయ్య గారి ఆస్తి, **ఉత్తరం** : సి. హెచ్. శ్రీనివాసరావు మరియు ఇతరులకు చెందిన ఆస్తి,

రిజర్వు ధర : రూ. 25,14,000/- ధరావత్తు : రూ. 2,51,400/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

4) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) మెస్సర్స్ వసుంధర కనస్ట్రక్షన్స్, డి.నెం. 6-94, కెనరా బ్యాంక్ ఎటియం ప్రక్కన, ఎన్. హెచ్. 5, ఎస్.ఇ.ఆర్. సెంటర్, ప్రసాదంపాడు, విజయవాడ - 521108 (ఋణగ్రహీత), 2) శ్రీమతి మక్కపాటి వెంకటలక్ష్మి, భర్త : శివానందశాస్త్రి, డి.నెం. 6-71, లక్ష్మి శ్రీనివాస రెసిడెన్సీ, దేవి ప్లాజా రోడ్డు, ఎస్.ఇ.ఆర్. సెంటర్, ప్రసాదంపాడు, విజయవాడ - 521108. 3) శ్రీమతి దండిభొట్ల కాంచనలత, భర్త : సత్య శివ శంకర సుబ్రహ్మణ్య స్వామీజి, డి.నెం. 7-91/1, పాల బజారు దగ్గర, ప్రసాదంపాడు, విజయవాడ - 521108. 4) శ్రీమతి తాతినేని హేమకుమారి, భర్త : పద్మాకర్‌రావు, డి.నెం. 4-138, పెనమలూరు, కృష్ణా జిల్లా - 521139. 5) శ్రీ దండిభొట్ల సత్య శివ శంకర సుబ్రహ్మణ్య స్వామీజి, డి.నెం. 7-91/1, పాల బజారు దగ్గర, ప్రసాదంపాడు, విజయవాడ - 521108. 6) శ్రీ మందాడి రామకృష్ణ అవధాని, తండ్రి : జగన్నాధశాస్త్రి, డి.నెం. 13-212/4, సీతానగరం, తాడేపల్లి - 522250. 7) శ్రీమతి మందాడి దుర్గా రామకృష్ణ, భర్త : రామకృష్ణ అవధాని, డి.నెం. 13-212/4, సీతానగరం, తాడేపల్లి - 522250. (తనఖాదారులు - కో -ఆబ్లిగెంట్స్ - హామీదారులు)
బకాయి మొత్తం : ది. 31-03-2021 నాటికి రూ. 1,55,60,783.80/- (అక్షరాలా ఒక కోటి యాభై ఐదు లక్షల అరవై వేల ఏడు వందల ఎనభై మూడు రూపాయల ఎనభై పైసలు మాత్రమే) కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : ఆస్తి నెం. 1 : శ్రీ మందాడి రామకృష్ణ అవధాని గారి పేరిట కృష్ణా జిల్లా, ఆగిరిపల్లి మండలం, వట్టిగుడిపాడు గ్రామం, ఎల్.పి.నెం. 92/2013/ఆర్, ఆర్.ఎస్.నెం. 267 వద్ద ఫ్లాట్ నెం. 61కి చెందిన ఆస్తి. **హద్దులు : తూర్పు** : విజయవాడ నుండి నూజివీడు రోడ్డు, **పడమర** : ఫ్లాట్ నెం. 60కి చెందిన ఆస్తి, **ఉత్తరం** : 40 అ॥ వెడల్పు రోడ్డు, **దక్షిణం** : ఫ్లాట్ నెం. 62కి చెందిన ఆస్తి. **మొత్తం 441.20 చ॥గ॥లు.**

రిజర్వు ధర : రూ. 65,78,000/- ధరావత్తు : రూ. 6,57,800/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఆస్తి నెం. 2 : శ్రీమతి మందాడి దుర్గా రామలక్ష్మి గారి పేరిట కృష్ణా జిల్లా, గన్నవరం గ్రామం, దగ్గరి డోర్ నెం. 12-84, ఆర్.ఎస్.నెం. 154/1 వద్దగల ఫ్లాట్ నెం. 120కి చెందిన ఆస్తి. **హద్దులు : తూర్పు** : 40 అ॥ వెడల్పు రోడ్డు, **పడమర** : ఫ్లాట్ నెం. 91కి చెందిన ఆస్తి, **ఉత్తరం** : ఫ్లాట్ నెం. 121 కి చెందిన ఆస్తి, **దక్షిణం** : ఫ్లాట్ నెం. 119కి చెందిన ఆస్తి. **మొత్తం 209 చ॥గ॥లు.**

రిజర్వు ధర : రూ. 37,92,000/- ధరావత్తు : రూ. 3,79,200/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఆస్తి నెం. 3 : శ్రీమతి తాతినేని హేమకుమారి గారి పేరిట కృష్ణా జిల్లా, పెనమలూరు మండలం, జడ్.పి. హైస్కూల్ దగ్గర, దగ్గరి డోర్ నెం. 4-194, ఆర్.ఎస్.నెం. 221 వద్ద గల అర్బన్ ల్యాండ్. **హద్దులు : తూర్పు** : పంచాయితీ బజారు, **దక్షిణం** : సి. హెచ్. వెంకటేశ్వరరావు & పి. నాగేశ్వరరావు గార్లకి చెందిన ఆస్తి, **పడమర** : వెంకట్రాయమ్మ గారి ఆస్తి, **ఉత్తరం** : వలివెల్ల రామారావు గారి ఆస్తి. **మొత్తం 608.29 చ॥గ॥లు.**

రిజర్వు ధర : రూ. 13,23,000/- ధరావత్తు : రూ. 1,32,300/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఆస్తి నెం. 4 : శ్రీ దండిభొట్ల సత్య శివ శంకర సుబ్రహ్మణ్య స్వామీజి గారి పేరిట కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్ మండలం, ప్రసాదంపాడు గ్రామం, బి.యం.పి.ఎస్. రోడ్డు చివర, గోవిందరాజులువారి అగ్రహారం 3వ లైన్, డోర్ నెం. 7-90/1, ఆర్.ఎస్.నెం. 76 వద్ద గల భూమి అందలి బిల్డింగ్. **హద్దులు : తూర్పు** : శ్రీ గూడవల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు గారి ఆస్తి, **పడమర** : 15 అ॥ వెడల్పు రోడ్డు, **ఉత్తరం** : శ్రీ మీగడ శ్రీనివాసరావు గారి ఆస్తి, **దక్షిణం** : గోవిందనారాయణ లక్ష్మి రాజులు ఇతరులకు విక్రయించిన ఆస్తి. **మొత్తం 160.3 చ॥గ॥లు.**

రిజర్వు ధర : రూ. 13,58,000/- ధరావత్తు : రూ. 1,35,800/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఆస్తి నెం. 5 : శ్రీ దండిభొట్ల సత్య శివ శంకర సుబ్రహ్మణ్య స్వామీజి గారి పేరిట కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్ మండలం, ప్రసాదంపాడు గ్రామం, బి.యం.పి.ఎస్. రోడ్డు చివర, గోవిందరాజులువారి అగ్రహారం 3వ లైన్, అసిస్ట్ నెం. 2446, డోర్ నెం. 7-91/1/2, ఆర్.ఎస్.నెం. 76 వద్ద గల భూమి అందలి బిల్డింగ్. **హద్దులు : తూర్పు** : శ్రీ కె. చిదంబరరావు మరియు ఇతరులు, ఇతరులకు విక్రయించిన ఆస్తి, **పడమర** : 15 అ॥ వెడల్పు రోడ్డు, **ఉత్తరం** : కంటె రమేష్ గారి ఆస్తి, **దక్షిణం** : శ్రీ జి.వి. సుబ్బలక్ష్మి & ఇతరులు, ఇతరులకు విక్రయించిన ఆస్తి. **మొత్తం 121 చ॥గ॥లు.**

రిజర్వు ధర : రూ. 97,32,000/- ధరావత్తు : రూ. 9,73,200/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

5) ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) : 1) శ్రీ జాన్ రాయలు ఏటుకూరి, ఫ్లాట్ నెం. జిఎఫ్ఎల్, కొండెల అపార్ట్‌మెంట్స్, 1వ లైన్, లయన్స్ క్లబ్ హాస్పిటల్ వెనుక, లక్ష్మీపురం, గుంటూరు - 522006. **2) శ్రీ ఆవుల శంకరరావు,** తండ్రి : వెంకటేశ్వర్లు, డి.నెం. 4-471, యం.ఆర్.ఓ. ఆఫీస్ ఎదురు, శర్మ సర్వీస్ స్టేషన్, (హెచ్‌పి పెట్రోల్ పంప్), పెద్దకాకాని, గుంటూరు జిల్లా - 522509. **3) శ్రీమతి ఆవుల రేవతి లత**, భర్త : శంకరరావు, 15-9-87, 5వ లైన్, వినోభ నగర్, గుంటూరు - 522002. **4) శ్రీ కాంతిలాల్ పటేల్ పోకర్,** 7-1-68/69/జి1, డి.కె రోడ్డు, అమీర్‌పేట, హైదరాబాద్. **5) శ్రీ శౌరి రాయల్ ఏటుకూరి,** తండ్రి : ప్రకాశం, ఫ్లాట్ నెం. 504, తులసి హైట్స్, డి.నెం. 7-39, రామ్ చర్చ్ రోడ్డు, ఏటుకూరు, గుంటూరు జిల్లా. **6) శ్రీమతి ఏటుకూరి మారతమ్మ,** భర్త : శౌరి రాయలు ఏటుకూరి, ఫ్లాట్ నెం. 504, తులసి హైట్స్, డి.నెం. 7-39, రామ్ చర్చ్ రోడ్డు, ఏటుకూరు, గుంటూరు జిల్లా. **సిసి టు : మెస్సర్స్ గుంటూరు మల్టీ ప్యాకేజింగ్ ప్రై.లి. (ఋణగ్రహీత : ఇప్పుడు ఎన్‌సిఎల్‌టి లో లిక్విడేషన్ ప్రొసీడింగ్స్ జరుగుతున్నవి) గౌ॥ లిక్విడేటర్ : శ్రీ శివ సాయి హరి భాస్కర నేటి, డి.నెం. 2-22/146, డిఎల్ 40, శ్రీరామ్ పనోరమ హిల్స్, మధురవాడ, విశాఖపట్టణం - 530045 (ఏపి)**
బకాయి మొత్తం : ది. 08-04-2021 నాటికి రూ. 2,43,39,987.57/- (అక్షరాలా రెండు కోట్ల నలభై మూడు లక్షల ముప్పై తొమ్మిది వేల తొమ్మిది వందల ఎనభై ఏడు రూపాయల యాభై ఏడు పైసలు మాత్రమే) ది. 01-04-2021 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు (ఏటుకూరు) :1) శ్రీ ఏటూకూరి శౌరి రాయల్ గారి పేరిట గుంటూరు, కొత్త గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, ఏటుకూరు గ్రామం, దగ్గర డోర్ నెం. 20-11, డి.నెం. 86, ఫ్లాట్ నెం. 10 నందు 143.11 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలమునకు **హద్దులు : తూర్పు** : ఫ్లాట్ నెం. 11, ఇ. వరమ్మ గారికి చెందిన ఆస్తి, **దక్షిణం** : ఫ్లాట్ నెం. 9 కి చెందిన ఆస్తి, **పడమర** : 15 అ॥ వెడల్పుగల రోడ్డు, **ఉత్తరం** : కొనతం శ్రీనివాసరావు & ఇతరుల ఆస్తి.
2) శ్రీ ఏటూకూరి శౌరి రాయల్ గారి పేరిట గుంటూరు, కొత్త గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, ఏటుకూరు గ్రామం, డి.నెం. 86/బి, ఫ్లాట్ నెం. 18 మరియు 19 నందు 143.33 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలమునకు **హద్దులు : తూర్పు** : బి. అంకమ్మ గారి ఆస్తి, **దక్షిణం** : 18 అ॥ వెడల్పుగల రోడ్డు, **పడమర** : ఎ. విజయ్‌కుమారి గారి ఆస్తి, **ఉత్తరం** : సి. వెంకట శివ కుమార్ మరియు ఇతరుల ఆస్తి
3) శ్రీమతి ఏటూకూరి మారతమ్మ గారి పేరిట గుంటూరు జిల్లా, కొత్త గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, ఏటుకూరు గ్రామం, దగ్గరి డి.నెం. 20-11, డి.నెం. 86, ఫ్లాట్ నెం. 11 నందు 148.22 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలమునకు **హద్దులు : తూర్పు** : 20 అ॥ వెడల్పుగల రోడ్డు, **దక్షిణం** : ఫ్లాట్ నెం. 12 కి చెందిన ఆస్తి, **పడమర** : ఫ్లాట్ నెం. 10 మరియు ఇ. శౌరి రాయల్ కి చెందిన ఆస్తి, **ఉత్తరం** : కొనతం శ్రీనివాసరావు మరియు ఇతరుల ఆస్తి.

రిజర్వు ధర : రూ. 21,74,000/- ధరావత్తు : రూ. 2,17,400/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

1) ఆస్తి వివరములు (బుడంపాడు) : ఐటమ్ -1 : శ్రీ ఆవుల శంకరరావు గారి పేరిట బూడపాడు గ్రామం, డి.నెం. 286/ఎ, 287, 286/బి నందు 400 చ॥గ॥ల విస్తీర్ణములోని ఖాళీ నివాస స్థలమునకు **హద్దులు : తూర్పు** : డొంకరోడ్డు, **దక్షిణం** : ఆవుల శంకరరావు మరియు రేవతి లత గార్ల ఆస్తి, **పడమర** : ఐటమ్ నెం. 2 కి చెందిన ఆస్తి, **ఉత్తరం** : ఆవుల శంకరరావు మరియు రేవతి లత గార్ల ఆస్తి.
ఐటమ్ -2 : శ్రీ ఆవుల శంకరరావు గారి పేరిట బూడపాడు గ్రామం, డి.నెం. 286/ఎ, 287, 286/బి నందు 400 చ॥గ॥ల విస్తీర్ణములోని ఖాళీ నివాస స్థలమునకు **హద్దులు : తూర్పు** : ఐటమ్ నెం. 1 ఆస్తి, **దక్షిణం** : ఆవుల శంకరరావు మరియు రేవతి లత గార్ల ఆస్తి, **పడమర** : ఐటమ్ నెం. 3 కి చెందిన ఆస్తి, **ఉత్తరం** : ఆవుల శంకరరావు మరియు రేవతి లత గార్ల ఆస్తి.
ఐటమ్ -3 : శ్రీ ఆవుల శంకరరావు గారి పేరిట బూడపాడు గ్రామం, డి.నెం. 286/ఎ, 287, 286/బి నందు 200 చ॥గ॥ల విస్తీర్ణములోని ఖాళీ నివాస స్థలమునకు **హద్దులు : తూర్పు** : ఐటమ్ నెం. 2 ఆస్తి, **దక్షిణం** : ఆవుల శంకరరావు మరియు రేవతి లత గార్ల ఆస్తి, **పడమర** : యం. రమాదేవికి చెందిన ఆస్తి, **ఉత్తరం** : ఆవుల శంకరరావు మరియు రేవతి లత గార్ల ఆస్తి.
2) ఐటమ్ -1 : శ్రీ ఆవుల శంకరరావు మరియు శ్రీమతి ఆవుల రేవతి లత గార్ల పేరిట బూడపాడు గ్రామం, సర్వీస్ రోడ్డు, ఆశోక్ లేలాండ్ సర్వీస్ సెంటర్ దగ్గర, డి.నెం. 286/ఎ, 287, 286/బి నందు 250 చ॥గ॥ల విస్తీర్ణములోని ఖాళీ నివాస స్థలమునకు **హద్దులు : తూర్పు** : డొంక రోడ్డు, **దక్షిణం** : ఎ. శంకరరావు మరియు ఎ. రేవతి లత గార్ల ఆస్తి, **పడమర** : ఐటమ్ నెం. 2 ఆస్తి, **ఉత్తరం** : యం. రమాదేవి గారి ఆస్తి.
ఐటమ్ -2 : శ్రీ ఆవుల శంకరరావు మరియు శ్రీమతి ఆవుల రేవతి లత గార్ల పేరిట బూడపాడు గ్రామం, సర్వీస్ రోడ్డు, ఆశోక్ లేలాండ్ సర్వీస్ సెంటర్ దగ్గర, డి.నెం. 286/ఎ, 287, 286/బి నందు 250 చ॥గ॥ల విస్తీర్ణములోని ఖాళీ నివాస స్థలమునకు **హద్దులు : తూర్పు** : ఐటమ్ నెం. 1 ఆస్తి, **దక్షిణం** : ఎ. శంకరరావు మరియు ఎ. రేవతి లత గార్ల ఆస్తి, **పడమర** : యం. రమాదేవి గారి ఆస్తి, **ఉత్తరం** : యం. రమాదేవి గారి ఆస్తి,
3) ఐటమ్ -1 : శ్రీ ఆవుల శంకరరావు మరియు శ్రీమతి ఆవుల రేవతి లత గార్ల పేరిట బూడపాడు గ్రామం, సర్వీస్ రోడ్డు, ఆశోక్ లేలాండ్ సర్వీస్ సెంటర్ దగ్గర, డి.నెం. 286/ఎ, 287, 286/బి నందు 250 చ॥గ॥ల విస్తీర్ణములోని ఖాళీ నివాస స్థలమునకు **హద్దులు : తూర్పు** : డొంక రోడ్డు, **దక్షిణం** : ఎ. శంకరరావు ఆస్తి, **పడమర** : ఐటమ్ నెం. 2 ఆస్తి, **ఉత్తరం** : ఆవుల శంకరరావు & ఆవుల రేవతి లత గార్ల ఆస్తి.
ఐటమ్ -2 : శ్రీ ఆవుల శంకరరావు మరియు శ్రీమతి ఆవుల రేవతి లత గార్ల పేరిట బూడపాడు గ్రామం, సర్వీస్ రోడ్డు, ఆశోక్ లేలాండ్ సర్వీస్ సెంటర్ దగ్గర, డి.నెం. 286/ఎ, 287, 286/బి నందు 250 చ॥గ॥ల విస్తీర్ణములోని ఖాళీ నివాస స్థలమునకు **హద్దులు : తూర్పు** : ఐటమ్ నెం. 1 ఆస్తి, **దక్షిణం** : ఎ. శంకరరావు కి చెందిన ఆస్తి, **పడమర** : యం. రమాదేవికి చెందిన ఆస్తి, **ఉత్తరం** : ఎ. శంకరరావు & ఎ. రేవతి లత గార్ల ఆస్తి.

రిజర్వు ధర : రూ. 1,00,00,000/- ధరావత్తు : రూ. 10,00,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

6) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : శ్రీ పడిదపు వెంకటరామయ్య, డోర్ నెం. 1-323, అమర్‌రెడ్డి నగర్, ఉండవల్లి గ్రామం, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522501. **2) శ్రీమతి షేక్ సైదాని,** భర్త : పి. వెంకటరామయ్య, డోర్ నెం. 1-323, అమర్‌రెడ్డి నగర్, ఉండవల్లి గ్రామం, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522501.
బకాయి మొత్తం : ది. 31-05-2019 నాటికి రూ. 32,72,731.23/- (అక్షరాలా ముప్పై రెండు లక్షల డెభ్బై రెండు వేల ఏడు వందల ముప్పై ఒక్క రూపాయి ఇరవై మూడు పైసలు మాత్రమే) కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : గుంటూరు జిల్లా, తాడేపల్లి, ఉండవల్లి, జామ ఆయిల్ తోట దగ్గర, డోర్ నెం. 3-625/28 వద్ద 90.55 చ॥గ॥ ల విస్తీర్ణంలోని నివాస భవనము. **హద్దులు : తూర్పు** : 12 అ॥ జాయింట్ రోడ్డు, **దక్షిణం** : పిడబ్ల్యూడి మార్జిన్ భూమి, **పడమర** : కటికిరెడ్డి సూర్యనారాయణ గారికి విక్రయించిన ఆస్తి, **ఉత్తరం** : కటికిరెడ్డి సూర్యనారాయణ గారికి విక్రయించిన ఆస్తి,

రిజర్వు ధర : రూ. 31,68,800/- ధరావత్తు : రూ. 3,16,880/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

7) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) మెస్సర్స్ స్నేహ ఆగ్రో ఇండస్ట్రీస్, ప్రొ॥ దుగ్గింపూడి మల్లిఖార్జునరెడ్డి, తండ్రి : శివ రామిరెడ్డి, డి.నెం. 11-10, చెల్లావారిపాలెం, అంకిరెడ్డిపాలెం శివారం, గుంటూరు జిల్లా. **2) శ్రీ దుగ్గింపూడి మల్లిఖార్జునరెడ్డి,** తండ్రి : శివ రామిరెడ్డి, డి.నెం. 11-10, చెల్లావారిపాలెం, అంకిరెడ్డిపాలెం శివారం, గుంటూరు జిల్లా. **3) శ్రీ శిరసాని వీర రాఘవయ్య,** తండ్రి : రఘురామయ్య, డి.నెం. 10-78, చెల్లావారిపాలెం గ్రామం, అంకిరెడ్డిపాలెం శివారం, గుంటూరు జిల్లా.
బకాయి మొత్తం : ది. 31-10-2017 నాటికి రూ. 51,22,071/- (అక్షరాలా యాభై ఒక్క లక్ష ఇరవై రెండు వేల డెభ్బై ఒక్క రూపాయి మాత్రమే) కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : ఆస్తి నెం. 1 : శ్రీ దుగ్గింపూడి మల్లిఖార్జునరెడ్డి గారి పేరిట గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్, పొత్తూరు గ్రామం, డి.నెం. 509/2 వద్ద ఫ్లాట్ నెంబర్లు 26, 27, 28 కి చెందిన 450 చ॥గ॥లు (మొత్తం ఎకరా 3.07సెంట్లలోని) విస్తీర్ణంలోని ఖాళీ నివాస స్థలము. **హద్దులు : తూర్పు** : 30 అ॥ వెడల్పు రోడ్డు, **దక్షిణం** : ఫ్లాట్ నెం. 29 కి చెందిన ఆస్తి, **పడమర** : ఫ్లాట్ నెం. 15, 16, 17కి చెందిన స్థలము, **ఉత్తరం** : ఫ్లాట్ నెం. 25కి చెందిన స్థలము. (సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 8934/2015, తేది : 29-10-2015)

రిజర్వు ధర : రూ. 13,50,000/- ధరావత్తు : రూ. 1,35,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఆస్తి నెం. 2 : శ్రీ దుగ్గింపూడి మల్లిఖార్జునరెడ్డి గారి పేరిట గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్, పొత్తూరు గ్రామం, డి.నెం. 509/2 వద్ద ఫ్లాట్ నెంబర్లు 23, 24, 25 కి చెందిన 450 చ॥గ॥లు (మొత్తం ఎకరా 3.07సెంట్లలోని) విస్తీర్ణంలోని ఖాళీ నివాస స్థలము. **హద్దులు : తూర్పు** : 30 అ॥ వెడల్పు రోడ్డు, **దక్షిణం** : ఫ్లాట్ నెం. 26 కి చెందిన ఆస్తి, **పడమర** : ఫ్లాట్ నెం. 18, 19, 20కి చెందిన స్థలము, **ఉత్తరం** : ఫ్లాట్ నెం. 22కి చెందిన స్థలము. (సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 8935/2015, తేది : 29-10-2015)

రిజర్వు ధర : రూ. 13,50,000/- ధరావత్తు : రూ. 1,35,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://www.ibapi.in మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వెబ్ సైట్ : **www.unionbankofindia.co.in** నందు చూడగలరు. అధీకృత అధికారి / ఛీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం **Mail ID: arb.vijayawada@unionbankofindia.bank** లలో సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు
చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / సహబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 23-02-2023
ప్రదేశం : విజయవాడ

ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ

రుణదాతల్లో అగ్రగామిగా బిఒఎం

మూడో త్రైమాసిక ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

2022–23 మూడో త్రైమాసికంలో రుణ వృద్ధిరేటు పరంగా రుణదాతల్లో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బిఒఎం) అగ్రగామిగా నిలిచింది. ప్రభుత్వ రంగ సంస్థల తాజా త్రైమాసిక సంఖ్యల ఆధారంగా 21.67 శాతం పెరుగుదల నమోదు చేసింది. కోవిడ్ 19 ఒత్తిళ్లు ఉన్నప్పటికీ గత పది త్రైమాసికాల్లో నికర వృద్ధిలో అగ్రస్థానాన్ని కొనసాగిస్తోందని వివరించారు. బిఒఎం తరువాత బ్యాంక్ ఆఫ్ ఇండియా 19.80 శాతం వృద్ధితో ఉంది. ఇక పెద్దదైన దాత అయిన స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా 16.91 శాతంతో నాలుగో స్థానంలో నిలిచింది. అయితే ఎస్‌బిఐ రుణాలు 17 రెట్లు అధికంగా 26,47,205 కోట్లకు చేరాయి. ఎంఎస్ఎంఇ, వ్యవసాయంలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర అగ్ర స్థానంలో ఉంది. తరువాతి స్థానాల్లో బ్యాంక్ ఆఫ్ పంజాబ్ అండ్ సింధ్, బ్యాంకు ఆఫ్ బరోడా ఉన్నాయి. నిరర్థక ఆస్తుల విషయంలో బిఒఎం, ఎస్‌బిఐ తక్కువ స్థాయిలో ఉన్నాయి. క్యాపిటల్ అడిక్వసీ రేషియో లోనూ బిఒఎం అగ్రస్థానంలో ఉంది. తరువాతి స్థానాల్లో కెనరా, ఇండియన్ బ్యాంకులు ఉన్నాయి. డిపాజిట్ల వృద్ధి విషయంలో బ్యాంక్ ఆఫ్ బరోడా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వరుస క్రమంలో ఉన్నాయి.

ఈ ఏడాది లోటు వర్షపాతమే

- ఎల్‌నినో పరిస్థితులకు అవకాశాలు
- మే–జూన్‌లో ఏర్పడే ఛాన్స్
- వాతావరణ నిపుణుల అంచనా



న్యూఢిల్లీ : భారత్‌లో ఈ ఏడాది తక్కువ వర్షపాతాలు నమోదుకానున్నాయా? రైతన్నలకు కష్టకాలాన్ని మిగల్చనున్నదా? అంటే అవుననే సమాధానం వినబడుతున్నది. ఈ ఏడాది ఎల్‌నినో వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నదని, ఇది లోటు వర్షపాతానికి దారి తీయొచ్చని వాతావరణ నిపుణులు హెచ్చరించారు. ఇది ముఖ్యంగా రైతులకు ఆందోళన కలిగించే విషయమని విశ్లేషకులు చెప్పారు. ఎల్‌నినో పరిస్థితులు తక్కువ వర్షపాతాన్ని, లానినా పరిస్థితులు అధిక వర్షపాత పరిస్థితులను కల్పిస్తాయి. ఈ ఏడాది లానినా పరిస్థితులు దూరమవుతాయని ఈ ఏడాది ప్రారంభంలోనే ఐఎండి వెల్లడించిన విషయం తెలిసిందే.

పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడుతున్న పరిస్థితులు భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులకు కారణమవుతున్నాయి. పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు పడిపోయే అవకాశం కనిపిస్తున్నది. ఇలా మారుతున్న పరిస్థితుల వలన తేలికపాటి ఎల్‌నినో ఏర్పడే అవకాశాలు ఈ ఏడాది కనిపిస్తున్నాయని వాతావరణ నిపుణులు తెలిపారు. 2019 నుంచి ఇప్పటి వరకు లానినా ఏకధాటిగా ఉన్నా, ఇప్పుడు పరిస్థితులు మారనున్నాయని చెప్పారు. ఈ ఏడాది మే–జూలైలో ఎల్‌నినో వెనక్కి వచ్చే అవకాశం ఉన్నదని అన్నారు.

ఈ ఎల్‌నినో 2015–16 నాటి ఎల్‌నినో లాగా బలమైనదా? అన్నదానిపై రాబోయే కాలంలో కొన్ని సూచనలు అందుతాయని యూనివర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్ ప్రొఫెసర్ రఘు ముర్తుగుడ్డె తెలిపారు. "ఎల్‌నినో పరిస్థితి ఏర్పడుతుంది. ఈ ఏడాది మనం లోటు వర్షపాతాన్ని చూసే అవకాశం చాలా ఎక్కువ" అని రఘు చెప్పారు. అయితే, ఎల్‌నినో పరిస్థితులను అంచనాకు అందవనే పేరున్నదని కూడా వాతావరణ నిపుణులు వెల్లడించడం గమనార్హం.

ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే దేశాలు అభివృద్ధి చెందలేవు : జైశంకర్

న్యూఢిల్లీ: ఉగ్రవాదాన్ని ప్రోత్సహించిన ఏ దేశం కూడా క్లిష్టపరిస్థితుల నుంచి బయటపడి సంపన్న దేశంగా ఎదగలేదని విదేశాంగశాఖ మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. విదేశాంగశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆసియా ఎకనామిక్ డైలాగ్ సదస్సుల్లో పాల్గొన్న ఆయన పాకిస్థాన్‌ను ఉద్దేశించి పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేశారు. ఆర్థిక సంక్షోభం లో కొట్టుమిట్టాడుతున్న పాకిస్థాన్‌కు భారత్ సాయం అందించడంపై కూడా మంత్రి స్పదించారు.

"ఉగ్రవాదం ప్రధాన సమస్యగా ఉన్న దేశాలు సంక్లిష్ట పరిస్థితులను దాటుకొని సంపన్నమైన శక్తిగా ఎదగలేవు. పాకిస్థాన్–భారత్‌ల మధ్య సంబంధాల పునరుద్ధరణకు ఉగ్రవాదమే ప్రథమ అడ్డంకి. దాన్ని ఎవరూ మార్చలేరు. పాకిస్థాన్‌కు సాయం చేసేందుకు ఏదైనా కీలక నిర్ణయం తీసుకునే ముందు.. నా దేశ ప్రజలు ఏమనుకుంటున్నారనేది కూడా పరిగణలోకి తీసుకోవాల్సిందే. అలా ఆలోచిస్తే ముందుగా ఉగ్రవాదం కనిపిస్తుంది. దాన్ని చూసి ఎవరైనా ఏ నిర్ణయం తీసుకుంటారో అందరికీ తెలుసు" అని జై శంకర్ అన్నారు. పాకిస్థాన్ భవిష్యత్తు ఆ దేశం తీసుకునే స్వతంత్ర నిర్ణయాలపైనే ఆధారపడి ఉంటుంది. ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడేందుకు ఆ దేశమే సరైన మార్గాన్ని అన్వేషించాలని మరో ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు. తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతూ అప్పు కోసం ప్రపంచ దేశాలన్నింటివైపు ఆశగా ఎదురుచూస్తున్న పాకిస్థాన్‌కు చైనా డెవలప్‌మెంట్ బ్యాంకు 70 కోట్ల డాలర్ల రుణం అందించేందుకు ముందుకొచ్చింది.

ఈ విషయాన్ని పాక్ ఆర్థికమంత్రి ఇషాక్ దర్ బుధవారం ట్వీట్ చేశారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ పాక్‌కు అందించే రుణంపై ఇంకా తుదినిర్ణయం తీసుకోలేదు. ఈ నేపథ్యంలో చైనా రుణ ప్రకటన పాక్‌కు ఊరటని చెప్పుకోవచ్చు.


వరల్డ్ బ్యాంక్ అధ్యక్షుడిగా అజయ్‌బంగా!

వాషింగ్టన్: ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడిగా ఇండో అమెరికన్ అజయ్ బంగా పేరును అమెరికా నామినేట్ చేసింది. ప్రస్తుత అధ్యక్షుడు డేవిడ్ మాల్పాస్ పదవీకాలం ముగియక ముందే పదవీవిరమణ చేయాలని నిర్ణయించుకున్న నేపథ్యంలో తర్వాతి అధ్యక్షుడు ఎవరు అనే దానిపై చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ మాస్టర్‌కార్డ్ మాజీ సీఈవో అజయ్ బంగా పేరును అమెరికా నామినేట్ చేసింది. ఈ విషయాన్ని అధ్యక్షుడు బైడెన్ ప్రకటించారు. డేవిడ్ మాల్పాస్ ప్రకటన తర్వాత ప్రపంచ బ్యాంకు నామినేషన్లను స్వీకరించడం మొదలు పెట్టింది. మార్చి 29 వరకు ఈ ప్రక్రియ కొనసాగనుంది. సాధారణంగా ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడిగా అమెరికన్, ఐఎంఎఫ్ అధ్యక్షుడిగా యూరోపియన్ దేశానికి చెందిన వ్యక్తి ఉంటారు. ఈ నేపథ్యంలో ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడిగా ఇండో అమెరికన్ అయిన అజయ్ బంగా పేరు దాదాపు ఖరారైనట్లేనని చెప్పొచ్చు. అంతేకాకుండా వరల్డ్ బ్యాంకులో అత్యధిక షేర్లు అమెరికావే. అందువల్ల అధ్యక్షుడి నియామకంలో అమెరికా మాటే చెల్లుబాటు అవుతుంది.

63 ఏళ్ల అజయ్ బంగా ప్రస్తుతం ఈక్విటీ సంస్థ జనరల్ అట్లాంటిక్‌లో వైస్ ఛైర్మన్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. గతంలో మాస్టర్‌కార్డ్ సీఈఓగా బాధ్యతలు నిర్వర్తించారు. అత్యవసర సవాళ్లను పరిష్కరిస్తూ పబ్లిక్–ప్రైవేట్ వనరులను సమీకరించడంలో బంగాకు అత్యంత అనుభవముందని జో బైడెన్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

విదేశాల్లో షెల్ కంపెనీలు

- అదానీ గ్రూపుతో రహస్య లావాదేవీలు
- అదానీ సోదరుడు వినోద్ కీలక పాత్ర
- బ్రిటన్, మారిషస్, దుబాయ్‌లలో ఏడు సంస్థలు
- కంపెనీల ఫైలింగ్‌లలో వినోద్, ఆయన భార్యపేరు
- యుఎఇ, సింగపూర్, సైప్రస్, కరేబియన్ దీవుల్లోనూ పలు కంపెనీలు


వినోద్ అదానీ

న్యూఢిల్లీ : దేశంలోని బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల నుంచి ఇబ్బడిముబ్బడిగా రుణాలను తీసుకొని అప్పుల కుప్పపై విస్తరించిన అదానీ గ్రూపునకు సంబంధించి 'హిండెన్‌బర్గ్' నివేదికతో పలు విషయాలు బయటకు వస్తున్నాయి. అదానీ గ్రూపు వ్యాపార వ్యవహారంలో అతని సోదరుడు వినోద్ అదానీకి సంబంధించిన పాత్ర కీలకంగా మారింది. దీనిపై ఒక ప్రముఖ వార్త సంస్థ కథనాన్ని ప్రచురించింది.

ఈ కథనం ప్రకారం.. బ్రిటిష్ వర్జిన్ ఐలాండ్స్, మారిషస్, దుబాయ్‌లలో నమోదైన ఏడు జాబితా చేయని సంస్థలు ఉన్నాయని గతేడాది ఆగస్టులో అదానీ గ్రూపుతో పాటు బ్యాంకులు బయటపెట్టిన కీలక పత్రాల్లో పేర్కొనబడ్డాయి. ఆ సంస్థలు ఒకదానితో ఒకటి అనుసంధానించబడి ఉన్నాయి. అయితే, ఈ ఏడు సంస్థల అంతిమ లబ్దిదారుని పేరు గ్రూపు ఛైర్మెన్ గౌతమ్ అదానీగా జాబితా చేయబడి లేదు. ఫైలింగ్‌లలో మాత్రం లాభాదాయకమైన యజమానులు అతని అన్నయ్య వినోద్, వినోద్ భార్య రంజన్‌బెన్ అని పేర్కొనబడింది.

వినోద్ కొన్నేళ్లుగా దుబాయ్‌లో పని చేశారు. ఆయనకు సంబంధించిన కొన్ని ఫైలింగ్‌లలో సైప్రియట్ జాతీయుడిగా పేర్కొనబడ్డారు. ముఖ్యంగా అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ నివేదిక అనంతరం అంతర్జాతీయంగా వినోద్ పేరు బహిర్గతమైంది. మారిషస్, సైప్రస్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సింగపూర్, అనేక కరేబియన్ దీవులలో వీరికి సంబంధించి కొన్ని సంస్థలు గుర్తించబడ్డాయి. వినోద్ అదానీ పలువురు సన్నిహితులు, సహచరుల ద్వారా ఆఫ్‌షోర్ షెల్ కంపెనీలను నిర్వహిస్తున్నాడు అని తెలిసింది. ఈ సంస్థలు రహస్యంగా అదానీతో లావాదేవీలు జరుపుతాయి అని హిండెన్‌బర్గ్ పేర్కొన్నది. అయితే అదానీ గ్రూపునకు సంబంధించి సిమెంట్ సముపార్జన వివరాలను మాత్రం లోతుగా పరిశోధించాల్సి ఉన్నది.

ఈ ఆరోపణలపై అదానీ గ్రూపు స్పందించింది. వినోద్ అదానీ ఏ లిస్టెడ్ కంపెనీలు కానీ, వాటి అనుబంధ సంస్థల్లో కానీ నిర్వాహక పదవిని కలిగి లేరు అని వివరించింది. రోజువారీ వ్యవహారాల్లో ఎలాంటి పాత్రనూ కలిగి ఉండరు అని పేర్కొన్నది. అదానీ గ్రూపులో అతిపెద్ద సముపార్జనకు సంబంధించి వారి పేర్లు కనిపించడం చర్చకు దారి తీసింది. డొల్ల కంపెనీలే కాకుండా వాటిలో కుటుంబ సభ్యుల పేర్లను వాడుకొని అదానీ సాగించిన వ్యాపార గుట్టు బయటపడుతున్నదని మార్కెట్ నిపుణులు, విశ్లేషకులు అన్నారు.

వినోద్ అదానీ ఎలాంటి అధికారిక పదవులను కలిగి ఉండకపోయినా, రోజువారీ కార్యకలాపాల్లో పాల్గొననప్పటికీ.. అదానీ గ్రూపు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి నిధుల సేకరణ, వ్యూహాత్మక దిశను రచించడంలో ఆయన కీలక సంధానకర్త అని దేశంలో తీవ్ర చర్చకు దారి తీసిన అదానీ గ్రూపు అంశంపై నిపుణుడు ఒకరు తెలిపారు. వినోద్ తన విషయాలను ఎక్కువ బయటకు రానీయకుండా చూసుకుంటాడనీ, కుటుంబ సభ్యులతో మాత్రమే నేరుగా వ్యవహరిస్తాడు అని చెప్పారు.

బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి భారీ రుణాల సాయం, ప్రభుత్వ ప్రాజెక్టులను దక్కించుకోవడం, విదేశాల్లో రుణ ఎగవేతదారులకు ఆశ్రయం కల్పించే దేశాల్లో డొల్ల కంపెనీల ఏర్పాటు.. వీటన్నిటికి మించి మోడీ సర్కారు నుంచి అందిన అండదండలు అదానీ వ్యాపార సామ్రాజ్య విస్తరణకు చాలా దోహదం చేశాయని మార్కెట్ నిపుణులు అన్నారు. హిండెన్‌బర్గ్ పరిశోధక నివేదిక నేపథ్యంలో విదేశాల్లో ఉన్న అదానీ గ్రూపునకు చెందిన డొల్ల కంపెనీలు, వ్యాపార భాగస్వాములపై దర్యాప్తు జరపాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని తెలిపారు. భారత్‌లో అదానీ గ్రూపు వంటి వ్యాపార సామ్రాజ్యాల్లో కుటుంబ సభ్యుల పాత్ర.. బ్యాంకులు, పెట్టుబడిదారులకు తలనొప్పిగా మారిందని చెప్పారు. వారు ఎవరితో వ్యాపారం చేస్తున్నారో, డబ్బు ఎక్కడికి ప్రవహిస్తున్నదో పూర్తిగా తెలుసుకోవడం కష్టతరమవుతున్నదని చెప్పారు.

లిస్టెడ్ అదానీ గ్రూపు కంపెనీలలో తన షేర్ హోల్డింగ్‌ల ద్వారా ఒక బిలియనీర్ అని, సైప్రస్‌లో ఒక ఫైలింగ్‌లో ఆయన వయసు 74 ఏళ్లుగా అందులో పేర్కొనబడి ఉన్నది. అదానీ గ్రూపు అంటే వినోద్, గౌతమ్, మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్న మరో సోదరుడు రాజేశ్, అలాగే ఫ్యామిలీ ట్రస్టు వంటి ఇతర సంస్థలు అని అర్థం చేసుకోవాలని అదానీ అంశంపై అవగాహన కలిగి ఉన్న నిపుణులు అన్నారు. అనేక రుణ దాఖలాల్లో వినోద్‌ను కీలక వ్యక్తిగా చేర్చారు అని చెప్పారు. అన్ని విదేశీ లావాదేవీలను వినోద్ దగ్గరుండి పర్యవేక్షిస్తారు.. కాని ఆయన గురించి నాకు చాలా తక్కువ తెలుసు అని ఆర్.ఎన్. భాస్కర్ (గౌతమ్ అదానీపై కొత్త బయోగ్రఫీ రచయిత) అన్నారు.



ఆర్‌ఎన్ రవి వ్యాఖ్యలకు సిపిఎం నిరసన

చెన్నయ్‌ : మార్క్సిజంపై తమిళనాడు గవర్నరు ఆర్‌ఎస్ రవి ఇటీవల చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ సిపిఎం నేతృత్వంలో గురువారం నాడు రాష్ట్రంలోని పలుచోట్ల నల్లజెండాలతో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. కార్ల్‌మార్క్స్ సిద్ధాంతాలు దేశ పురోగతిపై ప్రతికూల ప్రభావం చూపాయని ఆర్‌ఎన్ రవి ఇటీవల ఒక కార్యక్రమంలో అసమంజస వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలను విరమించుకోవాలని సిపిఎం డిమాండ్ చేసింది. గురువారం గవర్నర్ రవి చిదంబరంలోని శ్రీసబ నయగర్ ఆలయానికి వెళ్తున్న సమయంలో స్థానిక దక్షిణ కార్ వీధిలో సిపిఎం కార్యకర్తలు నిరసన తెలియజేసేందుకు యత్నించారు. నల్ల జెండాలు ధరించి, గవర్నర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. అయితే గర్నవర్ రాకముందే పోలీసులు సిపిఎం కార్యకర్తలను అడ్డుకున్నారు.

బస్సులో ప్రయాణికురాలిపై మూత్ర విసర్జన

బెంగళూరు : ఇటీవల ఎయిర్ ఇండియా విమానంలో ప్రయాణికురాలిపై ఓ వ్యక్తి మూత్రం పోసిన ఉదంతాన్ని మరచిపోకముందే కర్ణాటక ఆర్టీసీ బస్సులోనూ అలాంటి సంఘటనే చోటుచేసుకుంది. బస్సులో నిద్రిస్తున్న ప్రయాణికురాలిపై ఓ యువకుడు మూత్ర విసర్జన చేసిన విషయం గురువారం వెలుగులోకి వచ్చింది. వివరాల ప్రకారం.. విజయపుర నుంచి మంగళూరుకు వెళ్తున్న బస్సు హుబ్బళ్లి సమీపంలోని కిరేసూరులోని ఓ దాబా వద్ద ఆగింది. ప్రయాణికులు టీ తాగేందుకు వెళ్లారు. ఈ క్రమంలో బస్సులోని 28వ నంబరు సీటులో కూర్చున్న మెకానికల్ ఇంజినీరింగ్ చదువుకున్న రామప్ప అనే 25 ఏళ్ల యువకుడు బస్సు ముందువరుసలో కూర్చున్న మహిళ వద్దకు వెళ్లి ఆమెపై మూత్ర విసర్జన చేశాడు. నిద్రలో ఉన్న ఆమె ఈ అకస్మాత్తు పరిణామంతో ఒక్కసారిగా లేచి కేకలు పెట్టారు. దీంతో బస్సులోని మిగతా ప్రయాణికులు, బస్సు దిగి టీ తాగుతున్న వారు పరుగున ఆమె వద్దకు వచ్చారు. నిందితుడిని పట్టుకుని బయటకు తోసేశారు. అతడి సామగ్రిని విసిరేశారు. కొందరు ప్రయాణికులు అతడిపై చేయి కూడా చేసుకున్నారు. మహిళ వద్దని చెప్పడంతో ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయలేదని బస్సు కండక్టర్ తెలిపారు.

నేను బీఫ్ తింటాను

- మేఘాలయ బిజెపి చీఫ్ ఎర్నెస్ట్ మాబ్రీ

షిల్లాంగ్ : తాను బీఫ్ (ఆవు మాంసం) తింటానని మేఘాలయ బిజెపి చీఫ్ ఎర్నెస్ట్ మాబ్రీ గురువారం సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో బీఫ్‌పై నిషేధం లేదని, ఇతర రాష్ట్రాలు విధించిన ఆంక్షలపై తాను ప్రకటన చేయనని అన్నారు. తమ రాష్ట్రంతో పాటు తాను కూడా బీఫ్‌ను ఆహారంగా తీసుకుంటానని స్పష్టంచేశారు. ఇక్కడి ప్రజల జీవన శైలిలో బీఫ్ కూడా భాగమని, దీనిని ఎవరూ అడ్డుకోలేరని అన్నారు. భారతదేశంలో కూడా అలాంటి నియమం లేదని... కానీ కొన్ని రాష్ట్రాలు మాత్రం ఇటువంటి చట్టాలను ఆమోదించాయని అన్నారు. ఎక్కడా ఇలాంటి ఆంక్షలు లేవని చెప్పారు. రాష్ట్రంలో కబేళాలు పరిశుభ్రంగా ఉన్నాయని, ఆవులు, పందులను తీసుకువస్తారని.. ప్రజలు వారి ఆహారపు అలవాట్లను అనుసరించి తీసుకుంటారని అన్నారు. ఈ నెల 27న మేఘాలయ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఎర్నెస్ట్ మాబ్రీ ఈ వ్యాఖ్యలు చేశారు. మేఘాలయ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, ఇక్కడ కూడా బిజెపి అధికారంలోకి వస్తుందని చెప్పుకొచ్చారు. బిజెపి పాలిత ప్రాంతమైన అస్సాంలో పశు వధ, గోమాంసం రవాణా, విక్రయాలపై నియంత్రణ బిల్లును ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. హిందువులు నివసించే ప్రాంతాల్లో బీఫ్ తినడంపై నిషేధం విధించాలంటూ ఈశాన్య రాష్ట్రాలకు విజ్ఞప్తి చేశారు.

సంజయ్‌రావత్‌పై పరువునష్టం కేసు

ముంబయి : శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ థాకరే) నేత సంజయ్‌రావత్ పరువునష్టం కేసు నమోదైంది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కుమారుడు శ్రీకాంత్ షిండే నుండి తనకు ప్రాణహాని ఉందని తప్పుడు ఆరోపణలు చేసినట్లు థానే మాజీ మేయర్ మీనాక్షి షిండే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సంజయ్ రౌత్‌పై ఐపిసి సెక్షన్ కింద పరువు నష్టం శతృత్వాన్ని ప్రోత్సహించడం, శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం, దుష్ప్రవర్తనతో కూడిన ప్రకటనలు వంటి సెక్షన్ల కింద కేసు నమోదైనట్లు అధికారులు తెలిపారు. లోక్‌సభ ఎంపిగా ఉన్న శ్రీకాంత్ షిండే తనను హత్య చేసేందుకు థానేకు చెందిన రాజా ఠాకూర్‌కు కాంట్రాక్ట్ ఇచ్చినట్లు ఈ వారం ప్రారంభంలో సంజయ్‌రావత్ థానే పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తూ ఓ లేఖ రాసిన సంగతి తెలిసిందే. ఈ ఫిర్యాదు కాపీని పోలీసులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌కు పంపారు. ఈ ఫిర్యాదుపై ఫడ్నవీస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సంజయ్ రౌత్ ప్రజల నుండి సానుభూతి పొందేందుకు యత్నిస్తున్నారని, అందుకే ఇటువంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఫడ్నవీస్ పేర్కొన్నారు.

ఆస్ట్రేలియాలోనూ అదానీ బాధితులు

- ప్రజల రిటైర్మెంట్ పొదుపులు ప్రభావితం
- పెద్ద ఎత్తున పెట్టుబడులతో భారీగా నష్టం
- అదానీ గ్రూపు స్టాక్స్‌లో ఏర్పడిన క్షీణతే కారణం
- వెల్లడించిన 'ది గార్డియన్' పత్రిక

న్యూఢిల్లీ : అదానీ బాధితుల చిట్టా భారత్‌కు మాత్రమే పరిమితం కాలేదు. కేంద్రం సాయంతో ఆయన వ్యాపారాలు విదేశాలకు పాకిన విధంగానే.. అక్కడ కూడా బాధితులు పెరుగుతున్నారు. హిండెన్ బర్గ్ పరిశోధక నివేదిక బయటకు వచ్చిన అనంతరం అదానీ గ్రూపు కంపెనీ నష్టాల్లో కొట్టుమిట్టాడుతున్న విషయం విదితమే. ఫలితంగా భారత్‌లోని పెట్టుబడుదారులు లక్షల కోట్ల రూపాయల మేర నష్టపోయారు. ఈ విషయం ఇటు భారత పార్లమెంటులో తీవ్ర చర్చకు దారి తీసింది. ప్రతిపక్షాలు మోడీ సర్కారును ప్రశ్నించాయి. సుప్రీంకోర్టు సైతం దేశంలోని పెట్టుబడిదారుల రక్షణ విషయంలో కేంద్రం స్పందనను కోరిన విషయం తెలిసిందే. ఈ తరుణంలో 'ది గార్డియన్' పత్రిక అదానీ కంపెనీకి సంబంధించిన ఇంకో విషయాన్ని బయటకు తీసుకొచ్చింది. అదానీ బాధితులు భారత్‌లోనే కాదు, ఆస్ట్రేలియాలోనూ ఉన్నారని వివరించింది.

పెట్టుబడులకు భారీ దెబ్బ

'ది గార్డియన్' పత్రిక కథనం ప్రకారం.. మోడీ సర్కారు ఇచ్చిన విపరీతమైన స్వేచ్ఛ అదానీ వ్యాపార విస్తరణకు కారణమైంది. దేశీయంగానే కాదు.. విదేశాల్లోనూ పెట్టుబడులు పెట్టడం.. పోర్టులు చేజిక్కించుకోవడం.. ఆకాశమే హద్దుగా విపరీతమైన లాభాలను గడించింది. ఆస్ట్రేలియాలను బొగ్గు గనులతో పాటు ఒక పోర్టును సైతం అదానీ గ్రూపు నిర్వహిస్తున్నది. దీంతో అదానీ గ్రూపు కంపెనీలకు మంచి పేరు వచ్చింది. ఆస్ట్రేలియా నుంచి అదానీ సంస్థల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయి. అయితే అదానీ గ్రూపు కంపెనీ స్టాక్స్‌లో ఏర్పడిన క్షీణతతో ఆస్ట్రేలియా ప్రజల రిటైర్మెంట్ పొదుపులు ప్రభావితం అయ్యాయి. అవి అదానీ సంస్థల్లో పెద్ద ఎత్తును పెట్టుబడులు పెట్టడంతో నష్టపోయాయని 'ది గార్డియన్' వెల్లడించింది. ముఖ్యంగా, క్వీన్స్ లాండ్ ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కామన్‌వెల్త్ సిబ్బందికి సంబంధించిన ఫండ్‌పై ఎక్కువ ప్రభావం చూపినట్టు పేర్కొన్నది.



అదానీకి వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న ఆస్ట్రేలియన్లు

ఆస్ట్రేలియాలో వ్యాపార సామ్రాజ్యం

అదానీ గ్రూపునకు ఆస్ట్రేలియాలోనూ వ్యాపార సామ్రాజ్యము ఉన్నది. అక్కడ కార్మైకేల్ బొగ్గు గనితో పాటు అబాట్‌పాయింట్ పోర్టును అదానీ గ్రూపు నిర్వహిస్తున్నది. ఈ సంస్థలు అక్కడ మంచి వృద్ధిని నమోదు చేశాయి. ఈ కారణంగా అక్కడ ఈ కంపెనీలకు పేరు వచ్చింది. దీంతో అనేక సూపర్ యాన్యుయేషన్ ఫండ్‌లు వీటిలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టాయి. కామన్‌వెల్త్ బ్యాంకు దీర్ఘకాలిక ఆర్థిక స్థితిని బలోపేతం చేయడానికి రూ. 20.12 లక్షల కోట్లు (243 బిలియన్ డాలర్లు)తో ఒక ఫ్యూచర్ ఫండ్‌ను ఆస్ట్రేలియా ఏర్పాటు చేసింది. అదానీ గ్రూపులోని రెండు కంపెనీల్లో అది పెద్ద ఎత్తున పెట్టుబడి పెట్టింది. పెట్టుబడితో పోలిస్తే ప్రస్తుత స్టాక్ విలువ దారుణంగా పడిపోవడం గమనార్హం.

భారీగా పెట్టుబడులు

బ్రిస్బేన్‌కు చెందిన ఆస్ట్రేలియన్ రిటైర్మెట్ ట్రస్టుకు రూ. 16.56 లక్షల కోట్ల (200 బిలియన్ డాలర్ల)ఆస్తులు ఉన్నాయి. అది కూడా అదానీ గ్రూపులోని దాదాపు ఆరు కంపెనీల్లో లక్షలాది డాలర్లను పెట్టుబడులుగా పెట్టింది. హెల్త్, కమ్యూనిటీ సర్వీస్ వర్కర్లకు సేవలందించే రూ. 5.79 లక్షల కోట్ల (70 బిలియన్ డాలర్ల) విలువైన హెస్టా ఫండ్ కూడా వీటిలో పెట్టుబడి పెట్టినట్టు గార్డియన్ పేర్కొన్నది. నార్వేకు చెందిన సావరిన్ వెల్త్ ఫండ్‌కు సైతం పెద్ద ఎత్తున ఈ కంపెనీల్లో పెట్టుబడులు ఉన్నాయి. కానీ.. హిండెన్‌బర్గ్ నివేదిక వెలువడే కొంత కాలానికి ముందే.. తన మొత్తం వాటాలను విక్రయించి బయటపడిందని గార్డియన్ వివరించింది. గార్డియన్ కథనం నేపథ్యంలో ఆస్ట్రేలియాలోనూ అదానీ వ్యవహారం తీవ్ర చర్చకు దారి తీసింది.

విమానం నుంచి దించేసి.. పవన్ ఖేరా అరెస్టు

- ఢిల్లీలో అస్సాం పోలీసుల దుశ్చర్య - సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్

న్యూఢిల్లీ : పార్టీ ప్లీనరీ సమావేశాలు కోసం రాయపూర్ వెళుతున్న కాంగ్రెస్ నాయకులు, ఆ పార్టీ అధికార ప్రతినిధి పవన్ ఖేరాను ఢిల్లీ విమానాశ్రయంలో విమానం నుంచి దించేసి మరీ అస్సాం పోలీసులు అరెస్టుకు పాల్పడ్డారు. దీన్ని అడ్డుకోవడానికి కాంగ్రెస్ నాయకులు ప్రయత్నించడంతో విమానాశ్రయంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. శుక్రవారం నుంచి ఛత్తీస్‌గఢ్‌లోని రాయపూర్‌లో కాంగ్రెస్ పార్టీ 85వ పీన్లరీ సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల కోసం ఢిల్లీ నుంచి పవన్ ఖేరా, సుప్రియా శ్రీనతే, రణదీప్ సింగ్ సుర్జావాలే, కెసి వేణుగోపాల్ తదితర నాయకులతో కూడిన కాంగ్రెస్ బృందం ఇండిగో విమానం 6ఇ204లో రాయపూర్‌కు బయలుదేరింది. అయితే టేకాఫ్‌కు కొద్ది నిమిషాల ముందు పవన్ ఖేరా వద్దకు వచ్చిన విమాన సిబ్బంది లగేజీ విషయంలో ఏదో సమస్య ఉందని, విమానం దిగాలని కోరారు. వారిని పోలీసులు కలుస్తారని కూడా చెప్పారు. ఈ విషయం తెలియగానే మిగిలిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కూడా విమానం దిగి పక్కనే ఆందోళనకు దిగారు. 'నన్ను ఎందుకు దించేశారో నాకు తెలియదు. నా లగేజీని తనిఖీ చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. నా వద్ద హ్యాండ్ బ్యాగ్ మాత్రమే ఉందని నేను వారికి చెప్పాను. అయినా నన్ను విమానం దిగాలని పట్టుపట్టారు. తరువాత నన్ను డిసిపి కలుస్తారని చెప్పారు' అని పవన్ ఖేరా చెప్పారు.



ఢిల్లీ విమానాశ్రయంలో ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నేతలు

మరోవైపు.. అస్సాంలోని డిమా హసౌ జిల్లాలోని హఫ్లాంగ్ పోలీసు స్టేషన్‌లో పవన్ ఖేరాపై కేసు నమోదైందని ఆ రాష్ట్ర పోలీసు అధికార ప్రతినిధి ప్రశాంత కుమార్ భుయాన్ గురువారం చెప్పారు. ఈ కేసులో పవన్‌కు రిమాండ్‌లోకి తీసుకోవడానికి అస్సాం పోలీసుల బృందం ఢిల్లీకి వెళ్లినట్లు కూడా చెప్పారు. 'పవన్ ఖేరా అరెస్టు కోసం ఢిల్లీ పోలీసులకు విజ్ఞప్తి చేశాం, స్థానిక కోర్టు అనుమతితో అతన్ని అస్సాంకు తీసుకుని వస్తాం' అని కూడా తెలిపారు.

మోడీపై వ్యాఖ్యల కేసులో బెయిల్

న్యూఢిల్లీ : ప్రధానమంత్రి మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో పవన్‌ఖేరాకు సుప్రీం కోర్టు మధ్యంతర బెయిల్ జారీ చేసింది. పవన్ ఖేరాను విడుదల చేయాలని మేజిస్ట్రేట్‌ను ఆదేశిస్తూ, మంగళవారం వరకూ బెయిల్‌ను ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ప్రత్యేక బెంచ్ జారీ చేసింది. అలాగే తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను క్లబ్ చేయాలని, ఒకే అధికార పరిధిలోకి బదిలీ చేయాలని కోరుతూ పవన్ చేసిన విజ్ఞప్తిపై అస్సాం, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఈ కేసును సోమవారం విచారణ జాబితాలో కోర్టు ఉంచింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అదానీ గ్రూపు సంస్థల అధినేత గౌతమ్ అదానీ మధ్య స్నేహాన్ని ఎద్దేవా చేస్తూ పవన్ ఖేరా ఇటీవల వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. అదానీకి బిజెపి ప్రభుత్వ మద్దతుపై ఒక సమావేశంలో పవన్ ఖేరా మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి నరేంద్ర దామోదరదాస్ మోడీని 'నరేంద్ర గౌతమ్‌దాస్ మోడీ'గా విమర్శించారు. దీనిపై అస్సాం, ఉత్తరప్రదేశ్‌లో పలు పోలీస్ స్టేషన్లలో ఖేరాపై ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి.

ప్రసూతి, ప్రసవ సమస్యలతో
ప్రతి రెండు నిమిషాలకు ఒక మహిళ మృతి

- ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడి

జెనివా : గత 20 ఏళ్లలో ప్రసూతి మరణాల రేటు మూడో వంతు తగ్గినప్పటికీ, ప్రసూతి- ప్రసవ సమస్యలతో ప్రతీ రెండు నిమిషాలకు ఒక మహిళ మృతి చెందుతున్నట్లు ఐక్యరాజ్య సమితికి చెందిన ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఓ) గురువారం ఒక నివేదిక విడుదల చేసింది. 2000-2015 మధ్య ప్రసూతి మరణాలు గణనీయంగా తగ్గాయని, 2016 నుంచి 2020 వరకూ కొన్ని దేశాల్లో ఆ సంఖ్య నిలకడగా ఉండిపోయినా.. మరికొన్ని దేశాల్లో ఆ పరిస్థితి తారుమారు అయ్యాయని ఐరాస పేర్కొంది. 2016 నుండి ప్రపంచవ్యాప్తంగా అతి తక్కువ దేశాలు మాత్రమే ప్రసూతి మరణాల రేటుని గణనీయంగా తగ్గించగలిగాయని తెలిపింది. ఐరాసకు చెందిన ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఓ), ఇతర సంస్థల నివేదిక ప్రకారం... గత 20 ఏళ్ల వ్యవధిలో ప్రపంచవ్యాప్తంగా ప్రసూతి మరణాల రేటు 34.3 శాతానికి తగ్గింది. 2000లో ప్రతీ లక్ష జననాలకు 339గా ఉన్న ప్రసూతి మరణాల సంఖ్య 2020 నాటికి 223కు తగ్గింది. అయినప్పటికీ 2020లో రోజుకు సుమారు 800 మంది మరణించారు. అంటే ప్రతీ రెండు నిమిషాలకు ఒకరు మరణించారు.

'గర్భధారణ అనేది మహిళలందరికీ ఆశాజనకమైన, సానుకూల అనుభవంగా ఉండాల్సి ఉన్నా, ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి విషాదకరమైన ప్రమాదకరమైన అనుభవంగా ఉంది' అని డబ్ల్యుహెచ్‌ఓ చీఫ్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ చెప్పారు. 'ఈ కొత్త గణాంకాలు ప్రతీ స్త్రీ, బాలిక కీలకమైన ఆరోగ్య సేవలను పొందేలా చూడాల్సిన తక్షణ అవసరాన్ని వెల్లడిస్తున్నాయి. అప్పడే వారు తమ పునరుత్పతి హక్కులను పూర్తిగా వినియోగించుకోగలరు' అని తెలిపారు.



2016 నుంచి 2020 వరకూ ప్రసూతి మరణాల రేటు ఎనిమిది ప్రాంతాల్లో కేవలం రెండు ప్రాంతాల్లో మాత్రమే క్షీణించింది. ఆస్ట్రేలియా-న్యూజిలాండ్‌లో 35 శాతం, మధ్య-దక్షిణాసియాలో 16 శాతం తగ్గింది. యూరప్, ఉత్తర అమెరికా ప్రాంతాల్లో 17 శాతం, లాటిన్ అమెరికా, కరేబియన్ ప్రాంతాల్లో 15 శాతం పెరిగింది. రెండు యూరోపియన్ దేశాలు గ్రీస్, సైప్రస్‌లో ఈ రేటు గణనీయంగా పెరిగిందని నివేదిక రచయిత జెన్నీ క్రెస్వెల్ తెలిపారు.

ప్రపంచంలో పేద దేశాలు, సంఘర్షణ-ప్రభావిత దేశాల్లో ప్రసూతి మరణాలు ఎక్కువగా కేంద్రీకృతమైన ఉన్నాయి. 2020లో నమోదైన మరణాల్లో 70 శాతం సబ్- సహారా ఆఫ్రికాలో ఉన్నాయని, ఇక్కడ మరణాల రేటు ఆస్ట్రేలియా-న్యూజిలాండ్ కంటే '136 రెట్లు ఎక్కువ' అని క్రెస్వెల్ చెప్పారు. అలాగే, మానవతా సంక్షోభాలను ఎదుర్కొంటున్న ఆఫ్ఘనిస్థాన్, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, చాడ్, డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, సోమాలియా, దక్షిణ సుడాన్, సిరియా, యెమెన్ వంటి దేశాల్లో ఈ రేటు ప్రపంచ సగటు కంటే రెండు రెట్లు ఎక్కువగా ఉందని చెప్పారు.

ఈ మరణాలకు తీవ్రమైన రక్తస్రావం, అంటువ్యాధులు, అసురక్షిత గర్భస్రావాల ద్వారా వచ్చే సమస్యలు, హెచ్ఐవి, ఎయిడ్స్ వంటివి ప్రధాన కారణాలుగా ఉన్నాయి. ఇవన్ని నివారించదగినవి, చికిత్స చేయగలవి. ఐరాస జనాభా నిధి (పిఎఫ్) అధిపతి నటాలియా కనెమ్ మాట్లాడుతూ 'కుటుంబ నియంత్రణలో అత్యంవసర పెట్టుబడులు, ప్రపంచవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 9 ఆరోగ్య కార్యకర్తలను పూరించడం ద్వారా దీనిని మరింత మెరుగ్గా చేయగలం' అని తెలిపారు. ఈ నివేదిక 2020 వరకు సమచారాన్ని కవర్ చేసిందని, కోవిడ్19 మహమ్మారి, ఆర్థిక సంక్షోభం కారణంగా గణాంకాలు అస్పష్టంగా ఉన్నాయని డబ్ల్యుహెచ్‌ఓ అన్షుబెనర్జీ తెలిపారు.

జులై 13న చంద్రుడిపైకి..

- లూనా-25 షెడ్యూలు ప్రకటించిన రష్యా

మాస్కో : చంద్రుడి మీదకు రష్యా మూన్ ల్యాండర్ లూనా - 25ను పంపనుంది. తాజాగా మ్యూన్ ల్యాండర్‌ను ప్రయోగించే తేదీని రష్యా స్పేస్ ఏజెన్సీ రాస్కాస్‌మస్ ప్రకటించింది. ఈ ఏడాది జూలై 13వ తేదీన లూనా - 25ను లాంచ్ చేయనున్నట్లు రాస్కాస్‌మస్ తెలిపింది. అయితే ఈ ప్రయోగం గతేడాది సెప్టెంబర్‌లోనే జరగాల్సి ఉండగా.. సాంకేతిక కారణాల వల్ల రాస్కాస్‌మస్ వాయిదా వేసింది. కాగా, 1976 తర్వాత మళ్లీ ఈ ఏడాదే చంద్రుడి మీదకు రష్యా లూనార్ ప్రోబ్‌ను పంపిస్తోంది. ఈసారి ఎన్ని అవాంతరాలు వచ్చినా.. లూనా - 25 ప్రయోగాన్ని సమర్థవంతంగా చేపట్టనున్నట్లు రాస్కాస్‌మస్ తెలిపింది. 30 కిలోల సైంటిఫిక్ ఎక్విప్మెంట్‌తో లూనా నింగికి ఎగరున్నది. చంద్రుడిపై అనేక పరీక్షలను ఆ మిషన్ ద్వారా చేపట్టనున్నారు. లూనా - 25 చంద్రుడి దక్షిణ ధ్రువంలో ఉన్న బొగుస్లవిస్కీ క్రేటర్ వద్ద ల్యాండ్ అయ్యే అవకాశాలు ఉన్నాయని రాస్కాస్‌మస్ వెల్లడించింది. చంద్రునిపై ప్రయోగాలు ఒక్క రష్యానే కాదు.. ఇతర దేశాలు అంతరిక్షంలోకి తమ వ్యోమగాముల్ని పంపిస్తున్నాయి. భారత్ ఈ ఏడాది ఆగస్టులో చంద్రయాన్ - 3 ప్రయోగాన్ని చేపట్టనున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం చైనా కూడా లూనార్ ప్రయోగాలు చేపట్టింది. ఇక అమెరికా 2025లో చంద్రుడిపై తన వ్యోమగాములను దింపేందుకు ప్రయత్నిస్తోంది.

మళ్లీ మంచులో చిక్కుకున్న అమెరికా

- శీతాకాలపు మంచు తుఫానుతో కడగండ్లు
- 2000 విమాన సర్వీసుల రద్దు
- 9 లక్షల ఇళ్లకు నిలిచిపోయిన విద్యుత్

వాషింగ్టన్: అమెరికా మరోమారు మంచులో చిక్కుకుపోయింది. వేలాది విమానాల రద్దు, విద్యుత్ నిలిపివేత, రహదారుల దిగ్బంధనంతో అక్కడి ప్రజానీకం కడగండ్లు ఎదుర్కొంటున్నారు. శీతాకాల మంచు తుఫాను గురువారం నాడు తీవ్రస్థాయి విరుచుకుపడింది. పశ్చిమ తీరం నుంచి గ్రేట్ లేక్స్ వరకు ఎడతెరిపి లేకుండా భారీగా మంచు కురుస్తోంది. దీంతో ఆరు రాష్ట్రాల్లో 9 లక్షల ఇళ్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. కాగా 24 పైగా రాష్ట్రాల్లో 2.4 కోట్ల మంది ప్రజలు మంచు తుఫాను ప్రభావానికి గురైనట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఒక మిచిగాన్ రాష్ట్రంలోనే 6.7 లక్షల ఇళ్లకు విద్యుత్ నిలిపేశారు. దాదాపు 2000 విమాన సర్వీసులు రద్దయ్యాయి. లాస్‌ఏంజెల్స్ సమీపంలో సాధారణంగా వెచ్చగా ఉండే ప్రాంతాలకు సైతం భారీ హిమపాతం హెచ్చరికలు జారీ అయ్యాయి. మిన్నెసోటాలో పరిస్థితులు తీవ్రమయ్యే అవకాశం ఉందని జాతీయ వాతావరణ సేవల విభాగం హెచ్చరించింది. గంటకు 55 నుంచి 70 కిలోమీటర్లతో వీచే గాలులతో కలిపి భారీగా మంచు కురిసే అవకాశం ఉందని తెలిపింది. డెన్వర్, సాల్ట్ లేక్ సిటీ, మినియాపొలిస్, సెయింట్ పాల్, వ్యోమింగ్‌లలోనూ పరిస్థితులు దారుణంగా మారాయి.



మంచులో కురుకుపోయిన వాహనాలు

© Neil Blake/The Grand Rapids Press/AP/dpa/picture alliance

ఇలా అమెరికా పశ్చిమ, ఉత్తర ప్రాంతాలు చలితో వణుకుతుంటే.. తూర్పు ప్రాంతాల్లో అసాధారణ ఉష్ణోగ్రతలు నమోదవుతుండటం గమనార్హం. ముఖ్యంగా ఒహైయో వ్యాలీ, మధ్య అట్లాంటిక్‌లలో సగటు కంటే 40 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని జాతీయ వాతావరణ శాఖ తెలిపింది.



జునైద్, నజీర్ కుటుంబాలకు కిసాన్‌సభ సాయం

- ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున సాయం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాజస్థాన్‌లోని భరత్‌పూర్ జిల్లా ఘాట్మికాలో గో గూండాల చేతిలో దారుణ హత్యకు గురైన జునైద్, నజీర్ కుటుంబాలకు కిసాన్‌సభగా అండగా నిలిచింది. అఖిల భారత కిసాన్‌సభ (ఎఐకెఎస్) ప్రధానకార్యదర్శి విజూ కృష్ణన్, కోశాధికారి పి కృష్ణప్రసాద్, ఉపాధ్యక్షులు ఇంద్రజిత్ సింగ్, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐఎడబ్ల్యుయు) సహాయ కార్యదర్శి విక్రమ్ సింగ్, సిఐటియు నాయకులు సత్బీర్ సింగ్‌తో కూడిన బృందం గురువారం ఘాట్మికాకు వెళ్లి జునైద్, నజీర్ కుటుంబ సభ్యులను ఓదార్చారు రెండు కుటుంబాలకు తాత్కాలిక సాయంగా ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున సాయం అందించారు. జునైద్ సోదరులు యూసుఫ్, జాఫర్ తమ బాధను కిసాన్ సభ నాయకులతో పంచుకున్నారు. జునైద్ ఇదే గ్రామంలో చిన్న దుకాణం నడుపేవారు. ఒక పెళ్లి కార్యక్రమం నిమిత్తం జునైద్.. తన స్నేహితుడు, డ్రైవర్ నజీర్‌తో కలిసి ఈనెల 15న హర్యానా వెళ్లారు. కానీ ఆ తర్వాత తిరిగిరాలేదు. హర్యానాలోని భివానీలోని లోహారులో ఇద్దరి మృతదేహాలు కాలిపోయివున్నాయి. గో గూండాలే వారిని కిడ్నాప్ చేసి, 15 గంటల పాటు కొట్టి, ఆపై నిప్పంటించినట్లు స్థానికులు తెలిపారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేసేందుకు కిసాన్‌సభ అండగా ఉంటుందని నాయకులు హామీ ఇచ్చారు. ఇది మొదటి విడత సాయమని, రెండో విడత మళ్లీ అందిస్తామని అన్నారు. జునైద్ పిల్లలను కూడా నేతలు ఓదార్చారు. నజీర్ ఇంటికి చేరుకున్న నాయకులు అతని సోదరులు మహమూద్, హమీద్, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముస్లింలు, దళితులు, గిరిజనులపై జరుగుతున్న దాడులకు నిరసనగా గ్రామంలోని మసీదు దగ్గర నిర్వహించిన నిరసన ధర్నాలో నాయకులు మాట్లాడారు. కాగా, జంట హత్యల్లో ప్రధాన పాత్ర ఉన్నట్లు భావిస్తున్న భజరంగ్ దళ్ నేత సోనూ మణేశ్వర్‌ను కాపాడేందుకు ప్రణాళికాబద్ధంగా ప్రయత్నం జరుగుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిందితుల జాబితా నుంచి సోనూ పేరును రాజస్థాన్ పోలీసులు తొలగించారు. కేంద్ర మంత్రులు అమిత్ షా, అనురాగ్ ఠాకూర్‌లతో సోనూ ఉన్న ఫోటోలు బయటకు వచ్చాయి.

తమిళనాడులో ఘోర ప్రమాదం

- బస్సు, ట్రాక్టర్ ఢీకొని ఐదుగురు మృతి
- మరో ఏడుగురికి తీవ్ర గాయాలు
- కృష్ణగిరి సమీపంలో ఘటన



కృష్ణగిరి : తమిళనాడులోని కృష్ణగిరిలో గురువారం ఉదయం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. వ్యవసాయ కార్మికులతో వెళుతున్న ట్రాక్టర్‌ను ఒక ప్రైవేటు లగ్జరీ బస్సు ఢీ కొనడంతో ఐదుగురు కష్టజీవులు ప్రాణాలు కోల్పోయారు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. కృష్ణగిరి జిల్లాలోని కావేరిపట్నం సమీపంలోని ఎర్రహల్లి వద్ద ఈ ప్రమాదం జరిగింది. ధర్మపురి జిల్లాలోని నూలహల్లి తాలూకా శవులూరు గ్రామానికి చెందిన వ్యవసాయ కార్మికులు ఆంధ్రప్రదేశ్‌లోని డెకోట గ్రామానికి వ్యవసాయ పనుల కోసం ట్రాక్టర్‌పై వెళుతున్నారు. ఈ ట్రాక్టర్‌ను శివకాశీ నుంచి బెంగళూరు వెళుతున్న ఓమ్ని బస్సు ఎర్రహల్లి వద్ద ఢీ కొట్టింది. ఈ సమయంలో ట్రాక్టర్‌పై 12 మంది ఉన్నారు. వీరిలో మూడు నెలల శిశువుతో సహా ఐదుగురు మృతి చెందారు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడగా వారిని కృష్ణగిరి ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రికి తీసుకుని వెళ్లారు. మృతుల్ని మునుసామి (50), మల్లి (65), ముతు (20), వాసంతి (45)గా గుర్తించారు. ఈ ప్రమాదంపై కావేరిపట్నం పోలీసులు కేసు నమోదు చేశారు. డ్రైవర్ కరుపుసామి (50)ను అదుపులోకి తీసుకున్నారు. ప్రమాదస్థలాన్ని కృష్ణగిరి జిల్లా కలెక్టర్ దీపక్ జాకోబ్ సందర్శించారు. అలాగే వైద్య కళాశాల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల్ని పరామర్శించారు.

రసాభాసగా స్టాండింగ్ కమిటీ ఎన్నిక

- శుక్రవారానికి వాయిదా

న్యూఢిల్లీ : ఢిల్లీ మేయర్ ఎన్నిక ముగిసినప్పటికీ.. ఆప్, బిజెపి మధ్య మరోసారి ఉద్రిక్తతలు తలెత్తాయి. డిప్యూటీ మేయర్, స్టాండింగ్ కమిటీని ఎన్నుకునేందుకు గురువారం అసెంబ్లీలో కౌన్సిలర్లు సమావేశమైన కొద్దిసేపటికే సభ రసాభాసగా మారింది. అర్ధరాత్రి హైడ్రామా నెలకొంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. ఎంసిడి మేయర్‌గా ఎన్నికైన ఆప్ సభ్యురాలు షెల్లీ ఒబెరాయ్ సభ్యుల ఎంపిక ప్రక్రియను నిర్వహిస్తుండగా.. బిజెపి కౌన్సిలర్లు దాడికి దిగారు. కౌన్సిలర్లు కేకలు వేస్తూ, ఒకరిపై మరొకరు పిడిగుద్దుల వర్షం కురిపించుకున్నారు. రేఖా గుప్తా మైక్ లను ధ్వంసం చేశారు. మరికొందరు నీళ్ల బాటిళ్లు, యాపిల్ పళ్లతో పాటు చివరికి బ్యాలెట్ బాక్సులను కూడా విసిరికొట్టారు. కొందరు ఘర్షణ పడుతుంటే.. ఇంకొందరు వీడియోలు తీశారు. దీంతో కౌన్సిల్ కార్యకలాపాలు బుధవారం సాయంత్రం నుంచి ఎనిమిదిసార్లు వాయిదా పడుతూ.. గురువారం కౌన్సిల్ రద్దయింది. దీంతో సభను శుక్రవారానికి వాయిదా వేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తాను స్టాండింగ్ కమిటీ ఎన్నిక నిర్వహిస్తుంటే.. బిజెపి కౌన్సిలర్లు తనపై దాడి చేసేందుకు యత్నించారని ఢిల్లీ మేయర్ ట్వీట్ చేశారు. బిజెపి సభ్యుల తీరు సిగ్గుచేటని, అది వారి గుండాగిరికి నిదర్శనమని ధ్వజమెత్తారు. ప్రజలు తమను విశ్వసించారని, క్రాస్ ఓటింగ్ కు తాము భయపడటం లేదని అన్నారు. బిజెపి ఓటమి పాలైందని.. అందుకే వారు భయపడుతుండవచ్చని ఎద్దేవా చేశారు. బిజెపి కౌన్సిలర్ల ప్రవర్తన దిగ్భ్రాంతిని కలిగించిందని, ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ మండిపడ్డారు.

క్లాసికల్ డాన్సర్, పద్మభూషణ్ అవార్డు గ్రహీత కనక్ రెలే కన్నుమూత



అహ్మదాబాద్ : ప్రముఖ క్లాసికల్ డాన్సర్, పద్మభూషణ్ అవార్డు గ్రహీత కనక్ రెలే (85) గుండెపోటుతో కన్నుమూశారు. ఆమె కొన్నిరోజుల క్రితం గుండెపోటుకు గురై ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. కాగా, గురువారం ఉదయం చికిత్స పొందుతూ ఆమె తుదిశ్వాస విడిచినట్లు వైద్యులు వెల్లడించారు. కనక్ రెలే మృతికి పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని సినీనటి హేమామలిని, నృత్య కళాకారిణి సుధాచంద్రన్‌లు సోషల్ మీడియా వేదికగా నివాళులర్పించారు. గుజరాత్‌కు చెందిన కనక్ 1937లో జూన్ 11వ తేదీన జన్మించారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న ఆమె.. పశ్చిమబెంగాల్‌లోని శాంతినికేతన్‌లో విశ్వభారతి విశ్వవిద్యాలయంలో విద్యాభ్యాసం చేశారు. అలాగే మాంచెస్టర్ విశ్వవిద్యాలయం నుండి న్యాయశాస్త్రం చదివారు. ఇక ముంబయి విశ్వవిద్యాలయంలో నృత్యంలో పిహెచ్‌డి చేశారు. ఈమె భారతదేశపు అత్యంత సృజనాత్మక శాస్త్రీయ నృత్యకారులలో ఒకరిగా పేరు పొందారు. ఆమె నలంద నృత్య కళా మహావిద్యాలయ వ్యవస్థాపకురాలు. శాస్త్రీయ నృత్యానికి ఆమె చేసిన సేవలకు గానూ భారత ప్రభుత్వం ఆమెను పద్మశ్రీ, పద్మభూషణ్ అవార్డులతో సత్కరించింది.

బిజెపి వల్లే మేఘాలయలో అవినీతి : కాంగ్రెస్

షిల్లాంగ్ : బిజెపి ప్రోద్బలంతోనే మేఘాలయలో అవినీతి కంపు కొడుతోందని కాంగ్రెస్ తీవ్రంగా విరుచుకుపడింది. రాష్ట్రంలో అధికార ఎన్‌పిపి నేతృత్వ ప్రభుత్వం సాగిస్తున్న అక్రమాలకు, అవినీతికి కేంద్రంలోని బిజెపి ప్రోత్సాహం అందిస్తోందని పిసిసి అధ్యక్షులు విన్సెంట్ పాల్ విమర్శించారు. దేశంలోనే అత్యంత అవినీతి రాష్ట్రాల్లో మేఘాలయ ఒకటని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన ఆరోపణలను నిజమని, అయితే దీనికి బిజెపి ప్రోద్బలమే కారణమని ఆయన ఎద్దేవా చేశారు. 2018 ప్రారంభంలో ఎన్‌పిపి నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వంలో బిజెపి ఉన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఆదివాసీలు, మైనార్టీల వ్యతిరేకి బిజెపి అని పాల్ విమర్శించారు. ఈ నెల 27 జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 60 స్థానాల్లోనూ కాంగ్రెస్ పోటీ చేస్తున్నట్లు చెప్పారు.



మీకోసం

చేప, మాంసం కూరల్లో పెరుగు వేసి వండితే రుచికరమైన గ్రేవీ తయారవుతుంది.

జీవన సౌరభం

ప్రపంచాన్ని, దేశాన్ని, ప్రజలను మిథ్యగా భావించేవాడు ప్రపంచ సంక్షేమం కోసం నిజాయితీగా పోరాడలేడు.

తెలుగు వర్ణమాల



నోటి నుండి పలికే స్వరాలు
చిన్నగా పలికిన హ్రస్వాలు
పెద్దగా అరిచే దీర్ఘాలు
తెలుగు భాషలోని అచ్చులు..

వర్ణమాలలో హల్లులు
కఠినమైన పరుషాలు
సులభమైన సరళాలు
వర్గయుక్కులు మహా ప్రాణులు..

ముక్కు ద్వారా అనునాసికాలు
యరలవళ అంత స్థానాలు
ఊది పలికే వేళ ఊష్మాలు
అందరితో కలిసి
ఉభయాక్షరాలు..

కంఠ్యాలు తాలవ్యాలు
మూర్ధన్యాలు దంత్యాలు
ఓష్ఠ్యాలు స్థిరములు
మాతృభాషకే మకుటాలు..

వర్ణమాలకు తోడు గుణింతాలు
హల్లులకు అవసరమే ఒత్తులు
భాష లోని భాగాలే భాషాభాగాలు
తెలుగు భాషలోని విశేషణాలు..

వ్యక్తుల కొరకు
లింగములు
లెక్క పెట్టుటకు
వచనములు
కర్తల ఫలితాలు
క్రియలు
ఎప్పటికప్పుడు మారే కాలములు

పదాలను కలిపే సంధులు
అర్థాన్ని వివరించే సమాసాలు
పద్య గొప్పతనమే ఛందస్సులు
తెలుగు భాషకే అలంకారాలు..!!

మాతృభాషలో వ్యాకరణాలు
నేర్చుకుంటే మనకు రూపాలు
మాట్లాడే వాక్కులు ముద్దులు
వినేవారి చెవులకు విందులు..!!

కమ్మదనం అమ్మపాలు
తాగితే మధురాలు
అమ్మభాష అనురాగాలు
పలికిన పరవశాలు..!!

తల్లి నోటి మాటలు
నోరూరించే ఫలాలు
తేనెలొలికే మకరందాలు
చెరుకుగడ తీయదనాలు..!!

అమ్మ లాలి పాటలు
ఆనందముతో శిశువులు
లయబద్ధమైన శబ్దాలు
భాషలోనే మధురిమలు..!!


తెలుగు పదాల సరిగమలు
సంగీతానికి సంకేతాలు
అన్నమయ్య త్యాగయ్య పదాలు
భాష లోని గొప్పదనాలు..!!

తల్లిభాషలో తరగని అక్షర నిధులు
అమ్మ మనకు నేర్పినట్టి విధులు
తెలుగు భాష నేర్చుకుంటే ఘనులు
జీవితములో ఉండును
గుమగుమలు..!!

- కొప్పుల ప్రసాద్
98850 66235

లెక్క తేల్చండి

చిన్నారులూ... ఇక్కడున్న పట్టికలో రకరకాల బొమ్మలున్నాయి. వాటిని నెంబర్లు గా గుర్తించి గణించాము. చివరి లైన్లో ఉన్న బొమ్మల అంకెల ఆధారంగా మీరు జవాబు రాబట్టండి.



జవాబు : 78

నేను గీసిన బొమ్మ





భోగతి జాన్ ప్రకాష్‌రెడ్డి,
2వ తరగతి,
శ్రీవాణీ స్మార్ట్ ఇంగ్లీషుమీడియం స్కూలు,
పుట్లూరు గ్రామం, తాడిపత్రి,
అనంతపురం జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

నాన్న కలే నా లక్ష్యం ...

నిజ జీవిత ఘటనల ఆధారంగా *దంగల్* చిత్రం వచ్చింది. ఇది ఎంతో మంది క్రీడాకారుల్లో ఉత్తేజాన్ని ఇచ్చింది. ఇదే తీరులో మహి జీవితంలోనూ చోటు చేసుకుంది. అమ్మాయిగా పుట్టి అబ్బాయిలా పెరగడం తనకు కష్టమైనా తన తండ్రి కల నెరవేర్చడానికి రెజ్లర్‌గా మారింది. మగవాళ్లతో ధీటుగా కుస్తీ పడుతూ పతకాలు సాధిస్తోంది. ఆమె జీవితంలో కుస్తీ ఎలా ప్రారంభమైందో తన మాటల్లోనే విందాం.

"నా పేరు హన్సాబెన్ రాథోడ్. ఇంట్లో వారు, గ్రామస్తులు మహి అని ముద్దుగా పిలుస్తారు. నా తండ్రి, తాతలు కుస్తీ పోటీల్లో పాల్గొనేవారు. నాన్న అనిల్ పహల్వానీ క్రీడాకారుడే. కాని ఆర్థిక పరిస్థితుల కారణంగా పై స్థాయిలో ఆడలేదు. నానమ్మ, బంధువుల ఒత్తిడి వల్ల ఎక్కడా కోచింగ్ తీసుకోలేదు. దాంతో అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనలేదు. ఇంటి బాధ్యతల్లో పడి ఆటను వదిలేశాడు. అయినా ఒలింపిక్‌లో ఆడాలన్న కల మాత్రం వదులుకోలేదు. మా ద్వారా తన లక్ష్యం తీర్చుకోవాలని ఆశపడ్డాడు. మధ్యప్రదేశ్‌లోని దేపాల్‌పూర్ అనే చిన్న గ్రామం మాది. నాకు ఒక అన్న మహేష్ ఉన్నాడు.

ఎవరైనా పట్టణం వెళితే సినిమాలు, ఎగ్జిబిషన్లకు తీసుకెళతారు. నాన్న మాత్రం చిన్నతనంలో కుస్తీ పోటీలు జరిగిన ప్రతిచోటకూ తీసుకెళ్లేవాడు. పోటీదారులు ఎలా ఆడుతున్నారో, ఏ విధంగా అవతలి వాళ్లను ఓడిస్తున్నారో చూపించే వాడు. ఓడినవారు చేసిన తప్పులను చెప్పేవాడు. అలా కుస్తీ పట్ల ఆసక్తి కలిగించాడు. ఎనిమిదేళ్ల వయసులో కుటుంబం మొత్తాన్ని ఢిల్లీలో జరుగుతున్న కుస్తీ పోటీలకు తీసుకెళ్లారు. ఆ క్రీడా ప్రాంగణం అంతా సందడిగా ఉంది. రెజ్లర్లు పోటాపోటీగా పాల్గొన్నారు. నాకూ ఆడాలనిపించింది. ఆ మరుసటి రోజు నుంచే నాన్న నాకు, అన్నయ్యకు శిక్షణ ఇవ్వడం ప్రారంభించాడు.

ఉదయాన్నే పొలం దగ్గరకు వెళదాం పదండి అంటూ తీసుకెళ్లాడు. అక్కడ ప్లాస్టిక్ పట్టా పరిచి ఉంది. అందులో సాధన చేశాం. అప్పటివరకూ నాన్నలో మంచి మనిషిని చూశా. మా పట్ల ప్రేమ కనిపించింది. ఒక్కసారిగా కోచ్‌లా మారిపోయాడు. కఠినంగా శిక్షణ ఇచ్చేవాడు. బాధ పడుతున్నా... చేయలేను అన్నా జాలి పడేవాడు కాదు. మళ్లీ మళ్లీ చేయమనేవాడు. మమ్మల్ని ఊరిలో జనం వింతగా చూశారు. నాన్నను అరిచారు. ఆడపిల్ల చేత ఇలా చేయిస్తున్నావు నీవు తండ్రివేనా? అన్నారు. నాన్న అవేమి పట్టించుకోలేదు. బంధువులు ఇంటికి వచ్చి గొడవపడ్డారు. ఆడపిల్లలకు పెళ్లి చేయాలి. తనతో ఈ ఆటలు ఆడించడం మంచిది కాదన్నారు. నాకూ నిజమేననిపించింది. నాకు జుట్టు పొడవు పెంచుకోవడం, అందరిలా మంచి మంచి డ్రస్‌లు వేసుకోవడం ఇష్టం. కాని అవేమి కుదరవని చెప్పేవాడు నాన్న.





బాధ కలిగేది. అన్నతో సమానంగా నాకూ క్రాఫ్ చేయించేవాడు. మగపిల్లల డ్రస్‌లే నాకూ కొనేవాడు. మొదట్లో నన్ను వింతగా చూసిన జనం, నెమ్మదిగా అలవాటుపడ్డారు. ఎక్కువగా అబ్బాయిలతో కుస్తీ పోటీల్లో పాల్గొన్నాను. 'అమ్మాయి రా వెంటనే పడేయేచ్చు' అనేవారు. ఆ మాటలతో కోపమూ వచ్చేది. వాళ్లని ఓడించాలన్న కసీ పెరిగింది. అలా ఎన్నో బహుమతులు సాధించా. మొదట బంగారు కప్ సాధించి ఊరిలోకి వెళితే జనం పూల దండలతో స్వాగతం పలికారు. అభినందించారు. అది చూసి నాన్న గర్వించాడు. అన్న మహేష్ కూడా మంచి క్రీడాకారుడుగా తయారయ్యాడు. జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొంటున్నాడు.

అమ్మ మరణం

కరోనా సమయంలో అమ్మ చనిపోయింది. దాంతో కుటుంబం మొత్తం కుంగిపోయింది. నాన్న బాధను దిగమింగి నన్ను, అన్నయ్యను పోటీలకు పంపించాడు. అప్పుడు జాతీయ స్థాయి పోటీల్లో ఆడి రజతం సాధించా.అమ్మకు నివాళిగా అర్పించా. ఇంటి దగ్గరే ఉంటే అమ్మను తలచుకుంటూ ఆట మీద ఏకాగ్రత పెట్టలేకపోతున్నామని గ్రహించి నన్ను ఇన్‌స్పైర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ అకాడమీలో చేర్చాడు. దానికోసం మా పొలం అమ్మేశాడు. అకాడమీకి ఒలింపియన్లు నీరజ్ చోప్రా, సునీల్‌కుమార్, సంగీతా ఫోగట్ వచ్చారు. వారి మాటలు ప్రేరణ కలిగించాయి. వారి స్ఫూర్తితో ఆడాలని నిర్ణయించుకున్నా. కోచ్ సుశీల్ కుమార్ శిక్షణలో ఫుట్‌వర్క్ మెరుగైంది. ప్రత్యేక దృష్టి పెట్టి ఫోగాట్ వద్ద కూడా శిక్షణ ఇప్పించారు. 2021లో హంగేరీలో జరిగిన అండర్-17 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొని ఏడో స్థానం సాధించా. అదే ఏడాది అండర్-17 ఓపెన్ నేషనల్స్‌లో కాంస్యం సాధించా. నాన్నకు తృప్తి కలగలేదు. మరింత కష్టపడాలని ప్రోత్సహించారు. ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధించడం ఆయన కల. అది ఇప్పుడు నా లక్ష్యం. క్యూబా క్రీడాకారుడు యాండ్రో క్వింటానా వద్ద కోచింగ్ తీసుకుంటున్నా. లక్ష్య సాధన దిశగా అడుగులు వేస్తున్నా."



ప్రశాంతంగా ఉండాలి .. ప్రణాళికతో చదవాలి!



సంక్రాంతి వెళ్లిన దగ్గర నుంచి పబ్లిక్ పరీక్షల వాతావరణం మొదలవుతుంది. ఏప్రిల్‌లో టెన్త్, ఇంటర్ విద్యార్థులకు పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ కాలంలో విద్యార్థులు ఒత్తిడికి గురవుతారు. ఏది ఎలా చదవాలో తెలియక సరిగ్గా నిద్రపోరు. సమయానికి తినరు. కొన్ని సూచనలు పాటించడం ద్వారా పిల్లలను ప్రశాంతంగా ఉంచి, పరీక్షలకు సన్నద్ధం చేయాలి.

- ఇంట్లో భావోద్వేగ వాతావరణం అనుకూలంగా ఉండాలి. విపరీతమైన ఆత్రుత, కోపం ప్రదర్శించడం, భయపడటం వంటివి పిల్లల జ్ఞాపకశక్తిని నాశనం చేస్తాయి. ఇంట్లో ప్రశాంతమైన వాతావరణం ఉండేలా చూడాలి.
- పిల్లలు ముఖ్యమైన పాఠాలను ఉదయం వేళలో చదవాలి. అప్పుడు మెదడు ప్రశాంతంగా ఉండి చదివింది అర్థమవుతుంది. గుర్తుండిపోతుంది.
- కష్టమైన సూత్రాలను, ఫార్ములాలను పేపర్ మీద పదే పదే రాసుకోవాలి. దాంతో బట్టీకొట్టే పద్ధతి తగ్గి పాఠాలను అర్థం చేసుకోవడం పెరుగుతుంది.
- రోజుకు కనీసం ఏడు గంటలు నిద్రపోవాలి. మధ్యాహ్నం నిద్రపోవడం మంచిది కాదు. ఎక్కువగా మేల్కొని చదివితే జ్ఞాపకశక్తి తగ్గిపోతుంది.
- ప్రతిరోజూ అన్ని సబ్జెక్టులను చదువుకునేలా ప్రణాళిక వేసుకోవాలి. ముందు సులభంగా అర్థమయ్యే పాఠాలను చదువుకోవాలి. ఆ తర్వాత కష్టంగా ఉండే పాఠాలను చదవాలి.
- విద్యార్థులు తమ షెడ్యూల్ ప్రకారం అన్ని సబ్జెక్ట్‌కు సమానమైన సమయం కేటాయించాలి. ఇష్టమైనదని ఎక్కువ సేపు, రాదని తక్కువ సమయం చదవకూడదు. వాయిదా వేయకూడదు.
- కఠినంగా ఉన్న అంశాలను పాయింట్ల రూపంలో రాసుకుని చదవడం మంచిది.
- ఒత్తిడిని అధిగమించడానికి కాసేపు చదువును పక్కనబెట్టి ఆటలు ఆడాలి. సమతుల్య ఆహారం తీసుకోవాలి.
- ఎంత చదివినా గుర్తుండవు అనుకునే పాఠాలను స్నేహితులతో గానీ, కుటుంబసభ్యులతో చర్చిస్తూ చెప్పాలి. లేదా బోర్డు మీద రాస్తూ చదవాలి.
- చదివే క్రమంలో పాఠాల్లో అనుమానాలు వస్తే టీచర్ల వెంటనే అడగాలి.

ఆస్కార్ ప్రమోషన్లలో ఆర్ఆర్ఆర్



మార్చి 12న జరగబోయే ఆస్కార్ పురస్కారాలు వేడుక దగ్గరపడుతుండడంతో 'ఆర్ఆర్ఆర్' చిత్ర బృందం ప్రమోషన్స్ వేగవంతం చేసింది. అందులో భాగంగా రామ్ చరణ్ అమెరికాలో పాపులర్ షో అయిన 'గుడ్ మార్నింగ్ అమెరికా'లో పాల్గొన్నారు. అలాగే మేకర్స్ కొత్త ట్రైలర్‌ను విడుదల చేశారు. అమెరికా 200 థియేటర్లలో ఆర్ఆర్ఆర్ సినిమాను రీ రిలీజ్ చేయనున్నారు. మార్చి 3 నుంచి ఈ ప్రదర్శనలు అందుబాటులో ఉండనున్నాయి. ఈ ప్రమోషన్లలో కీరవాణి అతి త్వరలోనే చేరతారని సమాచారం. 'మీట్ అండ్ గ్రీట్ షోస్'లో చిత్ర బృందం అభిమానులతో కూడా ముచ్చటించనున్నట్టు తెలుస్తోంది.

మీమ్స్, రీల్స్ దృష్టిలో ఉంచుకుంటాను..



సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన పుష్ప సినిమా పాటలు, డైలాగులు సోషల్ మీడియాలో బాగా వైరల్ అయ్యాయి. ఇప్పుడు దీని సీక్వెల్‌గా రూపొందుతోన్న 'పుష్ప-2' చిత్రంలో కూడా ఆ తరహా డైలాగులు, పాటలు ఉంటాయని చెబుతున్నారు సుకుమార్. తాజాగా ఆయన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ సినిమాల విషయంలో సోషల్ మీడియా, రీల్స్ ఎంత ముఖ్యమైనవిగా మారాయో తెలిపారు. 'నేను సినిమాకు సంబంధించిన డైలాగులు, పాటలు రాసేటప్పుడు అవి ఇన్‌స్టా రీల్స్, యూట్యూబ్ షార్ట్స్‌లో వస్తాయని భావించి రాస్తాను. మనం రాసే డైలాగులు సోషల్ మీడియాలో అభిమానులను ఎంతో ప్రభావితం చేస్తాయి. 'పుష్ప' సినిమా విజయం వెనక ఇది కూడా ఒక భాగమే. అందుకే 'పుష్ప2'కు కూడా అదే వ్యూహాన్ని కొనసాగిస్తున్నా" అని సుకుమార్ తెలిపారు.

మిస్టర్ కల్యాణ్ ట్రైలర్

ఉషశ్రీ సమర్పణలో శ్రీ దత్తాత్రేయ క్రియేషన్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న సినిమా 'మిస్టర్ కల్యాణ్'. ఫ్యామిలీ, లవ్ అండ్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ చిత్రంలో మాన్యం కృష్ణ, అర్చన, హీరో, హీరోయిన్లుగా నటించారు. ఈ చిత్రంతో పండు దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. సప్తగిరి, ధనరాజ్, తాగుబోతు రమేష్ కీలక పాత్రల్లో నటించారు. షూటింగ్ పూర్తయిన నేపథ్యంలో చిత్ర ట్రైలర్‌ను దర్శకుడు నక్కిన త్రినాథరావు విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర బృందానికి ఆయన బెస్ట్ విషెస్ తెలియజేశారు.





'వావాథి...' సాంగ్ విడుదల

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ తొలి తెలుగు చిత్రం 'సార్'. తమిళంలో వాథి టైటిల్‌తో తెరకెక్కింది. టాలీవుడ్ దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వం వహించిన చిత్రం ఫిబ్రవరి 17న విడుదలైంది. ప్రేక్షకులకు సర్‌ప్రైజ్ అంటూ దర్శకుడు వీడియో విడుదల చేశాడు. చిత్రంలో సూపర్ హిట్ సాంగ్ అయిన 'వావాది.;' తమిళంలో ధనుష్ పాడిన వీడియోను లాంచ్ చేశారు మేకర్స్. సార్ చిత్రంలో సముద్రఖని, తనికెళ్లభరణి, సాయికుమార్, నర్రా శ్రీనివాస్, హైపర్ ఆది ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మించాయి. జీవీ ప్రకాశ్ కుమార్ కంపోజ్‌చేసిన పాటలకు మంచి స్పందన వస్తోంది. సార్ చిత్రంలో మలయాళ నటి సంయుక్తామీనన్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషించింది.

కనుల చాటు మేఘమా ...



యువ హీరో నాగశౌర్య నటిస్తోన్న చిత్రం 'ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి'. రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మాళవికా నాయర్ హీరోయిన్. ఈ చిత్రం మార్చి 17న థియేటర్లలో విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. ప్రమోషన్స్ లో భాగంగా ఈ సినిమా నుంచి 'కనుల చాటు మేఘమా..' సాంగ్ లిరికల్ వీడియోను మేకర్స్ విడుదల చేశారు. లక్ష్మి భూపాల రాసిన ఈ పాటను కళ్యాణి మాలిక్ కంపోజ్ చేశారు. ఈ చిత్రంలో శ్రీనివాస్ అవసరాల, మేఘ చౌదరి, అశోక్ కుమార్ కీలక పాత్రలు పోషించారు. దాసరి ప్రొడక్షన్స్‌తో కలిసి పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తోంది.

ఆహాలో 'మాటరాని మౌనమిది'

సుకు పూర్వాజ్ దర్శకత్వంలో వాసుదేవ్, ప్రభాకర్ సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'మాటరాని మౌనమిది'. మహేష్ దత్త, సోని శ్రీవాస్తవ జంటగా నటించారు. ఆగస్టులో విడుదలైన ఈ చిత్రం నేటి నుండి ఆహాలో స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ, ఆహా చిత్ర ట్రైలర్‌ను విడుదల చేసింది. మల్టీ జానర్ థ్రిల్లర్‌గా ఈ సినిమాని తెరకెక్కించారు. 'పుష్పకవిమానం' తరహాలో మూకీ సినిమాగా తెరకెక్కించాలనుకున్న ఈ చిత్రంలో ప్రధాన పాత్రలకి సంభాషణలు ఉండవు. అనుకోని పరిస్థితులు ఎదురైతే ఆ సందర్భాన్ని వాళ్లెలా దాటుకుని ముందుకు వెళతారన్నది ఈ సినిమాలో చూపించారు.



హర్మన్, రోడ్రిగ్స్ పోరాటం వృథా

- సెమీస్‌లో ఐదు పరుగుల తేడాతో టీమిండియా ఓటమి
- ఫైనల్‌కు ఆస్ట్రేలియా



టీమిండియా విజయావకాశాలను దెబ్బతీసిన హర్మన్, యస్తికా భాటియా రనౌట్స్

హోరాహోరీగా సాగిన టి20 మహిళల ప్రపంచకప్ సెమీఫైనల్లో భారతజట్టు ఐదు పరుగుల తేడాతో ఓడి నిరాశపరిచింది. చివరి ఓవర్ వరకు నువ్వా.. నేనా.. అన్నట్టు సాగిన సెమీస్ పోరులో టీమిండియా ఆస్ట్రేలియాకు ముచ్చెమటలు పట్టించింది. ఓ దశలో విజయావకాశాలు టీమిండియా పక్షాన ఉన్నా.. హర్మన్, రోడ్రిగ్స్, రిచా నిష్క్రమణతో విజయావకాశాలు దూరమయ్యాయి. ఈ క్రమంలో టీమిండియా చివరి 18బంతుల్లో 31పరుగులు చేయాల్సిన దశలో.. దీప్తి శర్మ పోరాడినా ప్రయోజనం లేకపోయింది. తొలుత టాపార్డర్ విఫలం.. ఆ తర్వాత రోడ్రిగ్స్, హర్మన్ స్ఫూర్తి దాయక ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నారు. చివర్లో ఆదుకొనే బ్యాటర్స్ లేక ఈసారి టి20 ప్రపంచకప్‌లో టీమిండియా సెమీస్‌లోనే నిష్క్రమించింది.

కేప్‌టౌన్: డిఫెడింగ్ ఛాంపియన్, ఐదుసార్లు టి20 ప్రపంచకప్ టైటిల్ విజేత ఆస్ట్రేలియా మహిళలజట్టుకు టీమిండియా ముచ్చెమటలు పట్టించింది. ఆస్ట్రేలియా నిర్దేశించిన 173పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారతజట్టు నిర్ణీత ఓవర్లు పూర్తయ్యేసరికి 167పరుగులు చేయ గల్గింది. రోడ్రిగ్స్, హర్మన్ క్రీజ్‌లో ఉన్నంతవరకు విజయావకాశాలు భారత్ పక్షాన ఉన్నా.. వీరిద్దరి నిష్క్రమణ తర్వాత రిచా ఘోష్ కూడా స్వల్ప స్కోర్‌కే ఔట్ కావడం గెలుపు అవకాశాలు దెబ్బతిన్నాయి. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 172పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్ బెత్ మూనీ(54), కెప్టెన్ మెగ్ లానింగ్ 49(నాటౌట్), ఆష్లే గార్డినర్(31), అలీసా హీలా(25) బ్యాటింగ్‌లో రాణించారు. టీమిండియా బౌలర్లలో శిఖా పాండేకు రెండు, దీప్తి శర్మ, రాధా యాదవ్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. అనంతరం 173పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియాకు ఓపెనర్లు షెఫాలీ వర్మ(9), మంధాన(2)కి తోడు వన్ డౌన్‌లో వచ్చిన యస్తికా భాటియా(4) ఘోరంగా విఫలమయ్యారు. దీంతో భారతజట్టు 28పరుగులకే 3వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్(52; 34బంతుల్లో 6ఫోర్లు, సిక్సర్), జెమీమా రోడ్రిగ్స్(43; 24బంతుల్లో 6ఫోర్లు) ఆదుకున్నారు. దీంతో భారతజట్టు 10ఓవర్లలో 3వికెట్ల నష్టానికి 93 పరుగులు చేసి లక్ష్యాన్ని ఛేదించేలా కనిపించింది. ఈ క్రమంలో రోడ్రిగ్స్.. బ్రౌన్ వేసిన బౌన్సర్‌ను అనవసరంగా ఆడి కీపర్‌కు హీలీకి క్యాచ్ ఇచ్చి ఔటైంది. ఆ తర్వాత హర్మన్ అర్ధసెంచరీ పూర్తయ్యాక చేసిన ఓ తప్పిదంతో రనౌట్ అయ్యింది. ఆ తర్వాత రిచా ఘోష్ ధాటిగా ఆడే క్రమంలో 14పరుగులకే పెవీలియన్‌కు చేరడంతో భారత్ విజయావకాశాలు దెబ్బతిన్నాయి. చివరి 18బంతుల్లో 31పరుగులు చేయాల్సిన దశలో 18వ ఓవర్‌లో 11 పరుగులు చేసినా.. ఆ తర్వాత ఓవర్‌లో 4పరుగులే రావడంతో.. చివరి 6బంతుల్లో 16పరుగులు చేయాల్సి వచ్చింది. ఆ దశలో భారత్ 10పరుగులు చేసి ఓటమిపాలైంది. ఈ గెలుపుతో ఆస్ట్రేలియా మహిళల జట్టు 7వసారి ఫైనల్లోకి దూసుకెళ్లింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గార్డినర్‌కు లభించగా.. నేడు దక్షిణాఫ్రికా-ఇంగ్లండ్ జట్ల మధ్య జరిగే మరో సెమీస్ విజేతతో ఆస్ట్రేలియా జట్టు ఆదివారం ఫైనల్లో తలపడనుంది.

స్కోర్‌బోర్డు..

ఆస్ట్రేలియా మహిళల ఇన్నింగ్స్: హీలీ (స్టంప్)రిచా (బి)రాధా 25, మూనీ (సి)షెఫాలీ (బి)శిఖా 54, లానింగ్ (నాటౌట్) 49, గార్డ్‌నర్ (బి)దీప్తి 31, హర్రీస్ (బి)శిఖా పాండే 7, పెర్రీ (నాటౌట్) 2, అదనం 4. (20 ఓవర్లలో 4వికెట్ల నష్టానికి) 172పరుగులు. **వికెట్ల పతనం:** 1/52, 2/88, 3/141, 4/148 **బౌలింగ్:** రేణుకా సింగ్ 4-0-41-0, దీప్తి శర్మ 4-0-30-1, శిఖా పాండే 4-0-32-2, రాధా యాదవ్ 4-0-35-1, స్నేహ్ రాణా 4-0-33-0

ఇండియా మహిళల ఇన్నింగ్స్: షెఫాలీ వర్మ (ఎల్‌బి)స్కట్ 9, మంధాన (ఎల్‌బి)గార్డ్‌నర్ 2, యస్తికా భాటియా (రనౌట్)గ్రేక్ హర్రీస్/హీలీ) 4, రోడ్రిగ్స్ (సి)హీలీ (బి)బ్రౌన్ 43, హర్మన్‌ప్రీత్ (రనౌట్)గార్డ్‌నర్/హీలీ 52, రిచా ఘోష్ (సి)మెక్‌గ్రాత్ (బి)బ్రౌన్ 14, దీప్తి శర్మ (నాటౌట్) 20, స్నేహ్ రాణా (బి)జొన్నాసెన్ 11, యాధా యాదవ్ (సి)పెర్రీ (బి)గార్డ్‌నర్ 0, శిఖా పాండే (నాటౌట్) 1, అదనం 11. (20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి) 167పరుగులు. **వికెట్ల పతనం:** 1/11, 2/15, 3/28, 4/97, 5/133, 6/135, 7/157, 8/162

బౌలింగ్: గార్డ్‌నర్ 4-0-37-2, స్కట్ 4-0-34-1, బ్రౌన్ 4-0-18-2, పెర్రీ 1-0-14-0, జొన్నాసెన్ 3-0-22-1, వరేహామ్ 3-0-29-0, మెక్‌గ్రాత్ 1-0-13-0

మార్ష్, మ్యాక్స్‌వెల్‌కు చోటు

వన్డే జట్టును ప్రకటించిన క్రికెట్ ఆస్ట్రేలియా

మెల్‌బోర్న్: భారత్‌తో జరిగే మూడు వన్డేల సిరీస్‌కు ఆస్ట్రేలియా జట్టు(సిఏ)ను ప్రకటించింది. క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించిన 16 మంది ఆటగాళ్ల జాబితాలో పేస్ బౌలర్ పేసర్ రిచర్డ్‌సన్‌తో పాటు గ్లెన్ మ్యాక్స్‌వెల్ మిచెల్ మార్ష్‌లు తిరిగి జట్టులో చోటు దక్కించుకున్నారు. వన్డే జట్టుకు కెప్టెన్‌గా పాట్ కమిన్స్ బాధ్యతలు నిర్వర్తించనున్నారు. సీనియర్ ఆటగాళ్లు వార్నర్, స్మిత్, లబూషేన్ కూడా జట్టుకు అందుబాటులో ఉండనున్నారు. చీఫ్ సెలెక్టర్ జార్జ్ బెయిలీ ఆస్ట్రేలియా వన్డే జట్టు వివరాలను వెల్లడించారు. ఈ ఏడాది జరిగే ఐసిసి వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకొని అత్యుత్తమ జట్టును ప్రకటించినట్లు బెయిలీ వెల్లడించారు. మార్చి 17న ముంబైలో, 19న విశాఖలో, 22న చెన్నైలో వన్డే మ్యాచ్‌లు జరగనున్నాయి.

జట్టు: పాట్ కమిన్స్(కెప్టెన్), అబాట్, అగర్, క్యారీ, గ్రీన్, హెడ్, ఇంగ్లిస్, లబూషేన్, మిఛెల్ మార్ష్, మ్యాక్స్‌వెల్, రిచర్డుసన్, స్మిత్, మిఛెల్ స్టార్క్, స్టోయినీస్, వార్నర్, జంపా.

సన్‌రైజర్స్ కెప్టెన్‌గా మార్క్రమ్



హైదరాబాద్: ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్-2023) సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్‌గా దక్షిణాఫ్రికా ఆల్‌రౌండర్ ఏడెన్ మార్క్రమ్ ఎంపికయ్యాడు. ఈ విషయాన్ని ట్విట్టర్ వేదికగా ఆ ఫ్రాంచైజీ గురువారం వెల్లడించింది. గతంలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు సారథిగా వ్యవహరించిన డేవిడ్ వార్నర్ గత సీజన్లో జట్టును వీడిన విషయం తెలిసిందే. ఆ తర్వాత కేన్ విలియమ్సన్‌ను సర్‌రైజర్స్ వదులుకుంది. దీంతో 2023 ఐపిఎల్ సీజన్‌కు జట్టు కెప్టెన్ ఎవరన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఐపిఎల్ వేలంకు తర్వాత మయాంక్ అగర్వాల్ జట్టు పగ్గాలు అందుకుంటాడని విశ్లేషకులు భావించినా.. ఆ ఫ్రాంచైజీ చివరికి మార్క్రమ్ వైపు మొగ్గు చూపింది. ఇటీవల దక్షిణాఫ్రికా వేదికగా జరిగిన టి20 క్రికెట్ లీగ్‌లో టైటిల్ నెగ్గిన సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ జట్టుకు మార్కరమ్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. అతని నాయకత్వంలోని జట్టు ఆ లీగ్‌లో ఆ జట్టు అద్భుత ప్రదర్శనతో అదరగొట్టింది. ఈ నేపథ్యంలో ఐపిఎల్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు పగ్గాలను యాజమాన్యం అతడికే అప్పగించింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68